తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
2-1-2020 గురువారం సంపుటి : 25 సంచిక : 333 పేజీలు :12+4 వెల : 6.50

మరో పదేళ్లు రాష్ట్రానికి

కెసిఆరే సీఎం



నేను సిఎం అవుతానన్న చర్చే వద్దు

మున్సిపల్ ఎన్నికల్లోనూ మెజారిటీ మాదే

ఎంఐఎంతో కలిసి పోటీ చేసే ప్రసక్తే లేదు!

త్వరలో కెసిఆర్ 'మున్సి'పోరు సన్నాహక సమావేశం

సంక్రాంతి తర్వాత జిల్లాకేంద్రాల్లో పార్టీ కార్యాలయాలు

ఈ ఎన్నికల్లో మా ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్సే!

టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: రాష్ట్రంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో సింహభాగం టిఆర్ఎస్ పార్టీ గెలుచుకుంటుందని ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటి, పరిశ్రమల శాఖమంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. 2020-2030 దశకం టిఆర్ఎస్‌దేనని..కొత్త దశకంలో కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం మున్సిపల్ ఎన్నికల్లో విజయంతో టిఆర్ఎస్‌కు బ్రహ్మాండమైన ప్రారంభం ఇస్తుందని ఆయన తెలిపారు. ఇది టిఆర్ఎస్ సంవత్సరమన్నారు. 2019 బ్రహ్మాండమైన ఆరంభం ≫2



సిడిఎస్‌గా రావత్

బాధ్యతల స్వీకారం

న్యూఢిల్లీ, జనవరి 1: సైన్యం, వాయు, నౌకా దళసేనలు కలిసి ఒకేజట్టుగా పని చేస్తాయని దేశ తొలి త్రివిధ దళాధిపతిగా నియమితుడయిన జనరల్‌బిపిన్‌రావత్ పేర్కొన్నారు. సైన్యాధిపతి మనోజ్‌ముకుంద్ సరవాణె, వాయుసేన అధిపతి రాకేష్‌కుమార్‌సింగ్ బధౌరియా, నౌకాదళ అధిపతి కరంబీర్‌సింగ్‌తోపాటు పలువురు సీనియర్ అధికారులతోకలిసి ఆయన ఢిల్లీలో ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందురోజే పదవీ ≫2

వర్ష సూచన

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే చలి గాలుల తీవ్రత పెరగడంతోపాటు తాజాగా వర్షం తోడైంది. బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి ఏర్పడింది. ఉత్తర ఒడిశా పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం ఉంది. దీనిప్రభావంతో రానున్న రెండు రోజులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఒక మోస్తరు వర్షాలు ≫2

ఏడాది పొడవునా

పెట్టుబడి సాయం

సీజన్లతో సంబంధం లేకుండా విడుదల

నిధుల సమస్యతోనే మార్పులు

ఇప్పటికీ అందని రబీ ఆర్థిక సాయం

మారనున్న రైతు బంధు పథకం విధివిధానాలు



హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు బంధు పథకానికి ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నాయి. రైతు బంధు పథకం ప్రభుత్వానికి గుదిబండగా మారడంతో ఇక నుండి సీజన్‌ల వారీ చెల్లింపులకు స్వస్తి చెప్పి ఏడాది పొడవునా సాయం అందించేలా కొత్త ప్రణాళికను రూపొందిస్తున్నారు. ఇప్పటి వరకూ రైతులందరికీ గంప గుత్తగా ఒకే సారి భూమి విస్తీర్ణాన్ని బట్టి అకౌంట్‌లో డబ్బులు వేస్తున్నారు. అయితే రైతు బంధు పథకం అమలు తీరులో ప్రభుత్వం అనధికారిక నిబంధనలు సైతం పాటించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ముందుగా చిన్న, సన్నకారు, మధ్య తరగతి రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించనున్నారు. ఆ తరువాత మిగిలిన వారికి ఏడాది పొడవునా రైతు సాయం అందేలా కొత్త పద్ధతిని అమలు చేయబోతున్నారు. ఆర్థిక వెసులుబాటు మేరకు విడతల వారీగా రైతు బంధు సాయాన్ని ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది రైతు బంధు పథకం కింద ఖరీఫ్ కాలానికి నెలరోజుల ముందుగాను, రబీ కాలానికి కూడా ముందే పెట్టుబడి సాయాన్ని రైతులకు అందించారు. కానీ రెండోసారి టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారిపోయింది. ఖరీఫ్, రబీ కాలాలు మారుతున్నా రైతులకు ఇంత వరకూ రైతు బంధు సాయాన్ని ఇవ్వ లేదు. ఖరీఫ్ సీజనులో కొంత మందికి మాత్రమే ఇచ్చి మిగిలిన వారికి విడుదల చేయకుండా పెండింగ్‌లో ఉంచింది. గత ఖరీఫ్ సీజనులో దాదాపు 56.75 లక్షల మంది రైతులకు రైతు బంధు పథకం కింద దాదాపు 6,900 కోట్ల రూపాయల మేర పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకూ సుమారు 45 లక్షల మందికి మాత్రమే దాదాపు 5,100 కోట్ల రూపాయల మేర పంపిణీ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఇందులో కూడా కొందరికి రైతు బంధు సొమ్ము వచ్చినట్లుగా తమకు మెసేజ్‌లు ≫2



ఘాటెక్కిన మిర్చి

రికార్డు స్థాయికి చేరిన ధర

తెలంగాణకు ఇతర రాష్ట్రాల వ్యాపారులు

2లో

కాంగ్రెస్‌లో కుంపట్లు



ఆధిపత్య పోరుతో అసలుకే ఎసరు

పార్టీ కరీంనగర్ విభాగంలో ముసలం

ఇతర చోట్ల అసమ్మతులు-పట్టించుకునే నాథుడేలేడు

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: మిని అసెంబ్లీ ఎన్నికలను తలపించేలా ఒకవైపు మున్సిపల్ ఎన్నికలు ముందుండగా తెలంగాణ కాంగ్రెస్ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఆధిపత్య పోరు, ఎవరికి వారే యమునా తీరే అనే చందంగా పార్టీలో అసమ్మతి సెగలు, అసంతృప్తితో పలు జిల్లాల్లో సమన్వయ లోపం కొట్టవచ్చినట్లుగా కనిపిస్తున్నది. తాజాగా కరీంనగర్ జిల్లాలో పార్టీ అధ్యక్షుడు మృత్యుంజయం, పార్టీ సీనియర్ నేత మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌కు పొసగడం లేదని దీంతో పార్టీ అధ్యక్షపదవికి ఆయన రాజీనామా చేయడం గమనార్హం. ≫2



కొత్త సంవత్సరం సందర్భంగా బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసైకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న సిఎం కెసిఆర్

రాజ్‌భవన్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

గవర్నర్ తమిళిసైకి శుభాకాంక్షలు తెలిపిన సిఎం కెసిఆర్, మంత్రులు

నెలకొకసారి రాజ్‌భవన్‌లో ప్రజా దర్బార్: గవర్నర్ తమిళిసై

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 1: రాజ్‌భవన్‌లో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరికీ గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలు మంచి మనస్సు ఉన్న వాళ్లని గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో అభివృద్ధి,సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నీటిపారుదల వ్యవసాయం, విద్యా రంగాల్లో అభివృద్ధి దిశగా పనిచేస్తుందని వంద రోజుల పాలనపై రాష్ట్రపతికి ఇచ్చిన నివేదికలో పేర్కొన్నట్లు గవర్నర్ స్పష్టం చేశారు. నూతన సంవత్సర సందర్భంగా రాజ్‌భవన్‌లో ప్రజా దర్బార్ నిర్వహించిన అనంతరం గవర్నర్ తమిళిసై ప్రసంగించారు. ఇటీవల గిరిజనుల వద్దకు వెళ్లలని వారిని రాజ్‌భవన్‌కు ఆహ్వానించినట్లు తెలిపారు. రక్తదానం కోసం ఒక యాప్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని రెడ్ క్రాస్ సంస్థతో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో 15లక్షల మంది సభ్యులుగా ఉండటం సంతోషాన్నిస్తుందన్నారు. దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించడం కూడా సంతోషంగా ఉందన్నారు. ఇక నుంచి నెలకొకసారి రాజ్‌భవన్ వేదికగా ప్రజా సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలు స్వీకరించి పరిష్కారం కోసం ఒక వ్యవస్థను తీసుకువస్తామన్నారు. గవర్నర్‌ను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి,మంత్రులు నిరంజన్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్,సత్యవతి రాథోడ్, బిజెపి నాయకురాలు,మాజీ మంత్రి డికె అరుణ, బ్రహ్మకుమారీలు,డిజిపి మహేందర్‌రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

యేడాది పొడవునా పెట్టుబడి సాయం

వచ్చినా, బ్యాంకుల్లో మాత్రం పడ లేదని కొందరు రైతులు ఫిర్యాదులు చేస్తున్నారు. నిధుల కొరతతో మిగిలిన వారికి పెట్టుబడి సాయం పంపిణీ అనధికారికంగా నిలిచిపోయినట్లు తెలిసింది. ప్రస్తుతం రబీ సీజను ప్రారంభమై నెల రోజులు దాటిపోయినా ఇప్పటి వరకూ రైతులకు పెట్టుబడి సాయం అంద లేదు. తాజా ప్రతిపాదనతో ఏడాది పొడవునా రైతు బంధు సాయం ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. ముందుగా 3 ఎకరాల లోపు ఉన్న రైతులకు, ఆ తర్వాత 5 ఎకరాల లోపు భూమి ఉన్న వారికి రైతు బంధు పథకం సాయాన్ని అందించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. ఆతదుపరి 10 ఎకరాల లోపు, ఆపైన ఎక్కువ ఎకరాలు ఉన్న వారికి ఓకేత ఆలస్యంగా ఇవ్వాలని ప్రతిపాదించారు. ఖరీఫ్, రబీ సీజన్లకు మూడు నెలలు ముందుగానే రైతులకు పెట్టుబడి నిమిత్తం ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినా అది సాధ్యం కావడం లేదు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి కష్టకాలంలో ఉండడంతో రైతు బంధు పథకానికి నిధులు కేటాయింపు చేయలేని వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. రైతు బంధు పథకానికి దఫాకు దాదాపు 7 వేల కోట్ల రూపాయలు రైతులకు చెల్లించాల్సి ఉంటుంది. ఈ విధంగా రెండు దఫాలుకూ కలిపి ఏడాదికి సుమారు 14 వేల కోట్ల రూపాయల మేర అవసరం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన రైతు బంధు పథకం ముందస్తు ఎన్నికల్లో విజయం సాధించేందుకు టిఆర్ఎస్ పార్టీకి బాగా ఉపయోగపడింది. అయితే ఈ పథకంలో కొన్ని మార్పులు చేయాలని గత కొన్ని నెలలుగా అధికారులు సూచిస్తున్నా ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం అందుకు అంగీకరించడం లేదు. అయితే ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో పడిన నేపథ్యంలో రైతు బంధు పథకానికి నిధుల కేటాయింపు కష్టతరమవుతోంది. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది మొదటి విడత రైతు బంధు చెల్లింపులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. వీటిని ఈ నెలలో పూర్తి చేయాలని భావిస్తున్నారు. తర్వాత రైతు బంధు పథకం రెండో దఫా నిధులను విడుదల చేయనున్నారు. జీఎస్టీ పరిహారం కింద తాజాగా కేంద్రప్రభుత్వం 1,036 కోట్ల రూపాయలను ఇటీవలే రాష్ట్రానికి విడుదల చేసింది. అందులో నుండి 1,000 కోట్ల రూపాయలను రైతు బంధు పథకానికి కేటాయించే వీలుందని అధికారవర్గాలు చెబుతున్నాయి. వీటితోపాటు నూతన పాలసీ అనంతరం రాష్ట్రంలో మద్యం ధరలను ప్రభుత్వం భారీగా పెంచింది. తద్వారా నెలకు 400 కోట్ల రూపాయలకు పైగా ఆదాయం సమకూరుతోంది. మద్యం ధరలను పెంచడం వల్ల వచ్చిన ఆదాయాన్ని పూర్తిగా రైతు బంధు పథకానికి మళ్లించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించనట్లు తెలిసింది. నిధులు సమకూరగానే రైతు బందుకు మరికొన్ని మొత్తాలను విడుదల చేస్తామని అధికారులు అంటున్నారుఈ నేపథ్యంలో రైతు బంధు పథకం విదివిధానాల్లో మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలియవచ్చింది.

ఘాటెక్కిన మిర్చి



రికార్డు స్థాయికి చేరిన ధర

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని మార్కెట్లలో మిర్చి ధర రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బుధవారం క్వింటాధర 19 వేల రూపాయల నుండి 21 వేల రూపాయల వరకు కొనుగోళ్లు జరిగాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు, ప్రీమియం క్వాలిటీకి డిమాండ్ కారణాలతో మేలు రకం మిర్చి అయిన తేజ మిర్చి ధర ఆకాశన్నంటుతోంది. గత ఏడాది ధరలతో పోలిస్తే ఈ ఏడాది 60 శాతం పెరిగింది. మన దేశ మార్కెట్ నుండి చైనా భారీగా మిర్చిని దిగుమతి చేసుకుంటోంది. చైనాలో అత్యధికంగా పండే పంట సాధారణ మిర్చి కావడంతో మన దేశంలో పండే తేజా మిర్చికి భారీ డిమాండ్ ఉంటోంది. దీనికి తగినట్లుగా ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు కూడా మిర్చి ధరలు పెరగడానికి మరో కారణంగా వ్యాపార వర్గాలు వెల్లడిస్తున్నాయి. సాధారణంగా మధ్యప్రదేశ్‌లో పంట నవంబర్‌లో మార్కెట్‌కు వస్తుంది. భారీ వర్షాల కారణంగా దిగుబడి పెద్దగా తగ్గకున్నా నాణ్యత మాత్రం దారుణంగా దెబ్బతిందని మిర్చి వ్యాపారస్తులు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో కొత్త పంట ఈ నెలలో వస్తుంది. అప్పటి వరకూ ధరలు తగ్గే అవకాశం అంతంత మాత్రంగానే ఉంటాయని చెబుతున్నారు. దేశీయంగా, అంతర్జాతీయంగా తేజ మిర్చికి మంచి డిమాండ్ ఉండడంతో వారి ధర వేగంగా పెరుగుతోందని వ్యాపారులు తెలిపారు. దీంతో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి వ్యాపారులు తెలంగాణ రాష్ట్రానికి వచ్చి పోటీ పడి మరీ తేజ రకం మిర్చిని కొనుగోలు చేస్తున్నారు. రాష్ట్రంలోని ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో తేజ రకం మిర్చికి డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. మార్కెట్‌లో క్వింటా ధర 21 వేల రూపాయలు పలికింది. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం మిర్చి రికార్డు స్థాయిలో ధర పలికింది. క్వింటాలుకు 19,500 రూపాయల మేర ధర లభించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తేజ రకానికి చెందిన మిర్చి నాణ్యంగా ఉండడంతో ఈ ధరకు వ్యాపారులు కొనుగోలు చేశారు.

రాష్ట్రానికి కెసిఆరే సిఎం

ఇచ్చిందని ఆయన తెలిపారు. 2020 మున్సిపల్ ఎన్నికల్లోనూ ఘన విజయంతో శుభారంభం చేస్తామన్నారు. ఈ ఏడాది తాను సిఎం అవుతానన్న ప్రశ్నకు కేటిఆర్ స్పందిస్తూ కేసిఆర్‌తో తమ సిఎం అని, ఈవిషయమై అసెంబ్లీలో కేసిఆర్ స్పష్టత ఇచ్చారని..దీనిపై ఇంకా అనుమానం ఎందుకు? అని కేటిఆర్ ప్రశ్నించారు. తాను సిఎం అవుతానన్న చర్చే అవసరం లేదని కేటిఆర్ కొట్టిపారేశారు. మరో 10 ఏళ్ల కేసిఆరే సిఎం అని ఆయన స్పష్టం చేశారు. ఈనెల మొదటి వారంలో కేసిఆర్ అధ్యక్షతన పార్టీఎమ్మెల్యేలు, ఎం పీలు, ఎమ్మెల్సీలు, పార్టీ ఇంచార్జిలు, నాయకులతో సమావేశం ఉంటుంద న్నారు. ఇందులో మున్సిపల్ ఎన్నికలకు పార్టీ సమాయత్తంపై కేసిఆర్ దిశానిర్దేశం నం చేస్తారన్నారు. కొత్త మున్సిపల్ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడమే ఈ ఏడాది లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కఠినంగా ఉన్న మున్సిపల్ చట్టం అమలును టిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల నుంచే ప్రారంభిస్తామని వెల్లడించారు.

తెలంగాణభవన్‌లో బుధవారం పత్రికా ప్రతినిధులతో కేటిఆర్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అధిక భాగం కేసిఆర్‌తో ప్రారంభించాలని అనుకుంటున్నట్లు కేటిఆర్ తెలిపారు. పార్టీ కార్యకర్తలకు శిక్షణా తరగతుల నిర్వహణపై కసరత్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ..ప్రజల మధ్య వారధిగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా మున్సిపోల్స్‌లో గెలిచిన ప్రజాప్రతినిధులందరికి కొత్త మున్సిపల్ చట్టంపై అవగాహన కల్పించేందుకు శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. మున్సిపల్ అధికార్లు, సిబ్బందికి కూడా ప్రతి మూడునెలలకోసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలను కుంటున్నట్లు కేటిఆర్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తమ క్యాడర్ మధ్య నే తీవ్రమైన పోటీ ఉందని..ఇండిపెండెంట్లుగా బరిలో ఉండొద్దని బ్రతిమాలుకుంటున్నామన్నారు. తమ ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీయేనని కేటిఆర్ స్పష్టం చేశారు. ఎంతో చరిత్ర ఉన్న, ఎన్నో ఒడిదుడుకులు చూసిన కాంగ్రెస్ పార్టీని తీసిపారేయడానికి వీల్లేదన్నారు. ఒకటి, రెండు విజయాలు రాగానే తామేమీ ఎగిరిపడటం లేదన్న ఆయన టిపిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన పదవి నుంచి తప్పుకుంటారన్న వార్తల గురించి ప్రస్తావిస్తూ ఆది వాళ్ల పార్టీ వ్యవహారమని వ్యాఖ్యానించారు.ఏపి సిఎం జగన్‌తో..ప్రభుత్వంతో.. తమకు సత్సంబంధాలు కొనసాగుతున్నాయని,రాష్ట్రాలతో సఖ్యతగా ఉంటేనే కనుకనే కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేయగలిగామని కేటిఆర్ పేర్కొన్నారు. ఏపితోపాటు, మనకు సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలతో కూడా మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. చంద్రబాబు వాయాంలో కూడా ఏపితో సత్సంబంధాలు కొనసాగాయని ఆయన గుర్తు చేశారు. కేంద్రంలోని అధికార పార్టీ కలహాలు కావాలంటే దేశంలోని ప్రగతిశీల రాష్ట్రాలను కేంద్రం పరిగణలోకి తీసుకుంటే..దేశానికి మంచి దని..అందులోనూ రాజకీయాలు ఆలోచిస్తే దేశానికి మంచిదికాదని కేటిఆర్ పేర్కొన్నారు. ఐదు ట్రిలియన్ డాలర్ల కల సాకారం కావాలంటే..అభివృద్ధిలో పరుగులు పెడుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాలని కోరారు. ఈ ఏడాది ఫార్మా సిటీ ప్రారంభిస్తామన్నారు. ఈనెల 3న ముంబైలో జరుగుతున్న ఫార్మా సదస్సుకు హాజరవుతానన్నారు. ఎంఐఎంతో స్నేహ సంబంధాలు ఉంటాయి కానీ..ఎన్నికల్లో కలిసి పోటీ చేసే ప్రసక్తే లేదని కేటిఆర్ తెల్చిచెప్పారు. మాకు రాజకీయాల్లో శత్రువులు లేరని..బిజెపి అయినా కాంగ్రెస్ అయినా ప్రత్యర్థులేనన్నారు. హైదరాబాద్ పాతబస్తీలో తప్పకుండా మెట్రో రైలు వస్తుందన్నారు. ఎంఎంటిఎస్ పేజ్ 2 పనులను త్వరలోనే ప్రారంబిస్తామన్నారు. సికిందరాబాద్‌ను పట్టించుకోవటం లేదనేది సరైందికాదన్నారు.

'మున్సి'పోరుపై హైకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి1: మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ నేతలు హైకోర్టును ఆశ్రయించారు. తెలంగాణ పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిటీషన్ దాఖలు చేశారు. రిజర్వేషన్లు ఖరారు చేయకుండా నోటిఫికేషన్, షెడ్యూల్ ఇవ్వడం చట్ట విరుద్ధమని పిటీషన్‌లో పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలను రీషెడ్యూల్‌ను చేసేలా ఆదేశించాలని,ప్రక్రియ పూర్తిగా నిలిపివేసేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. ఈ పిటీషన్‌పై గురువారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.

వర్ష సూచన

పడతాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఉష్ణోగ్రతలు మరింత పడిపోతాయని, చలి తీవ్రత పెరుగుతుందని చెప్పారు. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో బుధవారం వర్షాలు పడ్డాయి. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కురిసిన వర్షానికి వీధులన్నీ జలమయం అయ్యాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వాన కురిసింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో సైతం వర్షం కురిసింది.



న్యూఢిల్లీలో బుధవారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన సిడిఎస్ బిపిన్ రావత్

వారం - వర్జ్యం

2-1-2020 గురువారం
శ్రీ వికారినామ సంవత్సరం, దక్షిణాయనం, పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాషాఢ
సప్తమి సా.6-50 వ.
ఉత్తరాభాద్ర తె.5-47 వ.
మ.వ.1-49 ల 3-35 వ
రా.కా.మ.1-30-3-00

వార్తాఫలం

మేషం: ఖర్చులు అధికమవుతాయి. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

వృషభం: స్త్రీల వల్ల సమస్యలు వచ్చే సూచనలున్నాయి. గృహ యోగం.

మిథునం: క్రయ-విక్రయాలు బాగుంటాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

కర్కాటకం: వృత్తి రంగాల్లో ఉన్నవారికి లాభదాయకం. విద్యార్థులకు శుభయోగం.

సింహం: సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది. ప్రయాణ సూచనలున్నాయి.

కన్య: విందు, వినోదాల్లో పాల్గొంటారు. ఉద్యోగస్తులకు పదోన్నతి లభిస్తుంది.

తుల: రుణాలు ఇవ్వటం, తీసుకోవటం రెండూ కలిసిరావు. వాహన యోగం.

వృశ్చికం: కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. అనుకోని ఆర్థిక లాభాలుంటాయి.

ధనుస్సు: పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. వాహన యోగం.

మకరం: రుణాలు తీరుస్తారు. ముఖ్య సమాచారం తెలుసుకుంటారు.

కుంభం: దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. పొదుపు పాటించండి.

మీనం: ఆర్థికంగా బాగుంటుంది. విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

సిడిఎస్‌గా రావత్

విరమణ చేసిన బిపిన్‌రావత్ తొలి సిడిఎస్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆర్మీ, వాయుసేన, నౌకాద ళాల్లో రాజకీయాల జోక్యంపై బిపిన్‌రావత్ స్పందిస్తూ రాజకీయాలకు తాము దూరంగా ఉంటామని వెల్లడించారు. కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా వారి సూచనలప్రకారంపని చేస్తామన్నారు. ఆర్మీ,వాయు,నావికాదళ సేనలమధ్య మరింత సమన్వయం కోసం కృషి చేస్తానన్నారు. గతంలో పౌరసత్వసవరణ చట్టంపై చెలరేగిన ఆందోళనలు హింసాత్మకంగా మారడానికి నాయకులేకారణమని ఆర్మీచీఫ్‌గా రావత్ వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. ఢిల్లీలోని జాతీయ యుద్ధస్మారకచిహ్నం వద్ద అమరవీరులకు నివాలులర్పించారు.అనంతరం సైనిక గౌరవ వందనం స్వీకరించారు.సిడిఎస్‌కు స్పష్టమైన లక్ష్యాలునానయని, మూడుదళాలు సమన్వయంతో పనిచేసేలాచూడాలని విడివిడిగా సాధించే ఫలితాలకంటే సమిష్టిగా పనిచేస్తే వచ్చే పలితం మరింత మెరుగ్గా ఉంటుందని, అందుకోసం సమన్వయంతో ముందుకుసాగాల్సిన అవసరం ఉందని బిపిన్‌పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో కుంపట్లు

మున్సిపల్ ఎన్నికల తరుణంలో పార్టీ మరింత ఢీలా పడేలా కొందరు నాయకులు వ్యవహరిస్తున్నప్పటికీ రాష్ట్ర నాయకత్వం ప్రేక్షకపాత్ర పోషిస్తున్నది. అధికార టిఆర్ఎస్ పార్టీ పటిష్ట నాయకత్వంతో ముందస్తు వ్యూహంతో ఎన్నికలకు సర్వసన్నద్ధంగా ఉండగా కాంగ్రెస్‌లోని లుకలుకలు, ఆ పార్టీకి మరింత నష్టం కలిగించేలా మారింది. పైగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న ఉత్తం కుమార్ రెడ్డి ఈ పదవి నుంచి వైదొలుగుతున్నట్లుగా ముందస్తు ప్రకటన వల్ల కూడా పార్టీకి మరింత చేటు చేస్తున్నది. తమ జిల్లాలో అధ్యక్షునిగా ఉన్నప్పటికీ తనకు కనీస ప్రాధాన్యత లభించడం లేదని స్వయంగా పిసిసి అధ్యక్షుడు ఉత్తంకు వివరించినా ఫలితం లేకపోవడంతోనే తాను పార్టీకి రాజీనామా ప్రకటించినట్లుగా ఆయన వెల్లడించారంటే గ్రూపు తగాదాల మంటల వ్యాప్తి ఎంతగా ఉందో వెల్లడవుతున్నది. తెలంగాణలో పార్టీ దిగజారుతున్నట్లుగా స్పష్టంగా తెలిసినా.., పార్టీ జాతీయ నాయకత్వం కూడా ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో తెలంగాణ రాష్ట్ర సమితి నేతలు మున్సిపల్ ఎన్నికల్లో ఏకపక్ష విజయం కోసం కాంగ్రెస్ స్థానిక నాయకత్వాలలో ఊగిసలాడే వారికి వలవేసి పిరాయింపులను ప్రోత్సహించేందుకు చర్యలుతీసుకుంటున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతోపాటు అధికార టిఆర్ఎస్ పార్టీ తన పార్టీ క్యాడర్‌ను ఈ ఎన్నికల్లో విజయదుందుభి మోగించేందుకు క్యాడర్‌ను ఉత్సాహపర్చుతోంది. రాష్ట్ర స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారకరామారావు శాసనసభ్యులు, ఇతర నేతలకు దిశనిర్దేశం చేస్తున్నారు. జిల్లాల వారీగా మంత్రులకు, నేతలకు బాధ్యతలు అప్పగించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కూడా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అర్బన్ ఏరియాల్లో ఈ ఎన్నికలు జరుగుతున్నందున ఎన్నికలను మరింత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని కాంగ్రెస్‌ను మరోసారి మట్టిగరిపించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. అయితే కాంగ్రెస్‌లో అంతే స్థాయి సమరోత్సాహం కనిపించడం లేదు. ప్రభుత్వ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, అవి తమకు మేలు చేస్తాయనే ధీమాతో రాష్ట్ర నేతలు ఉన్నారు. టిఆర్ఎస్ వాగ్దానాల్లో అమలు జరగని వాటిని ఎన్నికల ప్రచారానికి వినియోగించుకొని ప్రయోజనం పొందాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. అయితే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ ఆరు సంవత్సరాల్లో టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించిందని మరింతగా అభివృద్ధి చెందే ప్రణాళికలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలను ఆకట్టుకునే ప్రచారం చేస్తున్నారు. కానీ టిఆర్ఎస్ దీటుగా ప్రజలను ఆకట్టుకునే చర్యలేవీ కాంగ్రెస్‌లో కనిపించడం లేదు. పైగా రాష్ట్ర నాయకత్వ మార్పు అనివార్యమని ప్రచారం జరుగుతున్నా, పార్టీ అధిష్ఠానం ఎప్పటికప్పుడు ఈ విషయంలో వాయిదాలు వేస్తూ పార్టీని మరింత నిర్వీర్యం చేస్తున్నదనే విమర్శలు వస్తున్నాయి. తాను పార్టీ పగ్గాలు వదిలేస్తున్నట్లుగా ఉత్తం చెబుతున్నందున ఆయన ఆధ్వర్యంలో నే మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఫలితాలు ఎలా ఉండబోతున్నాయనేది చర్చనీయాంశంగా మారింది. పిసిసి అధినేతగా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల విజయం కోసం ప్రణాళికతో ముందుకు పోవాల్సి ఉండగా ఆయనకు పలువురు నేతలు సహకరించడం లేదనే ఆరోపణలున్నాయి. పైగా పిసిసి పదవి కోసం ఆరాటపడుతున్న కొందరు నేతలు మున్సిపల్ ఎన్నికల ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. మంచి ఫలితాలను కాంగ్రెస్ రాబట్టకోలేక పోతే పార్టీ జాతీయ నాయకత్వం వెంటనే రంగంలోకి దిగి కొత్త నేతను త్వరంగా ఎంపిక చేస్తుందనే ఆరాటం కూడా కొందరిలో వ్యక్తమవుతున్నదని అంటున్నారు.

మృత్యుంజయం ముందు వెనుక

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ క్రమంగా బలహీనమవుతున్నది. నేడు కరీంనగర్ పార్టీ అధ్యక్షుడు మృత్యుంజయం తన పదవికి రాజీనామా చేయగా ఆయనను అనుసరించి మరి కొంత మంది పార్టీని వదిలివెళ్లే అవకాశం ఉంది. తన రాజీనామాలేఖను ఆయన పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి ఫాక్స్‌ద్వారా పంపించారు. అయితే జిల్లా నేతల మధ్య సమన్వయం సాధించేలా ప్రయత్నించే వారు లేకపోవడంతో పరిస్థితి అధ్వాన్నంగా మారుతోంది.ఎన్నికల సమయంలో ఏ పార్టీలో అయినప్పటికీ ఇలాంటి సంఘటనలు పార్టీకి ఇబ్బందికరంగా మారుతాయి. పైగా ప్రత్యర్థి టిఆర్ఎస్ నుంచి కూడా ఈ మేరకు ప్రోత్సాహం లభిస్తుందని భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో సహజంగా ఇలాంటి పిరాయింపులు అధికంగానే కొనసాగుతాయి. పైగా ఏకపక్ష విజయం ఆశిస్తున్న టిఆర్ఎస్ అన్ని జిల్లాల్లోనే కాంగ్రెస్‌ను మరింత బలహీనం చేసేందుకు మున్సిపల్ ఎన్నికల వాతావరణాన్ని సద్వినియోగం చేసుకుంటున్నది. కరీంనగర్ పార్టీలో ఈ ముసలం ఇతర జిల్లాలకు వ్యాప్తి చెందకుండా పిసిసి నేతలు చర్చల ద్వారా అసమ్మతిని తొలగించే చర్యలు తీసుకోవాల్సి ఉంది.కానీ నాయకత్వం కొరవడిన ఈ స్థితిలో కాంగ్రెస్‌కు మున్సిపల్ ఎన్నికలు మరో సవాల్‌గా నిలుస్తున్నది. రాష్ట్రంలో 120 మున్సిపాలిటీలకు, 10 కార్పొరేషన్లకు జరగనున్న ఎన్నికల్లో తమతమ వర్గాలకు లేదా అనుచరులకు టికెట్లు ఇప్పించుకునే క్రమంలో కాంగ్రెస్ నేతల్లో అభిప్రాయబేధాలు పెరిగిపోతున్నందునే కాంగ్రెస్‌లో ఈ కల్లోలానికి కారణమవుతున్నది. కాంగ్రెస్ ఇప్పటికే తెలంగాణలో ప్రతిపక్ష పాత్రకూడా సమర్థవంతంగా నిర్వర్తించలేకపోతున్నది. పైగా అసెంబ్లీలో తన బలం పోగొట్టుకొని ప్రతిపక్ష హోదాను కూడా కోల్పోయింది. రాష్ట్ర శాసన సభలో 119 మంది సభ్యుల సంఖ్య ఉండగా కాంగ్రెస్ పార్టీ 2018 ఎన్నికల్లో 19 సీట్లు గెలుచుకుంది.కానీ ఎన్నికల తర్వాత కొద్ది నెలలకే కాంగ్రెస్ శాసనసభా పక్షమే టిఆర్ఎస్‌లో విలీనం జరిగిన విషయం తెలిసిందే. దీంతో ఆయా శాసనసభా నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌బలం-బలగం టిఆర్ఎస్‌లో చేరినట్లుగా భావిస్తున్నారు. ఈమేరకు వారంతా మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్‌కే ప్రచారం చేస్తారని దీంతో అధికార పార్టీకి మరింత ప్రయోజనం కలుగుతుందనే ధీమాతో టిఆర్ఎస్ నాయకత్వం ఉంది. అధికార పార్టీని ఢీకొనడానికి కాంగ్రెస్ నాయకత్వం అనుసరిస్తున్న ప్రస్తుత పంథా ఏమాత్రం ఉపకరించదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

SINGAM KUIL RED WEDNESDAY
Draw No:11 DrawDate on:01/01/20

SINGAM SERIES
1st Prize Rs.100000/- 895462
2nd Prize Rs.7000/- 68310
3rd Prize Rs.3500/-
01918 16767 40438 43351 50514
61173 77036 82214 87209 94811
4th Prize Rs.200/-
1082 1866 3312 3821 4035 4602 4832
5512 6970 8331
5th Prize Rs.100/-
0768 1158 2180 3782 4217 5356 5461
5566 6164 9357
6th Prize Rs.50/-
0241 1339 2831 4230 5971 7024 9013
0242 1364 2870 4272 5980 7379 9026
0313 1465 3358 4295 6021 7513 9044
0389 1545 3409 4388 6092 7662 9164
0479 1773 3412 4643 6100 7907 9439
0481 1815 3566 4711 6141 8081 9451
0561 1971 3663 4845 6217 8104 9474
0624 1993 3765 5313 6649 8520 9487
0690 2035 3859 5334 6718 8690 9765
0705 2059 3897 5613 6721 8705 9795
0874 2067 3910 5636 6757 8848
0885 2114 3938 5699 6789 8876
0896 2188 4031 5738 6827 8891
0921 2768 4044 5827 6883 8957
1096 2785 4221 5919 6902 8984

KUIL SERIES
1st Prize Rs.100000/- 726586
2nd Prize Rs.7000/- 42017
3rd Prize Rs.3500/-
16548 24512 41688 43625 46464
61644 68800 84514 93654 97261
4th Prize Rs.200/-
1127 1661 1673 1915 2176 3264 3941
6525 7986 9265
5th Prize Rs.100/-
1357 2653 4199 4273 4969 5672 5708
7223 7740 8477
6th Prize Rs.50/-
0028 1336 2629 3505 5757 7947 9352
0047 1366 2875 3506 5835 8043 9354
0089 1415 2928 3815 6035 8081 9387
0252 1506 2939 4016 6161 8390 9448
0363 1598 2950 4094 6180 8495 9450
0394 1816 3028 4107 6207 8668 9556
0413 2099 3090 4404 6511 8859 9571
0512 2161 3118 4518 6615 8872 9612
0772 2303 3317 4570 6890 8878 9711
0915 2376 3382 4975 7288 8953 9893
1065 2397 3388 5199 7435 9159
1121 2464 3411 5309 7620 9163
1122 2466 3453 5387 7715 9213
1234 2468 3496 5455 7771 9236
1248 2557 3504 5629 7879 9278

ROSA DEER PEARL WEDNESDAY
Draw No:11 DrawDate on:01/01/20

ROSA SERIES
1st Prize Rs.100000/- 224245
2nd Prize Rs.7000/- 77278
3rd Prize Rs.3500/-
11692 19164 20225 30992 54240
64469 74132 85570 87352 93365
4th Prize Rs.200/-
0918 1233 3498 4811 5430 5962 7664
9438 9818 9924
5th Prize Rs.100/-
2976 3171 3613 4933 5388 6549 6879
7031 8778 9134
6th Prize Rs.50/-
0080 1162 3127 4423 5903 7162 8938
0149 1179 3331 4448 5979 7205 8970
0212 1417 3341 4696 6034 7418 9092
0295 1432 3656 4738 6159 7460 9274
0344 1445 3857 5200 6217 7519 9319
0467 1820 3994 5213 6235 7684 9387
0570 1977 4069 5241 6367 7765 9514
0595 2064 4082 5461 6393 7890 9560
0607 2720 4128 5546 6437 7893 9776
0728 2803 4145 5547 6531 8048 9789
0749 2854 4150 5653 6630 8058
0779 2943 4196 5724 6675 8090
0897 3000 4289 5827 6761 8126
1089 3002 4374 5854 6869 8217
1152 3056 4390 5889 7143 8705

DEER SERIES
1st Prize Rs.100000/- 153947
2nd Prize Rs.7000/- 53060
3rd Prize Rs.3500/-
03649 08991 11410 36880 53162
62656 69341 88954 93670 98934
4th Prize Rs.200/-
0611 1468 2597 2603 4199 4362 5463
7304 7771 8891
5th Prize Rs.100/-
1065 1732 4310 5202 5297 5987 6953
7886 7962 8462
6th Prize Rs.50/-
0034 1347 3105 4278 6465 7420 9095
0104 1651 3324 4303 6560 7699 9108
0223 1664 3376 4593 6566 7743 9139
0301 1740 3395 4848 6619 7875 9208
0455 1799 3450 4918 6744 7879 9509
0496 1917 3480 5079 6771 7890 9756
0518 2063 3521 5353 6913 7997 9846
0750 2146 3644 5398 6934 8070 9912
0867 2219 3714 5696 7030 8073 9959
0887 2477 3917 5708 7204 8161 9978
1127 2487 3924 5855 7265 8209
1134 2685 3949 6027 7266 8261
1253 2697 4028 6299 7277 8850
1273 2799 4128 6394 7327 8929
1343 2897 4226 6438 7369 8935

THANGAM NALLANERAM FORTUNE WEDNESDAY
Draw No:11 DrawDate on:01/01/20

THANGAM SERIES
1st Prize Rs.100000/- 934239
2nd Prize Rs.7000/- 43487
3rd Prize Rs.3500/-
17554 18609 39086 49953 65735
85896 87184 92520 96463 98441
4th Prize Rs.200/-
0777 1306 2410 2969 3543 4932 5794
6230 6379 8328
5th Prize Rs.100/-
0822 1227 3156 5809 7653 7803 8367
9098 9204 9792
6th Prize Rs.50/-
0099 1488 2663 4098 5426 7051 8351
0287 1583 2847 4194 5530 7084 8743
0321 1621 2958 4351 5580 7375 8749
0618 1652 2988 4508 5657 7474 8774
0716 2013 3135 4530 5715 7490 8908
0862 2041 3322 4533 5768 7519 9166
0915 2051 3397 4553 6115 7579 9319
1009 2090 3429 4596 6122 7634 9740
1011 2109 3526 4640 6314 7870 9871
1079 2143 3604 4710 6385 7910 9943
1172 2204 3706 4731 6496 8143
1185 2217 3800 4757 6564 8155
1235 2240 3835 5126 6663 8172
1282 2543 3956 5351 6711 8242
1383 2587 4076 5371 6754 8293

NALLANERAM SERIES
1st Prize Rs.50000/- 632756
2nd Prize Rs.7000/- 35833
3rd Prize Rs.3500/-
04257 19975 22115 51150 57129
65083 67237 87521 90926 96965
4th Prize Rs.200/-
0080 0840 1079 1082 2431 3562 4286
4489 9507 9984
5th Prize Rs.100/-
0231 0833 1709 2299 3929 5037 7218
7490 7584 8427
6th Prize Rs.50/-
0005 1448 2331 3833 5215 7246 8800
0129 1584 2496 3991 5328 7289 8846
0466 1588 2679 4051 5399 7291 8972
0598 1608 2823 4144 5565 7352 9201
0619 1639 2893 4210 5799 7470 9223
0721 1742 2912 4312 6018 7505 9282
0741 1837 3012 4328 6108 7520 9355
0841 1850 3014 4487 6210 7736 9568
0848 1865 3490 4527 6258 7806 9678
0907 1918 3496 4569 6320 7898 9985
0954 2110 3530 4605 6444 8028
1130 2123 3646 4808 6619 8264
1262 2138 3738 4829 6636 8583
1322 2207 3764 5107 6734 8797
1345 2252 3809 5176 6779 8798

KUMARAN VISHNU STAR WEDNESDAY
Draw No:11 DrawDate on:01/01/20

KUMARAN SERIES
1st Prize Rs.50000/- 939816
2nd Prize Rs.7000/- 48421
3rd Prize Rs.3500/-
15841 16963 25521 37229 38769
40837 71063 76845 93358 94255
4th Prize Rs.200/-
0381 2784 4025 4548 5244 6882 6974
6994 7981 9573
5th Prize Rs.100/-
0746 0768 1006 3120 3480 4574 5634
7136 7503 8140
6th Prize Rs.50/-
0025 1362 2597 4987 6604 7459 9550
0076 1555 2714 5003 6657 7919 9581
0105 1639 2748 5077 6662 8017 9605
0176 1682 2756 5166 6686 8228 9700
0259 1740 2835 5258 6754 8368 9744
0290 1768 2860 5467 6757 8461 9772
0308 1794 2934 5552 6780 8518 9821
0523 1830 3076 5906 6795 8721 9921
0554 2054 3505 5927 6812 8823 9992
0662 2063 3652 5991 6906 8875 9996
0927 2197 3785 6075 6985 8913
0995 2262 4175 6187 7056 9037
1069 2269 4216 6284 7063 9346
1193 2339 4504 6494 7177 9524
1247 2566 4880 6535 7376 9528

VISHNU SERIES
1st Prize Rs.50000/- 812839
2nd Prize Rs.7000/- 36721
3rd Prize Rs.3500/-
01890 02369 10474 13915 13920
17886 20930 42792 57615 64939
4th Prize Rs.200/-
2345 2851 3141 3638 3857 4661 5016
6311 8817 9688
5th Prize Rs.100/-
0435 1082 2102 3267 4180 7105 7859
9217 9530 9693
6th Prize Rs.50/-
0090 1244 2267 3979 6015 7666 8783
0131 1299 2437 4124 6228 7750 9207
0177 1339 2475 4183 6300 7854 9281
0336 1494 2524 4390 6370 7885 9425
0451 1500 2618 4391 6541 7904 9489
0461 1522 2703 4466 6785 7917 9516
0561 1523 2760 4539 6821 8052 9825
0605 1534 2777 4672 6861 8172 9858
0614 1558 2819 4711 6919 8220 9897
0653 1716 2964 5035 6969 8288 9949
0740 1818 3205 5102 7075 8325
0756 1821 3256 5447 7126 8374
0888 1967 3443 5613 7244 8510
1029 2043 3610 5670 7454 8542
1149 2070 3624 5683 7656 8589

SWARNALAXMI EMERALD WEDNESDAY
Draw No:11 DrawDate on:01/01/20

SWARNALAXMI SERIES
1st Prize Rs.50000/- 375354
2nd Prize Rs.7000/- 98867
3rd Prize Rs.3500/-
07275 19023 33874 38724 41785
50028 63389 84243 89767 92976
4th Prize Rs.200/-
0415 1058 1187 1508 3471 5336 5970
6676 8188 9423
5th Prize Rs.100/-
0878 1280 2112 2958 4210 4514 5620
5647 6555 8211
6th Prize Rs.50/-
0048 1121 2459 3835 5420 7098 8853
0085 1228 2471 4103 5789 7309 8928
0103 1379 2506 4441 5904 7385 9224
0186 1402 2543 4574 6012 7583 9427
0462 1482 2888 4710 6094 7716 9463
0476 1754 2937 4745 6131 7768 9475 0540 2061 3431 5054 6444 8423
0482 1771 3081 4772 6184 7910 9512 0593 2070 3444 5055 6446 8584
0496 1885 3127 4824 6265 7945 9582 0888 2273 3501 5144 6565 8609
0502 1888 3158 4942 6326 8222 9647 0975 2393 3643 5198 6745 8668
0537 1971 3298 5037 6414 8346 9735 1101 2455 3758 5334 6929 8781

నూతన సంవత్సరం సందర్భంగా
భక్తులతో పోటెత్తిన ఆలయాలు

తెలుగు రాష్ట్రాల్లో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: నూతన సంవత్సర వేళ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నూతన సంవత్సరం తొలి రోజు బుధవారం ఆలయాల సందర్శన చేసి అర్చనలు, పూజలు నిర్వహించారు. ఈ కొత్త సంవత్సరంలో అన్నీ సవ్యంగా జరిగిపోవాలని, అనుకున్న లక్ష్యాలు నెరవేరాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు చేశారు. కొత్త సంవత్సరం కావడంతో తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి పుణ్యక్షేత్రానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. కుటుంబ సమేతంగా పిల్లా పాపలతో కలిసి యాదాద్రికి తరలివచ్చి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో భక్తులు రావడంతో స్వామివారి ధర్మ దర్శనానికి 4 గంటల సమయం, స్పెషల్ దర్శనానికి 2 గంటల సమయం పట్టింది. ఉదయం స్వామివారి అభిషేకం నిర్వహించారు. రోజంతా రద్దీ కొనసాగింది. దీంతో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భద్రతా కారణాల రీత్యా వాహనాలను కొండపైకి అనుమతించ లేదు. కొత్త ఏడాదిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రజలందరూ పాడి పంటలతో, సంతోషంగా ఉండాలని యాదాద్రి దేవస్థానం అర్చకులు ఆశీర్వచనం పలికారు. హైదరాబాద్ నగరంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. న్యూ ఇయర్ సందర్భంగా నగరవాసులు ఆలయాల బాట పట్టారు దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సికింద్రాబాద్‌లోని మహంకాళి అమ్మవారు, జూబ్లీ హిల్స్‌లోని పెద్దమ్మ ఆలయానికి భక్తులు పోటెత్తారు.



బుధవారం హైదరాబాద్‌లోని బిర్లా మందిర్ వద్ద బారులు తీరిన భక్తులు

వరంగల్‌లోని భద్రకాళి, వేయి స్తంభాల ఆలయాల్లో భక్తులు తెల్లవారు జాము నుండే వెళ్లి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఐనవోలు మల్లికార్జున స్వామి, కువి వీరభద్ర స్వామి ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తులతో రద్దీ ఏర్పడింది. కాగా నూతన సంవత్సరం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రముఖ దేవాలయాలన్నీ భక్తులతో నిండిపోయాయి. న్యూ ఇయర్ సందర్భంగా తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామివారి దేవాలయంలో భక్తులు పోటెత్తారు. నూతన ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలుకుతూ శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల్లో ఆధ్యాత్మిక చింతన వెల్లువెత్తేలా తిరుమల భక్తులను కలియు వైకుంఠంగా దర్శనమిచ్చింది. దేశ నలుమూలల నుండి వచ్చిన భక్తులతో తిరుమల గిరులు పోటెత్తాయి. ఆలయం ముందు భాగాన ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన శ్రీవారి ఫ్లెక్సీ, బంతిపూలు, మామిడి తోరణాలు ప్రత్యేక అలంకరణ నిలిచాయి. ఇక ఆలయంలోకి అడుగుపెట్టిన వారికి ఆలయం నుండి వెలుపలికి రావాలంటే మనస్కరించని రీతిలో ఆలయంలో పుష్పాలంకరణ చేశారు. పగలు కన్నా రాత్రిపూట విద్యుద్దీపకాంతుల నడుమ శ్రీవారి ఆలయం అద్భుతమైన కాంతులు విరజిమ్ముతూ భక్తులను కట్టిపడేసింది. ఉదయం 2.40గంటలకే భక్తులకు సర్వదర్శనాన్ని ప్రారంభించారు. తిరుమల శ్రీవారిని ఆంధ్రప్రదేశ్ తోపాటు, తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు నేతలు, మంత్రులు, సినీ నటులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. విజయవాడ ఇంద్రకీలాద్రి భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తులు దుర్గమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కొత్త సంవత్సరం తమకు అంతా మంచే జరగాలని వేడుకున్నట్లు పలువురు తెలిపారు. అలాగే విశాఖపట్నం నగరవాసులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విశాఖనగర వాసుల ఆరాధ్య దైవమైన సంపత్ వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కర్నూలు జిల్లాలో కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. కొత్త సంవత్సరం మొదటి రోజున ఆలయాలకు భక్తులు క్యూ కట్టారు. కర్నూలు జిల్లాలోని దేవాలయాలన్నీ కోలాహలంగా మారాయి. కాణిపాకం శ్రీ స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో ఆంగ్ల నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి దర్శనార్థం ఆంధ్రప్రదేశ్‌తోపాటు, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి కూడా వేలాదిగా భక్తులు వరసిద్ధి వినాయక ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. తూర్పు గోదావరి జిల్లా అన్నవరంసత్యనారాయణ స్వామి వారి ఆలయం, సింహాచలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాలు భక్తుల రద్దీతో అలరారాయి.

ఐదోసారి పెరిగిన నాన్‌సబ్సిడీ గ్యాస్‌ధర



న్యూఢిల్లీ, జనవరి 1: ఎల్‌పిజి సిలిండర్ల ధరలను వరుసగా ఐదోసారి ఈనెలలో పెంచారు. బుధవారం నాన్‌సబ్సిడీ గ్యాస్‌సిలిండరుకు 19 రూపాయలు పెరిగింది. గత ఏడాది వివరకాలు 14.2కిలోల ఎల్‌పిజి సిలిండర్ 695 రూపాయలుగా విక్రయించారు. ఇపుడు ఈధర 714 రూపాయలకు పెరిగింది. ప్రభుత్వరంగంలోని ఆయిల్‌మార్కెటింగ్‌కంపెనీలు అంతర్జాతీయ మార్కెట్లధరలకు అనుగుణంగా డాలర్‌రూపాయి మారకం విలువలను పరిగణనలోనికి తీసుకుని మార్పులుచేస్తున్నాయి. ఇండియన్ ఆయిల్‌కంపెనీ వివరాలప్రకారం 14.2 కిలోల సిలిండర్ ఇకపై 714 రూపాయలకు విక్రయిస్తారు.747 రూపాయలు కోల్‌కత్తాలో, 6284 రూపాయలు ముంబయిలోను, 734 రూపాయలు చెన్నైలోను విక్రయం చాల్సి ఉంటుంది. అదేవిధంగా 19 కిలోల నాన్‌సబ్సిడీ ఎల్‌పిజి సిలిండర్లు ఢిల్లీలో 1241రూపాయలు, కోల్‌కత్తాలో 1308.50 రూపాయలు, 1190 ముంబయిలోను, 1363 రూపాయలు చెన్నైలోను విక్రయిస్తారు. బుధవారంనుంచే ఈ రేట్లను అమలుకుతెచ్చారు. 2019 మేజూన్‌నెలల్లో ఎల్‌పిజి సిలిండర్లధరలు ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మాంద్యం ఉన్నతరుణంలోను,అమెరికాచైనా ట్రేడ్ వార్ సమయంలోను ఢిల్లీలో సిలిండర్‌ధర రూ.590కి పడిపోయింది. డాలర్‌రూపాయలమారకం విలువలరంగా 2019లో రూపాయి 2.28 శాతం క్షీణించింది. 71.36గా డాలర్‌విలిచింది.ప్రభుత్వం గృహావసరాల సిలిండర్లు కేవలం 12కుమాత్రమే పరిమితంచేసింది. అంతర్జాతీయ రేట్లు పెరిగినపుడు ప్రభుత్వం ఎక్కువ సబ్సిడీ ఇస్తోంది. పన్నునిబంధనలప్రకారం జిఎస్‌టి ఎల్‌పిజిపై కూడాఇంధన మార్కెట్‌రేట్ల ఆధారంగానే గణిస్తున్నారు. ధరలపై సబ్సిడీ ఇచ్చినా పన్నుమాత్రం చెల్లించాల్సిందే. ఈ ఏడాది ఎల్‌పిజి వినియోగంఅదనంగాపెరిగి 2.18 మిలియన్ టన్నులకు పెరిగింది. పొగలేని పొయ్యిలే అందరికీ ఉండాలన్న నినాదంతోగ్రామీణ కుటుంబాలకు వంటగ్యాస్ సిలిండర్లను సరఫరాచేస్తుండటంతో ఈఏడాది వినియోగం భారీగాపెరిగిందని చెప్పారు. ఇప్పటివరకూ చూస్తే 95శాతం కుటుంబాలకు భారత్‌లో వంటగ్యాస్ అందుతున్నట్లు తేలింది. అలాగే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఎటిఎఫ్) ఇంధనాన్ని కూడా 2.6శాతం పెంచారు. కిలోలీటరుకు 1637.25 రూపాయలుగా నిలిచింది. ఢిల్లీలో కిలో లీటరు 64,323.76 రూపాయలుగా ఉంది. ఎటిఎఫ్ ఇంధనధరలు డిసెంబరు ఒకటవ తేదీనే స్వల్పంగా కిలోలీటరుకు 13.88 చొప్పునపెరిగాయి. మొత్తంగాచూస్తే నాన్‌సబ్సిడీ వంటగ్యాస్‌ధరలు 139.50 రూపాయలవరకూ పెరిగాయి.

పొరుగు దేశాల మైనార్టీలను మనమే అక్కున చేర్చుకోవాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, పాకిస్తాన్‌ల్లోని హిందువులు, సిక్కులు సహా, మైనార్టీలుగా ఉన్నవారు భారతదేశానికి రాకపోతే, వారు ఏ దేశానికి వెళ్లగలరని..వారిని మనమే అక్కున చేర్చుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి జి. కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇటలీ రానివ్వదని, సిక్కులను కూడా రానివ్వదని చెప్పారు. వారు పేదలని వారు అక్కడకు వెళ్లలేరన్నారు. పాకిస్తాన్ నుంచి వచ్చే హిందువులు, సిక్కులు సహా మైనార్టీలకు పౌరసత్వం ఇవ్వాల్సిన నైతిక బాధ్యత మనపై ఉందని ఆయన చెప్పారు. వీరికి పౌరసత్వం ఇస్తామని మన నాయకులు అనేకసార్లు చెప్పారని తెలిపారు. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ప్రజలను ప్రతిపక్షాలు రెచ్చగొడుతున్నాయని తప్పుదోవ పట్టిస్తున్నాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌ల్లో మైనార్టీలు భారత దేశానికి తప్ప మరొక దేశానికి వెళ్లడానికి అవకాశం లేదని, అందువల్ల వారికి మనే పౌరసత్వం ఇవ్వాలన్నారు. మాజీ ప్రదాని మన్మోహన్, మాజీ హోంమంత్రి చిదంబరం వంటివారు కూడా దీని గురించి మాట్లాడారన్నారు. పాకిస్తాన్‌లోని మైనార్టీలకు ఆదేశం రక్షణ కల్పించడం లేదన్నారు. అందుకే హిందువులు, సిక్కులు సహా మైనార్టీల జనాభాలో పాకిస్తాన్‌లో తగ్గిందన్నారు. భారతదేశం మాత్రం మైనార్టీలకు హక్కులు కల్పిస్తోందన్నారు. భారతీయెలెవరు తమ పౌరసత్వాన్ని కోల్పోరని ఆయన చెపా్రు. ఈ చట్టం భారతీయ ముస్లింలకు, క్రైస్తవులకు, సిక్కులకు, ఇతర మైనార్టీలకు వ్యతిరేకం కాదని స్పష్టం తాను హామీ ఇస్తున్నానన్నారు. ఏ ఒక్క భారతీయుడి పౌరసత్వంపైన ప్రభావం చూపబోదని చెప్పారు. ముస్లింలతో సహా ఇతర మైనార్టీల పౌరసత్వంపై ఈచట్టం ఎటువంటి ప్రభావం చూపదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఇరుగుపొరుగుతో వికసించిన స్నేహం

ఐదుదేశాలతో మోడీ టెలిఫోన్ సంభాషణలు

న్యూఢిల్లీ, జనవరి 1: కొత్తసంవత్సరం తొలిరోజు ఇరుగుపొరుగుదేశాలతో సత్సంబంధాలుమరింతగా పెరగాలన్న లక్ష్యంతో ప్రధానిమోడీ ఐదు దేశాల్లోని ఏడుగురునేతలతో సంభాషించి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్, శ్రీలంక, మాల్దీవుల అధ్యక్షులు, ప్రధానులతో మోడీ సంభాషించారు. బంగ్లాదేశ్‌ప్రధాని షేక్ హసీనాతోమాట్లాడుతూ తమ ప్రభుత్వానికి రెండుదేశాలమధ్య మరింత గాఢమైన మైత్రీబంధం ఉండాలన్నదే ప్రాధాన్యమని షేక్ ముజిబుర్‌రెహమాన్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ రెండుదేశాలమధ్య మరింత బంధం మెరుగవుతుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. రెండుదేశాలమధ్య ఇటీవలికాలంలో సిఎఎ, ఎన్నార్సీలపరంగా సంబంధాలు కొంతమేర దెబ్బతిన్నాయి. ఢాకా నాయకత్వం బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలతో కొంతమేర నిరసన తెలిపింది. మొత్తం చొరబాటుదారులందరినీ వెనక్కి అప్పగిస్తామని బిజెపినేతలు చేసినవ్యాఖ్యలు ఆదేశ నాయ కత్వానికి ఇబ్బందిగా మారాయి. మొత్తం ఏడుగురునేతల్లో ఇపుడు హసీనాకూడా ఉన్నారు. అధికార అవామిలీగ్‌పార్టీకి వచ్చే మూడేళ్లకుగాను రెండోసారి అధ్యక్షురాలిగా ఎన్నికవడాన్ని ఆయన అభినందించారు. 2019లో భారత్ బంగ్లాదేశ్ మైత్రీ బంధంతో ఎంతోప్రగతి సాధించాయని అన్నారు. హసీనా తండ్రి షేక్‌ముజిబుర్‌రెహహాన్ శతజయంతి రానున్నందున 50ఏళ్లలో బంగ్లాదేశ్ విముక్తికి దౌత్యబంధం మరింత పటిష్టం అయ్యేందుకు సంబంధాలు దోహదంచేసాయన్నారు. బంగ్లాదేశ్ మాజీ హైకమిషనర్ సయ్యద్ ముజ్జమ్ ఆలీ మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తంచేసారు. ఇరుగుపొరుగు మైత్రీబంధం మొదటిప్రాధాన్యతగా భారత్‌పనిచేస్తుందని, శాంతి, రక్షణ, సామరస్యం, ప్రగతి అంశాల్లో ఇరుగుపొరుగుదేశాలతో సమాన



ప్రాధాన్యంతో నడుస్తుందని అన్నారు. ఇక భూటాన్‌రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యేల్ వాంగ్‌చుక్‌తో మాట్లాడుతూ గత ఏడాది సాధించినప్రగతిని వివరించారు. భారత్‌కు భూటాన్‌రాజు రావాలనికోరుతున్నట్లు తెలిపారు. భూటాన్ ప్రధానమంత్రి లోతే త్సెరింగ్‌తోకూడాప్రధానిమోడీ మాట్లాడారు. ఇక నేపాల్‌ప్రధాని కెపిశర్మ ఓలితోమాట్లాడుతూ మోడీ అనేక ప్రాజెక్టులు పూర్తిచేయడంపట్ల సంతృప్తి వ్యక్తంచేసారు. మోతీహారి అమ్లేక్‌గంజ్ పెట్రోలియంఉత్పత్తుల పైపులైన్ పూర్తికవడంపట్ల హర్షం ప్రకటించారు. బిరాట్‌నగర్‌లో సమీకృత చెక్‌పోస్టుప్రారంభించేందుకు ఇరువురునేతలు అంగీకరించారు. నేపాల్‌లో హౌసింగ్‌పునర్నిర్మాణ ప్రాజెక్టును వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించేందుకు మోడీ అంగీకరించారు. శ్రీలంక అధ్యక్షుడు గోటబయ రాజపక్ష రెండువైపులా స్నేహబంధంమరింత పటిష్టం అవుతుందని వెల్లడించారు. ప్రధానమంత్రి మహీంద రాజపక్షతో కూడా మోడీ సంభాషించారు. ఇక మాల్దీవుల అధ్యక్షుడు ఇబ్రహీమ్ మహ్మద్‌సోలితో మాట్లాడుతూ రెండుదేశాలమధ్య సంబంధాలు మరింతపెరగాలని ఆకాంక్షించారు. ఇరువురు సమష్టిగా పనిచేసేందుకు కొత్తరంగాలను ఎంపిక చేయాలని మోడీ సోలేహ్‌ను కోరారు.



కొంగొత్త హంగులతో పార్లమెంట్‌భవన్

న్యూఢిల్లీ, జనవరి 1: దేశరాజధానినగరంలో కొత్తగా నిర్మించే పార్లమెంటు భవనం త్రికోణాకృతిలో ఉంటుంది. ప్రస్తుత పార్లమెంటుభవనానికి చేరువలోనే 2022 కల్లా ఈ కొత్తభవనం నిర్మానంపూర్తి అవుతుంది. వాటిలో రాజ్యసభ, వెయ్యిమంది కూర్చునేందుకువీలుగా లోక్‌సభ ఉంటాయి. ప్రస్తుత పార్లమెంటులోని సెంట్రల్‌హాల్ తరహాలో నూతన భవనంలో కామన్ లాంజ్ ఏర్పాటవుతుంది. కొత్తపార్లమెంటుభవనం నిర్మించినా పాత భవనం కూల్చేదిలేదని కేంద్రం ఇప్పటికే స్పష్టంచేసింది. ప్రస్తుత భవనాన్ని ఇతర అవసరాలకు వినియోగిస్తారు. ఇండియాగేట్‌సమీపంలోని సెంట్రల్ విస్టా అభివృద్ధికి సంబంధించిన బ్లూప్రింట్‌ను పరిగణనలోనికి తీసుకుంటే ప్రస్తుతం ఏడు లోకకళ్యాన్‌మార్గ్‌లో ఉన్న ప్రధానమంత్రి నివాసాన్ని రాష్ట్రపతిభవన్‌దక్షిణదిశగా తరలిస్తారు. మౌలానా ఆజాద్‌మార్గ్‌లో ఉన్న ఉపరాష్ట్రపతి నివాసాన్ని రాష్ట్రపతిభవన్‌చేరువకు మారుస్తారు. రాష్ట్రపతిభవన్ వెనకన ఉనన 75 ఎకరాల్లో కేంద్ర పట్టనాభివృద్ధి గృహనిర్మాణమంత్రిత్వశాఖ, జాతీయ జీవివైవిద్య పార్కు ఏర్పాటుచేస్తుంద.ఇ దేశంలోని విభిన్న ప్రాంతాల మొక్కలుఈపార్కులోపెంచుతారు. ఇకపై నార్త్‌బ్లాక్, సౌత్‌బ్లాక్‌లను ప్రదర్శన శాలలుగా మారుస్తారు. నార్త్‌బ్లాక్‌లో ఆర్థిక,హోంశాఖలుంటే దక్షిణ సముదాయంలో పిఎంఒ,రక్షణ, విదేశీ వ్యవహారాల శాఖలునానయి.1857కుముందు భారత్‌ను ఒకదానిలో ఆ తర్వాతభారత్‌ను మరో బ్లాక్ లోను ప్రదర్శనకు సిద్ధంచేస్తారు. రైల్‌భవన్,శాస్త్రిభవన్,వాయుభవన్‌సహా పలు భవనాలను కూల్చి వేస్తారు. వాటిస్థానంలో రాజ్‌పథ్‌వెంబడి2024కల్లా ఎనిమిది అంతస్థులతోకూడిన పది నూతన భవనా లునిర్మిస్తారు.వాటి ఎత్తు ఇండియాగేట్ కంటే కొంత తక్కువగానే ఉంటుంది. కొత్తగా నిర్మించేకేంద్ర ఉమ్మడి సచివాలయం సుమారు లక్షమంది ఉద్యోగులు ఏకకాలంలో విధులునిర్వర్తించేందుకు వీలుగా నిర్మిస్తారు.

సిబిఐ అదుపులో డిఆర్ఐ అదనపు డిజి

న్యూఢిల్లీ, జనవరి 1: కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ డైరెక్టరేట్‌ఆఫ్ రెవెన్యూఇంటిలిజెన్స్‌లో అదనపు డైరెక్టర్‌జనరల్‌గాపనిచేసుత్న్న చంద్రశేఖర్‌ను, ఒక మధ్యవర్తిని లంచం ఆరోపణలపై అరెస్టు చేసింది. సుమారు 25 లక్షలరూపాయలకు సం బంధించి లంచం తీసుకున్నారన్న కేసులో సిబిఐ వీరిని అరెస్టుచేసింది. న్యూఢిల్లీ, నోయిడా, లూథియానా ప్రాంతాల్లో ఇప్పటికీ ఇంకా సిబై సోదాలునిర్వహిస్తోంది. డిఆర్ఐ వెబ్‌సైట్ వివరాలప్రకారం చంద్రశేఖర్ లూథియానా ప్రాంతానికి అదనపు డిజిగా నియమితులయ్యారు. ఈ కేసులోమధ్యవర్తిగా వ్యవహారించిన వ్యక్తిని కూడా అధికారి తరపున లంచం తీసుకుంటుండగా అరెస్టుచేసారు. సిబిఐ అధికారులు విచారణలో ఈ లంచం అధికారికోసమే తీసుకున్నట్లు వెల్లడించాడు. అయితే ఇది కేవలం పాక్షికమొత్తం మాత్రమేనని భారీ మొత్తం లంచంగా తీసుకునందుకు ఇద్దరి మధ్య చర్చలు జరిగినట్లు తేలింది.

ప్రత్యేక అగ్రికల్చర్ జోన్‌గా అమరావతి!

విజయవాడ,జనవరి1,ప్రభాతవార్త: రాజధాని అమరావతి విషయంలో బుధవారం రాత్రి మరో ట్విస్టు చోటు చేసుకుంది.రాష్ట్రంలో అబివృద్ధి వికేంద్రీకరణ,మూడు రాజధానుల ఏర్పాటు ప్రతిపాదనను ముఖ్యమంత్రి జగన్ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో చేసారు.ఆయన ప్రతిపాదన సమర్ధిస్తున్నట్లు జిఎన్‌రావు కమిటీ నివేదిక ఉంది.దీంతో రాజధాని అమరావతి ప్రాంతంలో 33ఎకరాలను క్యాపిటల్ నిర్మాణానికి ఇచ్చినరైతులు గత పక్షం రోజులుగా ఆందోళన చేసారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు,జనసేన నేతపవన్ కల్యాణ్,బిజెపి నేత కన్నా లక్ష్మీనా రాయణ, సిపిఐ నేతలు రామకృష్ణ,నారాయణలు ఈ ప్రతిపాదనలను ఖండించారు.ఈ క్రమంలో ప్రభుత్వం ప్రస్తుతం తమ వద్ద వున్న మూడు నివేదికలతో పాటుగా,బోస్టన్ నివేదిక వచ్చిన తరువాత వాటిని సమన్వయ్యం చేస్తామని ప్రకటించింది.అంశాన్ని పరిశీలించి అభివృద్ధి వికేంద్రీకరణ,మూడు రాజధానుల అనుమతిపై అధ్యయనానికి మంత్రులతో హైపవర కమిటీని ఏర్పాటు చేసింది.రాజధాని రైతులకు భారీ ప్యాకేజీని ఇస్తామని ఒక కథనాన్ని ప్రచారంలోకి తెచ్చింది.అయితే రైతులు ఆందోళన ఆపలేదు.ఈ క్రమంలో వ్యవసాయ నిపుణులు కమిటీ బుధవారం సాయంత్రం ఒక ప్రతిపాదన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వచ్చిందంటున్నారు. దీనిని అనుసరించి అమరావతి ప్రాంతాన్ని ప్రత్యేక అగ్రికలచ్చరల్ జోన్(ఎస్ఎజెడ్) గుర్తిస్తారు.ఇక్కడ వ్యవసాయాధారిత పరిశ్రమలతో పాటు,పంటల సాగును ప్రభుత్వం చేస్తుంది. అంతేకాకుండా ఇందులో రైతులకు భాగస్వామ్యం కల్పిస్తుంది.అదే విధంగా ల్యాండ్ పూలింగ్ విధానంలో భూముల ఇచ్చిన రైతులకు తదనుగుణంగా అభివృద్ధి చేసిన స్ధలాలు ఇవ్వడంతో పాటు యధారీతిలో భూములిచ్చిన రైతులకు కౌలు ఇవ్వడంచేస్తారు.ఎప్పటి మాదిరిగానే అమరావతిలో అసెంబ్లీ అనుసంధాన పెషీలు,క్వార్టర్లు, రాజభవనం కొనసాగిస్తారు.ఇవి వెలగపూడినుంచి పైఎత్తుకు అంటే మంగళగిరి నుంచి విజయవాడ వరకు అభివృద్ధి చేస్తారు.ఎస్‌కెజెడ్‌ల పరిది అదికారులు ఇతరంశాలపై సమాచారం వెలుగు చూడాల్సివుంది.

గవర్నర్‌తో తెలంగాణ సిఎం కెసిఆర్ భేటీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి1: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గవర్నర్ తమిళిసైతో సమావేశమయ్యారు. సాయంత్రం రాజ్‌భవన్‌కు వెళ్లిన సిఎం కెసిఆర్ గవర్నర్ దంపతులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జనవరి 2 నుంచి ప్రారంభం కానున్న పల్లె ప్రగతి రెండో విడత కార్యక్ర మం గురించి వివరించారు. మొదటి విడత పురోగతి, ఫ్లయింగ్ స్క్వాడ్స్ తనిఖీలు తదితర అంశాలపై తమిళిసైకు తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటి ఎత్తిపోత తదుపరి పనులపై చరి ్చంచారు. వీటితో పాటు ఇతర తాజా పరిణామాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ముఖ్యమంత్రితో పాటు రహదారులు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కూడా గవర్నర్‌ను కలిశారు.



టిటిడిలో 'లడ్డు'మార్కు పాలన!

2015 జనవరిలో కాలినడక భక్తులకు ఉచితలడ్డు
2020 జనవరిలో ప్రతి భక్తునికి ఉచిత లడ్డు

తిరుమల,జనవరి 1 ప్రభాతవార్తప్రతినిధి: కోట్లాదిమంది భక్తుల కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన, ప్రాధాన్యత వున్న"లడ్డు"ప్రసాదం తిరుమల తిరుపతి దేవస్థానం పెద్దలకు తమదైన 'మార్కు'పాలన సాగించేందుకు ఉపయోగపడుతున్నదా? అనే ప్రశ్నలు శ్రీవారి భక్తుల నుంచి వినిపిస్తోంది. ఒకప్పుడు 2రూపాయలకు జారీచేసే"లడ్డు"ప్రసాదం ధర ఆమాంతంగా 5రూపాయలు నుంచి 2004లో 25రూపాయలకు పెంచారు. ఇప్పుడు 50రూపాయలకు చేరిందంటే కలియుగవైకుంఠవాసుడు, వడ్డీకాసులవాడి ఆదాయానికి ఎక్కడా లోటులేదు. అయినా టిటిడి పెద్దలు మాత్రం స్వామివారి సేవ టిక్కెట్లు ధరలను పెంచడానికి సాహసం చేయకపోయినా సామాన్యభక్తులు ఎంతో ప్రీతిపాత్రంగా, భక్తితో స్వీకరించే"లడ్డు"ధరను పలు రకాలుగా నిర్ణయించి విక్రయిస్తున్నారు. ఇందుకు తాజాగా టిటిడి పెద్దలు తీసుకున్న"లడ్డు"ప్రసాదం జారీ నిర్ణయం సామాన్యభక్తుల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు ఇష్టదైవం తిరుమలేశుని దర్శనార్థం వస్తున్న సామాన్యభక్తులకు సర్వదర్శనంలో 70రూపాయలకు 4లడ్డూలు(20రూపాయలకు 2, 50రూపాయలకు 2లడ్డులు)లెక్కన జారీచేస్తున్నారు. కాలినడకన మెట్లమార్గంలో నడచివచ్చే భక్తులకు ఉచితంగా ఈ సబ్సిడీ లడ్డులతో కలిపి అదనంగా ఒక లడ్డును మొత్తం 5లడ్డులను జారీచేస్తున్నారు. 2014 డిసెంబర్ 14న అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ కనుమూరి బాపిరాజు సారధ్యంలోని బోర్డు ఈ ఉచిత లడ్డు జారీ నిర్ణయం తీసుకుని 2015 జనవరి 11న వైకుంఠ ఏకాదశి పర్వదినం నుంచి ఆచరణలోకి తీసుకువచ్చింది. అప్పటి నుంచి ఇప్పటివరకు 2020 జనవరి 5వతేదీ వరకు కాలినడక భక్తులకు ఒక ఉచిత లడ్డును అందించేవిధానం అమలవుతోంది. ఈ విధానంలో 20వేల మంది భక్తులకు ఉచిత లడ్డును అందిస్తున్నారు. ఈఉచిత లడ్డుతోబాటు సబ్సిడీ లడ్డులను అమలుచేస్తున్నారు. అనాది కాలంనుంచి తిరుమలకు వస్తున్న శ్రీవారి భక్తులకు సబ్సిడీ విధానంలో టిటిడి లడ్డులను జారీచేస్తోంది. ప్రస్తుతం అమలవుతున్న ఈ సబ్సిడీ లడ్డులతో టిటిడిపై ఏటా 250కోట్లరూపాయలకుపైగా భారం పడుతోందని అధికారుల అంచనా. ప్రస్తుత పరిస్థితుల్లో మార్కెట్లో వున్న ధరలను బట్టి ఒకలడ్డు తయారీకి 40రూపాయల వరకు ఖర్చవుతున్నట్లు చెబుతున్నారు. లడ్డుప్రసాదంపై లాభనష్టాలతో లెక్కించి సబ్సిడీని పూర్తిగా ఎత్తేస్తారా?అనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న సందేహాలు.టిటిడి ఏటా వార్షిక బడ్జెట్ 3,220కోట్ల రూపాయలకుపైమాటే. ఇందులో లడ్డుప్రసాదాల ద్వారా 270కోట్ల రూపా యలు అంచనావేయగా 320కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. ఇప్పటికే కల్యాణోత్సవం లడ్డు ధరను అమాంతంగా 100 రూపాయలనుంచి 200 రూపాయలకు పెంచేశారు. 25రూపాయల వడ ధరను 100రూపాయలు చేసి విక్రయిస్తున్నారు. ఏడాదిన్నరకాలంగా ఈ ధరలు అమలవుతున్నాయి. ఇప్పటికే ఈ ప్రసాదాల ధరలు భక్తులకు ప్రియంగా మారాయి. మళ్ళీ తాజాగా టిటిడి పెద్దలు పూర్తిగా సబ్సిడీ లడ్డులను తీసేసి అన్ని దర్శనాలకు వచ్చే భక్తులకు పూర్తిగా ఉచితంగా ఒకలడ్డును అందించి మిగిలిన ఎన్ని లడ్డులు కావాలన్నా 50రూపాయలు లెక్కన కొనుగోలుచేయాల్సి వుంది. ఇందుకు టిటిడి కార్యాచరణ సిద్దంచేసి ఈనెల 6వతేదీ నుంచి అమలుకు శ్రీకారంచుట్టనుందని టిటిడి వర్గాలు అంటున్నాయి. ఇప్పటి పరిస్థితుల్లో సరాసరి రోజుకు 90వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకొంటున్నారు. రోజుకు లడ్డుల తయారీ ద్వారా 32లక్షలు రూపాయలు మాత్రమే భారం పడుతుంది.అయితే ఒక లడ్డుతయారీకి 40రూపాయలు వరకు ఖర్చవుతుందని భావిస్తున్నా 50రూపాయలకు అదనపు లడ్డు విక్రయించడంద్వారా నష్టం కలుగుతుందని టిటిడి అంచానవేయడం, ఈ సబ్సిడీని ఎత్తివేసే దిశగా యోచిస్తుండటం మాత్రం భక్తులను అసంతృప్తికి గురిచేస్తోంది. ఏది ఏమైనా సబ్సిడీ లడ్డులను కొనసాగిస్తూనే స్వామివారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డు జారీచేస్తే మాత్రం 2020 నూతన సంవత్సర కానుకగా భక్తులందరూ సంతోషించదగిన విషయం. మరి టిటిడి పెద్దలు మరో నాలుగురోజుల్లో తీసుకోనున్న నిర్ణయం ఏమిటనేది అటు టిటిడి వర్గాల్లో ఇటు శ్రీవారి భక్తుల్లో "లడ్డు"ప్రసాదం ధర ఉత్కంఠతను కలిగిస్తోంది.

12 రాష్ట్రాల్లో వన్‌నేషన్ వన్‌రేషన్ షురూ



న్యూఢిల్లీ, జనవరి 1: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇన్‌నేషన్ వన్‌రేషన్ 12 రాష్ట్రాల్లో అమలుచేస్తోంది. ముందు తొలివిడతగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలతోసహా దేశంలోని 12 రాష్ట్రాల్లో ప్రారంభించింది. అయితే గత ఏడాది నవంబరులోనే ఈ విధానాన్ని తెలుగు రాష్ట్రాలుప్రారంభించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోప్రజలు రేషన్ ఎక్కడైనా తీసుకోవచ్చని గతంలో పేర్కొన్నాయి. కాగా తాజాగా దేశం మొత్తం నూతన సంవత్సరం సందర్భంగా ఈ సదుపాయానికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హరియాన, రాజస్థాన్, కర్ణాటక, మధ్యప్రదేశ్, గోవా, జార్ఖండ్, త్రిపుర,గుజరాత్ మహారాష్ట్రల్లో ఈ సదుపాయం అమలుకువచ్చింది. రేషన్ లబ్దిదారులు ఏరాష్ట్రంలో ఉన్నా తమరేషన్ వాటాను పొందే వెసులుబాటు ఉంది. వన్‌నేషన్ ఒన్‌రేషన్ 2020 జూన్‌నాటికి దేశంలోని అన్ని రాష్ట్రాలకు అనుసంధానిస్తారు. ఈసదుపాయం కింద కొత్తరేషన్‌కార్డులు రూపొం దించాలని కేంద్రం ఆయా రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వాలను ఆదేశించింది. దీనితో ఒకటోతేదీ జూన్ 2020 నుంచి కొత్త ఫార్మాట్‌లోని రేషన్‌కార్డులు అందుబాటులోకి వస్తాయి. దేశంలో రేషన్ లబ్దిదా రులకు ఇది అమలులోకి వస్తే ఏ రాష్ట్రంలో అయినా రేషన్ తీసుకోవచ్చు.

షిర్డీ సాయికి రూ.287 కోట్ల విరాళాలు



అహ్మద్‌నగర్(మహారాష్ట్ర): ప్రముఖ ఆధ్యాత్మికక్షేత్రగా విలసిల్లుతున్న షిర్డీలోని సాయిబాబా దేవాలయానికి గత సంవత్సరం విరాళాల రూపంలో భక్తులు కోట్లు సమర్పించుకున్నారు. ఏడాదిమొత్తంగా రూ.287 కోట్లు అందినట్లు ఆలయ నిర్వాహకులు వ్లెలడించారు. గత ఏడాదిజనవరి ఒకటవ తేదీనునంచి డిసెంబరు 31వ తేదీవరకూ భక్తులు వివిద రూపాల్లో బాబాకు సమర్పించిన కానుకలు మొక్కుల విలువ రూ.287 కోట్లువరకూ ఉనానయి. అంతకుముందు ఏడాది 285 కోట్లు విరాళంగా వచ్చాయని షిర్డి సాయిబాబా సంస్థాన్‌ట్రస్ట్ సిఇఒ దీపక్‌ముగ్లికర్ వెల్లడించారు. ఈ మొత్తంలో 217 కోట్లు ధన రూపంలో వచ్చాయి. వాటిలోమూడోవంతు చెక్కులు, డిడిలు మనియార్డర్లు, క్రెడిట్ డెబిట్‌కార్డులు ఆన్‌లైన్ బదిలీల, విదేశీ కరెన్సీ రూపాల్లో వచ్చాయన్నారు.చకాగా ఆభరణాలు, నాణేల రూపంలో వచ్చిన బంగారం 19 కిలోలు అయితే 391 కిలోల వెండి వస్తువులను భక్తులు బాబాకు అందచేసారని ముగ్లికర్ వివరించారు.

వార్త

గెలుపునకు తుది ఉండదు. ఓటమి ఎన్నటికీ అపాయకారి కాదు. కావలసినదంతా ధైర్యమే!

-మెక్ డొనాల్డ్

పరీక్షలు పకడ్బందీగా జరిగేనా?

తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశపరీక్షల షెడ్యూల్ ప్రకటించారు. దీంతో విద్యార్థుల్లోనే కాదు వారి తల్లిదండ్రుల్లోనూ టెన్షన్ ప్రారంభమైంది. ఈసారి అయినా పరీక్షలు లీక్‌లు లేకుండా, కాపీలకు అవకాశం లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాలకులు ఎంత పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒక రూపంలో పరీక్షాపత్రాలు బయటపడుతున్నాయి. తన,మన బేధాలు లేకుండా పక్షపాతాలకు అతీతంగా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తామని పాలకులు చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. అసమర్థతో, నిర్లక్ష్యమో వీటన్నింటిని మించి చట్టాల్లో ఉన్న లోపాల వల్లనో పరీక్ష నిర్వహణ అంతకంతకు దిగజారిపోతున్నది. ముఖ్యంగా ఇంటర్మీడియేట్ తర్వాత జరుగుతున్న ప్రవేశపరీక్షలు ఎంసెట్ కానీ, మరే ఇతర పరీక్షలతోపాటు ప్రస్తుతం మెడిసిన్ ఎంట్రన్స్ కోసం నిర్వహిస్తున్న నీట్ పరీక్షల్లో కూడా అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. ముఖ్యంగా నీట్ పరీక్షలకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఒక అరమార్కు తేడాతో ఎందరో విద్యార్థుల జీవితాలు తారుమారు అవుతాయి. ప్రధానంగా వైద్యవిద్య పేద, బడుగు వర్గాలకే కాదు ఎగువ మధ్యతరగతి వారికి కూడా అందని ద్రాక్షపండుగా తయారైంది. వైద్యవిద్య వ్యాపారం దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నది. ఇది ఇప్పటికిప్పుడు ప్రారంభంకాకపోయినా ఏనాటి నుంచో ఉన్నా రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. రకరకాల పరీక్షల పేరుతో కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి. విద్యార్థి ఎంత మానసిక ఒత్తిడికి గురవుతున్నాడో ఒక్కసారి పెద్దలు మనస్సు పెట్టి ఆలోచించాలి. ఇంజినీరింగ్ విద్య అంత ఇబ్బందికాకపోయినా మంచి కాలేజీల్లో ఐఐటి లాంటి సీట్లు దక్కించుకోవాలంటే ఆ విద్యార్థులు పడుతున్న కష్టం అంతాఇంతా కాదు. అందుకే ఈ పరీక్షలన్నింటికి ప్రాధాన్యత సంతరించుకున్నది. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే ఈ పరీక్షలు ఎంత పకడ్బందీగా నిర్వహించాలో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలను తప్పుపట్టలేం కానీ వంద శాతం లీక్ ప్రూఫ్‌గా కాపీరహితంగా పరీక్షలు నిర్వహించలేకపోతున్నారనేది వాస్తవం. ఇక ఎంసెట్ పరీక్షలు ప్రారంభమై నాలుగు దశాబ్దాలు దాటిపోయినా నేటికీ ఒక్క తప్పులేకుండా ప్రశ్నాపత్రాలు రూపొందించలేకపోతున్నారంటే ఎవరికి చెప్పుకోవాలి? ఏమనుకోవాలి? ఒక తప్పు ప్రశ్న జవాబు కోసం ఉన్న కొద్ది సమయంలో ఆ విద్యార్థిపడిన టెన్షన్‌కు ఎవరు జవాబుదారీ? అంత బాధ్యతారాహిత్యంగా విద్యార్థుల భవిష్యత్తులో కీలకంగా ముడిపడి ఉన్నఈ ప్రశ్నాపత్రాలు ఎందుకు రూపొందిస్తున్నారు? ఈ ప్రశ్నలకు ఏమి జవాబులు దొరకవు. పరీక్షలు అయిపోయిన తర్వాత ఆ ప్రశ్నను తీసివేసి కరెక్షన్ చేస్తామని చావుకబురు చల్లాగా చెప్పినట్లు చెప్తారు. తప్పుడు ప్రశ్నలు రూపొందించిన వారిపై ఎందుకు కఠినచర్యలు తీసుకోలేకపోతున్నారు? పునరావృతం కాకుండా ఎందుకు నియంత్రించలేకపోతున్నారు? ఇక కాపీయింగ్‌కు వస్తే చేయిదాటిపోతున్నదేమోననిపిస్తున్నది. ప్రధానంగా పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ కాపీయింగ్‌కు ఉపయోగించుకోవడం అత్యంత దుర దృష్టకరం. తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి ముఠాలు ఏర్పడి కాపీయింగ్‌కు తర్ఫీదు ఇచ్చి కాంట్రాక్టు కుదుర్చుకుంటు న్నారంటే పరిస్థితి ఏస్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. రుజువులతో సహా పట్టుబడిన సందర్భాల్లో నిందితులపై మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారు. అందుకే ఒకపక్క పట్టుబడుతున్నా జైళ్లకు వెళుతున్నా తిరిగి వచ్చి అదే కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పాలకులు హైటెక్ కాపీయింగ్‌కు అవకాశం ఉన్న ఉంగరాలు, చెవిపోగులు లాంటివి కూడా ధరించి పరీక్షలకు హాజరుకారదని నిషేధం విధించారు.పొడుగు చేతుల చొక్కా, జెర్కిన్ లాంటివి ధరించినా, పెద్దగుండీలు, చివరకు బూట్లు, హైహీల్స్ లాంటివి వేసుకోకుండా కొన్ని పరీక్షలకు నిషేధం విధించినా ఫలితాలు ఉండటం లేదు. కంటి అద్దాల ద్వారా జరుగుతున్న హైటెక్ కాపీయింగ్‌ను ఆపేందుకు అన్వేషణజరిగినా ఫలితాలు లభించడం లేదు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని పరీక్షల్లో ర్యాంకులు సంపాదించుకోవాలనే కొందరి విద్యార్థులను రంగంలోకిదించి కోట్లాది రూపాయలు దండుకుంటున్న దళారుల అరాచకం అంతకంతకు శృతిమించిపోతున్నది.దీంతో రాత్రింబవళ్లు కష్టపడి ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి చదువుకుంటున్న విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఎంసెట్, నీట్ పరీక్షలే కాదు పదో తరగతి నుంచి ఆరంభమైతే ఉద్యోగాలకు జరిగే పరీక్షల్లో కూడా ప్రశ్నాపత్రాలు సంపాదించుకునేందుకు నిరంతర ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. గతంలో ఒకసారి రైల్వేరిక్రూట్‌మెంట్ బోర్డు ప్రశ్నాపత్రాలు లీక్ అయిన సంఘటనలు కూడా ఉన్నాయి. చాలా వరకు మూడో కంటికి తెలియకుండా జరిగిపోతున్నాయి. ప్రశ్నాపత్రాలు లీక్ అయినట్లు బయటపడిన సందర్భాలో మాత్రం ఏవో నామమాత్రపు చర్యలతో చేతులు దులుపుకుంటున్నారు. చదివే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్తును పాలకులు దృష్టిలో ఉంచుకోవాలి. కనీసం ఈ నూతన సంవత్సరంలో జరిగే పరీక్షలైనా పకడ్బందీగా లీక్‌ప్రూఫ్‌గా, కాపీరహితంగా నిర్వహిస్తారని ఆశిద్దాం. నిత్యం అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానం డబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం అత్యంత దురదృష్టకరం.

ప్రాజెక్టులతో ఉపాధి కల్పన, జీవన సౌఖ్యం కలగడంతోపాటు, మౌలిక సదుపాయాలు అందరికీ సమానంగా అందుబాటులోకి రావడం వల్ల సమగ్ర వృద్ధికి వీలుపడుతుంది.



నిర్మలాసీతారామన్
ఆర్థికమంత్రి

హింసాత్మక ఘటనలు తగ్గుముఖం పడుతున్నాయి. అయితే ఉగ్రవాద సమస్య అలానేఉంది.అది పూర్తిగా తొలగిపోలేదు.అందువల్ల సవాళ్లను ఎదుర్కోవడానికి ఎలాంటి చర్యలైనా తీసుకుంటాం.



మనోజ్ ముకుంద్ నరవణే
సైన్యాధిపతి

ప్రజావాక్కు



కీర్తి వెలుగులు నింపిన తెలుగు బిడ్డలు

ఇద్దరు తెలుగు బిడ్డలు రెండ్రోజుల వ్యవధిలో ప్రపంచ రికార్డుల స్థాపన ద్వారా దేశానికి గర్వకారణంగా నిలిచారు. ఇద్దరి విజయాలూ అసామాన్యమైనవి. అతిపిన్న వయసులోనే చదరంగంలో గ్రాండ్ మాస్టర్ అయిన కోనేరు హంపి ఈసారి ర్యాపిడ్ చదరంగంలో విశ్వవిజేతగా నిలిచారు. చిన్నప్పటి నుండి వివిధ స్థాయిలో విజయాల్ని నమోదుచేస్తూ వస్తున్నా, ఈసారి తాను సాధించిన విజయం అపూర్వమైనది. భారత్ నుండి కేవలం ఒక్క విశ్వనాథన్ ఆనంద్ మాత్రమే ముందీ విజయాన్ని అందుకొన్నారు. ప్రపంచర్యాపిడ్ చెస్‌కిరీటాన్ని అందుకున్న తొలి భారత మహిళగా చరిత్రసృష్టించారు. ఇక మరో స్ఫూర్తిదాయక విజయం పూర్ణది. 13ఏళ్ల అతిపిన్న వయసులో ఎవరెస్టు శిఖరంఅధిరోహించిన ఆమెవరసగా ఆరవశిఖరాన్ని పాదా క్రాంతం చేసుకున్నారు. దాన్ని అధిరో హించడం ద్వారా ఈ విజయం సాధించిన ప్రపంచ తొలి ఆదివాసీ మహిళగా చరిత్రకెక్కారు.

- డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

పెరుగుతున్న నాటుసారా తయారీ

మద్యపాన నిషేధం అమలుచేస్తానన్న జగన్‌ప్రభుత్వం మద్యం షాపులు తగ్గించడం,బార్లు కుదించడం, మద్యం ధరలు పెంచడం, మద్యం కావాలనుకునే వారికి ఐదు వేల రూపాయలతో కార్డు తీసుకోవడం వంటివి చూడటానికి, వినడానికి బాగానే ఉన్నా క్షేత్రస్థాయిలో నాటుసారా క్రమంగా పెరిగి పల్లె ప్రాంతాల ప్రజలు మద్యంరక్కసికి బలయ్యే ప్రమాదం పొంచి ఉంది. ప్రస్తుతం పెంచిన ధరలు కూలీనాలీ చేసుకునే వారికి అందుబాటులో లేక, మద్యం మానలేక తక్కువ ధరకు లభించే మద్యం కల్తీ, నాటుసారా, గుడుంబా, ఇతర మార్గాల వైపు చూస్తున్నారు. గిరిజన, అటవీ, మారుమూల ప్రాంతాల్లో కుటుంబ పరిశ్రమగా తయారై నాటుసార తయారీ, విక్రయం జోరందుకుంది. ప్రాణాలపై ప్రభావం చూపే దుస్థితితో ఎన్నో కుటుంబాలు నడిరోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుంది.

-ఎన్.సాయితేజ, విజయవాడ

పటిష్టమైన విద్యను అందించాలి

ప్రభుత్వ పాఠశాలలు పటిష్టమైన విద్యను అందించాలి. కార్పొరేట్ స్కూళ్లకి దీటుగా కేవలం ఆంగ్లమాధ్యమంతో సరిపెట్టరాదు. దీనివల్ల గ్రామపల్లె విద్యార్థులకు ఇబ్బందులకు గురవుతారు.అదే రీతిన కంప్యూటర్ విద్యను కూడా ప్రవేశపెట్టాలి. అంతేకాకుండా యన్.సి.సి, స్కౌట్స్ గైడ్స్ వంటి వాటిలో శిక్షణ ఇప్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి.

-ఆమంచర్ల ఉష, తిరుపతి

కల్తీ మందుల విక్రయం

దేశంలో కల్తీమందుల దందా విచ్చలవిడిగాసాగడం పట్ల సుప్రీం కోర్టు తీవ్రఆక్షేపణ తెలియచేస్తూ వచ్చే ఆర్నెళ్లల్లోగా కల్తీ మందులను నిరోధించేందుకు పటిష్టమైన కార్యాచరణ పట్టాలెక్కించాలని కేంద్రప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయడం ముదావహం. దేశంలో తయారవుతున్న పేటెంట్, షెడ్యూల్డ్ ఔషధాలలో 80 శాతం కల్తీమందులు ఉత్పత్తి అవుతున్నాయని ఇటీవల జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ స్వయంగా ప్రకటించింది. కల్తీ మందులఉత్పత్తి,వినియోగాలలో చైనా,భారత్‌లుమొదటి రెండు స్థానాలలోఉండడం నిజంగాదురదృష్టకరం.డయేరియా, మలేరియా, న్యూమోనియా, డిఫ్తీరియా వంటి వ్యాధులలో నకిలీ మందుల కారణంగా దేశంలో ఏటా లక్షకుపైగా పసిప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని జాతీయ వైద్యమండలి స్వయంగా ధృవీకరించింది. దేశంలో కల్తీ మందుల తయారు చేసే అక్రమార్కులకు కఠిన శిక్షలు పడేలా చట్టాలలో పస కరవవడం వలన కల్తీమందులు యధేచ్ఛగా చెలామణి అవుతుండ డం వైద్యఆరోగ్యశాఖ వైఫల్యాన్ని ప్రస్ఫుటం చేస్తోంది.

-సి.హెచ్.సాయిప్రతాప్, శ్రీకాకుళం

ఉద్యోగుల సమస్యలను తీర్చండి

ఉద్యోగుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు ప్రకటించారు. ఉద్యోగసంఘాల సమాఖ్య11డిమాండ్లు కోరుతుందని ఇందులోనివి మెనిఫెస్టోలో తొమ్మిది డిమాండ్లు పెట్టారని, అందులో నాలుగు డిమాండ్లను పరిష్కరించారని ఆయన చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు ఉద్యోగ సంఘాల డిమాండ్లను ప్రభుత్వం ఏవీ పరిష్కరించలేదు. కానీ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు మాత్రం ప్రభుత్వం అన్ని చేస్తుందని చెప్పుకొస్తున్నారు. ఇది అన్యాయం.

-కె.వి. ప్రసన్నకుమార్, ఎల్లవరం, తూ.గోజిల్లా

శిధిలావస్థకు చేరుకున్న పార్కులు

శ్రీకాకుళం జిల్లాలో ప్రజలు కాసేపు సేద తీరేందుకు ఏర్పాటు చేసిన పార్కుల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా శిధిలావస్థకు చేరుకున్నాయి.కొన్ని మున్సిపాలిటీడంపింగ్ యార్డులుగా, రాత్రిళ్లు పేకాట, మందు తాగడం, వ్యభిచారం వంటి అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారాయి.ముత్యాలమ్మ కొనేరు-నెహ్రూ పార్కులు పాములపుట్టలతో దర్శనమిస్తుండడం వలన లోపలికి వెళ్లేందుకు ప్రజలు భయభ్రాంతులవుతున్నారు.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

అవినీతిని అంతం చేయలేమా?

ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నా అవినీతికి అడ్డుకట్ట పడటం లేదు. ప్రతి ఉద్యోగి ఉద్యోగంలో చేరే సమయంలో ఉన్న ఆస్తిపాస్తులు గుర్తించి తర్వాత కొంత నిర్ణీత కాలానుగుణంగా ఎప్పటికప్పుడు శాస్త్రీయ బద్ధంగా ఆస్తులను మదింపు చేసినట్లయితే ప్రయోజనం ఉంటుంది. అవినీతికి పాల్పడే అధికారులను శాశ్వతంగా ఉద్యోగం నుండి తీసివేసే చట్టం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అవినీతి కేసుల్లో సత్వర విచారణలు జరిపి న్యాయస్థానాలు నిందితులకు కఠినశిక్షలు విధించాలి. ప్రభుత్వం శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించడం చాలా అవసరం. కేసుల విచారణలో నెలల తరబడి జాప్యం, శిక్షల విషయంలో సందిగ్ధత వలన అవినీతిపరులు మరింత విచ్చలవిడితనానికి పాల్పడే అవకాశముంది. పెండింగ్ కేసుల విచారణ కోసం ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి నిందితులకు వేగంగా శిక్షలు విధించాలి.ప్రతి కార్యాలయంలో అవినీతి నిరోధకశాఖ ఫోన్‌నెంబర్లను ప్రదర్శించాలి.



బిల్లిపెల్లి లక్ష్మారెడ్డి

భగవంతుడు సర్వాంతర్యామి అని ఆనాడు భాగవతంలో పోతనామాత్యుడు రాసిన పద్యం ప్రహ్లాదుడితో పలికించిన వర్ణన అద్భుతం. నేడు మారిన కాలమాన పరిస్థితులకు అనుగుణంగా భగవంతుడు అన్నింటా నెలకొని ఉన్నాడో లేదో తెలియదు. కానీ అవినీతి మహమ్మారి మాత్రం ప్రతిచోట తిష్టవేసి కోరలు చాస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి వేళ్లూనుకుపోతోందనడానికి ప్రతినిత్యం ఏదో ఒక శాఖకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకొంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడుతుండటమే నిదర్శనంగా నిలుస్తున్నది. ప్రస్తుతం అవినీతి ఎయిడ్స్, కేన్సర్ కన్నా వేగంగా సమాజాన్ని, వ్యవస్థలను, సామాన్య ప్రజలను దహించివేస్తోంది. వేలాది రూపాయల జీతం తీసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగాన్ని నిజాయితీతో ప్రజలకు సేవచేయాల్సిన కొందరు లంచగొండులు అది చాల దన్నట్లు అధిక సంపాదనకు అడ్డదారులు తొక్కుతున్నారు.కొందరు అవినీతి అక్రమార్కుల ప్రవర్తన ఫలితంగా మొత్తం ఉద్యోగవర్గాలు సమాజంలో తలదించుకునే పరిస్థితులు కల్పిస్తున్నారు.ఉద్యోగ నిర్వహణ, ప్రజాసేవ పక్కనపెట్టి అక్రమార్జనే అసలు పనిగా పెట్టుకొని ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తున్నారు. అవినీతి అనకొండల దోపిడీకి సామాన్యుడు ప్రతిరోజు బలవుతూనే ఉన్నాడు. లంచాలకు రుచి మరిగిన ఉద్యోగులు ఏటా వందల మంది అవినీతి నిరోధక శాఖకు చిక్కినా పరిస్థితిలో మార్పురావడం లేదు.ప్రభుత్వ శాఖ ఏదైనా సరే పేద ప్రజలను వదలకుండా జలగల్లా పీల్చిపిప్పి చేస్తున్నారు. గ్రామం నుంచి మొదలు దేశ రాజధాని వరకు ప్రతి రంగంలో అవినీతి జాడ్యం శాఖోపశాఖలుగా విస్తరించింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ఎసిబికి పూర్తిస్థాయి స్వేచ్ఛనిచ్చింది. దీంతో ఎసిబి లంచగొండుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ పకడ్బందీగా కేసులు పెడుతోంది. 2019లో అవినీతి నిరోధక శాఖ తాను నమోదు చేసిన కేసుల జాబితాను తాజాగా విడుదల చేసింది.2019జనవరి నుండి డిసెంబర్ 28 వరకు 173 కేసులు నమోదు చేసి 179 మందిని రిమాండ్‌కు తరలించింది. 2018తో పోలిస్తే 2019 మరింత అవినీతికి ఉద్యోగులు పాల్పడినట్లు ఎసిబి రిపోర్టు చెబుతున్నది. 2018లో అన్ని ప్రభుత్వ శాఖల్లో కలిపి మొత్తం 139 కేసులను ఎసిబి పెట్టడం జరిగింది.2018తో పోలిస్తే 2019లో అవినీతి నిరోధక శాఖ 34 కేసులను ఎక్కువగా నమోదు చేసింది.అంటే 2018 ఏడాది కంటే దాదాపు 25 శాతం అదనంగా అవినీతి చేపలు చిక్కినట్లు స్పష్టమవుతోంది. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో అత్యధికంగా 54 మంది, పురపాలక శాఖలో 25మంది పోలీసు డిపార్ట్‌మెంట్‌లో 18 మంది ఎసిబికి దొరికారు. వరుసగా ఐదో ఏడాది కూడా రెవెన్యూశాఖ అవినీతిలో మొదటిర్యాంకు దక్కించుకుంది. ముఖ్యమంత్రి కార్యాలయం, ఇంటెలిజెన్స్ విభాగం ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తున్నా రెవెన్యూశాఖలో మార్పురావడం లేదు. 2017లో మొత్తం 65 కేసులు ఎసిబి పెట్టగా వాటిలో 17 రెవెన్యూశాఖవే. 2018లో మొత్తం కేసులు 139 కాగా వీటిలో 37 కేసులు రెవెన్యూ శాఖకు చెందినవే. 2019లోనూ మొత్తం 173 కేసులకుగాను 54 కేసులతో రెవెన్యూశాఖనే అగ్రస్థానంలో ఉంది. గత సంవత్సరం పురపాలక శాఖ ఉద్యోగులు 15 మంది ఎసిబికి దొరికితే ఈసారి ఆ సంఖ్య ఏకంగా 25కు పెరిగింది. దీంతో పురపాలక శాఖ రెండోస్థానంలో నిలిచింది. 2018లో 20 మంది పోలీసులు దొరికితే 2019లో 18 మంది అవినీతి నిరోధక శాఖ చేతికి చిక్కారు. 2018లో కేవలం నలుగురే చిక్కిన వైద్యఆరోగ్యశాఖ



ఉద్యోగులు ఈసారి ఏకంగా 13 మంది ఎసిబి వలలో పడ్డారు. ఈ ఏడాది అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు చేస్తున్న కేసుల్లో బీమా వైద్యసేవల (ఐఎంఎస్) విభాగానిదే అతిపెద్ద కేసు. ఐదేళ్లలో ఈ విభాగానికి మంజూరైన సుమారు వెయ్యి కోట్లలో 200 కోట్ల రూపాయలు పక్కదారి పట్టినట్లు దర్యాప్తు అధికారులు ఆధారాలు సేకరించారు. బాధితులకు న్యాయం జరిగేలా కోరుతూ వాదించాల్సిన ఇద్దరు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కూడా ఈసారి ఎసిబికి దొరకడం గమనార్హం. వాస్తవానికి అవినీతి అక్రమాలు ప్రతిశాఖలో తెరమాటున నిత్యకృత్యమైపోతోన్నా అక్కడక్కడ తెరమీదకు వచ్చేవి కొన్ని మాత్రమే. కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం ఇస్తే కానీ ఫైలు ముందుకు కదలదు. లేదంటే ప్రజలను కాళ్లు అరిగేలా తమ చుట్టూ తిప్పుకుంటారు. సహనం, ఓపిక నశించిన ప్రజలు సొమ్ములు సమర్పిస్తున్నారు. లేనట్లయితే ఎసిబిని ఆశ్రయిస్తున్నారు. అటువంటి పరిస్థితులలోనే ఎసిబి కేసులు కొన్ని నమోదవుతున్నాయి. కొంతమంది ఉద్యోగుల్లో స్వార్థం పెరిగిపోయి విలాసాలకు తాను అలవాటుపడి కుటుంబాలను ఆ రొంపిలోకి దింపి లంచాలకు తెగబడుతున్నారు. పది సంవత్సరాలు సర్వీసైనా చేయకముందే ఖరీదైన కార్లను, బంగళాలను కొనుగోలు చేస్తూ అక్రమాస్తులు దండిగాపోగేస్తున్నారు.అక్రమ వసూళ్లు, కమిషన్‌లకు తెగబడే కొన్ని శాఖల్లోని ఉద్యోగులు విధుల అనంతరం రోజువారీగా పంపకాల్లో మునిగిపోవడం సర్వసాధారణం. అటువంటి ఉద్యోగులకు తమ జీతభత్యాలకు సంబంధించిన అవగాహన ఏమాత్రం ఉండదు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన తహసీల్దార్ సజీవదహనం ఘటన మరవకముందే రెవెన్యూశాఖలో మరో మూడు ఎసిబి కేసులు నమోదవ్వటం వారి విచ్చలవిడితనాన్ని నిరూపిస్తున్నది. రంగారెడ్డి జిల్లా కేశంపేట మహిళా తహసీల్దార్ అవినీతి నిరోధకశాఖ అధికారులకు పట్టుబడి రెండు మాసాలు కాకుండానే ఉన్నత ఉద్యోగిగా ఉన్న ఆమె భర్త కూడా ఎసిబికి పట్టుబడటం అవినీతి అక్రమాలకు అద్దంపడుతున్నది. అవినీతి కేసుల్లో చిక్కుకున్న ఉద్యోగులు తమకున్న డబ్బు, పలుకుబడి ద్వారా అతి తక్కువ కాలంలోనే కేసులను మాఫీ చేయించుకుంటూ తిరిగి ఉద్యోగంలో చేరి పదోన్నతులు పొందుతున్న ఉదాహరణలు కోకొల్లలు. అవినీతి నిరోధకశాఖ అధికారులు లంచాలు తీసుకుంటూ లేదా అక్రమాస్తులు కూడేసిన వారిని పట్టుకున్నప్పుడు అందులో ఎక్కువ మంది పూర్వసంవత్సరాలలో ఉత్తమ అధికారులుగా, సమర్థులుగా గుర్తింపబడినవారే ఉండటం విడ్డూరంగా ఉంటున్నది. వాస్తవానికి ప్రతి ప్రభుత్వ శాఖలో నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేస్తున్న వారు ఎక్కువ మొత్తంలో ఉంటున్నప్పటికీ కొద్దిమంది లంచావతారుల వలన వారు మనస్థాపానికి గురవుతున్నారు. కొన్నిచోట్ల నేను లంచం తీసుకోను అనే బోర్డులు పెట్టుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నా అవినీతికి అడ్డుకట్ట పడటం లేదు. ప్రతి ఉద్యోగి ఉద్యోగంలో చేరే సమయంలో ఉన్న ఆస్తిపాస్తులు గుర్తించి తర్వాత కొంత నిర్ణీత కాలానుగుణంగా ఎప్పటికప్పుడు శాస్త్రీయ బద్ధంగా ఆస్తులను మదింపు చేసినట్లయితే ప్రయోజనంఉంటుంది. అవినీతికి పాల్పడే అధికారులను శాశ్వతంగా ఉద్యోగం నుండి తీసివేసే చట్టం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అవినీతి కేసుల్లో సత్వర విచారణలు జరిపి న్యాయస్థానాలు నిందితులకు కఠిన శిక్షలు విధించాలి. ప్రభుత్వం శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించడం చాలా అవసరం. కేసుల విచారణలో నెలల తరబడి జాప్యం, శిక్షల విషయంలో సందిగ్ధత వలన అవినీతిపరులు మరింత విచ్చలవిడితనానికి పాల్పడే అవకాశముంది. పెండింగ్ కేసుల విచారణ కోసం ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి నిందితులకు వేగంగా శిక్షలు విధించాలి. ప్రతి కార్యాలయంలో అవినీతి నిరోధకశాఖ ఫోన్‌నెంబర్లను ప్రదర్శించాలి. సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తే అవినీతికి అది విరుగుడుగా పనిచేస్తుంది. అన్నింటికి మించి లంచగొండుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ●

సిఎఎ టు ఎన్ఆర్‌సి వయా ఎన్‌పిఆర్?

సిఎఎటు ఎన్ఆర్‌సి వయా ఎన్‌పిఆర్ పదాలు గందరగోళంగా ఉన్నాయి. వీటి వెనుక ఉన్న నేపథ్యాలు అస్పష్టంగా ఉన్నాయి. ప్రభుత్వాధికారుల మాటలకు అర్థాలు వేగంగా ఉన్నాయి. సామాన్య ప్రజలకు బోధపడేలా లేవు. అభివృద్ధి కార్యక్రమాలకు ఎన్‌పిఆర్ (జాతీయ జనాభా పట్టిక) ఎలా ప్రాతిపదికవుతుంది.బహుష ప్రతి పౌరుడి బ్యాంకు ఖాతాలో 15లక్షలు జమ అయినట్టే ఉంటుంది. కేంద్రప్రభుత్వం తీసుకొస్తానంటున్న పౌరసత్వ చట్టం ప్రజలకు పౌరసత్వం ఇవ్వడానికేనని అనడం ఎందుకు? స్వతంత్ర భారతదేశంలో డెబ్బై రెండేళ్ల నుంచి భారత పౌరులుగా ఉంటున్న పౌరులకు కొత్తగా పౌరసత్వం ఏమిటి? బిజెపియేతర రాజకీయ పార్టీల నుంచి ప్రస్తుతం దేశానికి కేంద్రం స్వాతంత్ర్యం కలిగిస్తున్నట్టా! 1947లో ఆంగ్లేయులతో విముక్తి పొందాక 2014 వరకు పరరాజకీయ పీడనలో ఉన్నామా? కేంద్రంలో ప్రభుత్వాన్ని చేపట్టాక ఈ దేశంలోని పౌరులు తాము పౌరులేనని నిరూపించుకోవాలా? మనదేశంలో పదేళ్లకొకసారి జరిపే సెన్సెస్ ఉండనే

అమ్జద

ఉందిగా. అది దేనికి ప్రమాణం కాదా? ఆ పట్టికలో పౌరుడి గురించిన సమాచారాలు చాలా వరకు నమోదవుతున్నాయి. దీన్ని విస్మరించి కొత్త కొత్త పోకడలతో 8500 కోట్ల రూపా



యలు వ్యయం చేయడం అంటే బూడిదలో పోసిన పన్నీరు లాంటిదే! దేశంలో నివసించే ప్రతి ఒక్కసాధారణ నివాసి గుర్తింపు వివరాలు సమగ్రంగా రూపొందించడమే ఎన్‌పిఆర్ ఉద్దేశం అయితే మరి సెన్సెస్ విషయం ఏమిటి? మొట్టమొదటి సమకాలీన జనాభా గణనను బ్రిటిష్ పాలనలో ఫిబ్రవరి 17, 1881న డబ్లు,సి.ఫోడెన్ భారత సన్సెస్ కమిషనర్ చేపట్టాడు. అప్పటి నుంచి ప్రతి పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిరంతరాయంగా చేపడుతూనే ఉన్నాం. క్రమం తప్పకుండా అది వస్తూనే ఉంది. ఎవ్వరు దాన్ని వ్యతిరేకించలేదు. సిఎఎ,ఎన్ఆర్‌సికి వ్యతిరేకంగా దేశంలో జరుగుతున్న ర్యాలీలు, నిరసనలు ఇంకా విరమించుకోకముందే అగ్నిలో ఆజ్యం పోసినట్లు ఎన్‌పిఆర్ ప్రజల తలపై రుద్దడమేమిటి? ఎన్నార్సీ అమలుకు ఎన్‌పిఆర్ రూపాంతరం కాదా? సిఎఎ లౌకిక స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని బుద్ధిజీవులు నెత్తినోరు బాదుకుంటున్నారు. ఎన్నార్సీకి తొలిమెట్టు ఎన్‌పిఆర్. ఒకవేళ వందల సంఖ్యలో చొరబాటుదారులు మనదేశంలోకి వచ్చారని కోట్ల మంది భారతీయులు జీవితాన్ని నరకప్రాయం చేయడం అవసరమా? ఏదిఏమైనా సంవిధానం పరిరక్షణ మన కర్తవ్యం. అది మన గౌరవం. దాన్ని కాపాడుకోవాల్సిన కనీస బాధ్యత మనందరిది. ●

నీటివనరులను సంరక్షించుకోవాలి



ఆర్‌విఎం.సత్యం

మనిషి జీవనానికి నీరు అత్యంత ప్రాధాన్యమైనది. మంచి సురక్షిత మంచినీటిపైనే మనుషుల ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. జనాభాలో 25శాతం మందికి నీటి లభ్యత జీవన్మరణ సమస్యగా మారింది. తాగు, సాగు నీటి ఎద్దడి సమస్య ఉత్పన్నమవుతోంది. దేశంలో అందుబాటులో ఉన్న నీటిలో 78శాతం వ్యవసాయానికే వినియోగిస్తున్నారు. వ్యవసాయరంగానికి ఉపయోగిస్తున్న నీటిలో 30 శాతం భూఉపరితలంలోని చెరువులు, నదులు, కాలువల ద్వారా వ్యవసాయానికి ఉపయోగిస్తుంటే 55 శాతం భూగర్భజలాన్ని వాడుతున్నారు. మనదేశంలో వార్షిక వర్షపాతం నాలుగువేల బిలియన్ క్యూబిక్ మీటర్లు. ఇందులో కొంత ఆవిరైపోగా మిగిలేది 1869 బిసిఎమ్. ఈ నీటిలో కొంతభాగం మారుమూల ప్రాంతాలలో ప్రవహిస్తుంటుంది. కనుక దానిని ఉపయోగించలేకపోతున్నాం. మిగిలింది 1123 బిసిఎమ్. అందులో 690 బిసిఎమ్ ఉపరితలంలోని వాగులు, నదులలోకి ప్రవహిస్తుంది. మిగతా 493 బిసిఎమ్ భూగర్భజాలాల్లోకి చేరుతుంది. ఒకప్పుడు ప్రతివ్యక్తికి 14.180 లీటర్ల నీరు అందుబాటులో ఉండేది. కానీ ఇప్పుడు అది 35శాతం తగ్గిపోయి 5,120 లీటర్లకు పడిపోయింది. ప్లానింగ్ కమిషన్ 2009లో భవిష్యత్తులో మన నీటి అవసరాల పరిస్థితి గురించి చెబుతూ ఇప్పుడున్న నీటివాడకం తీరు ఇలాగే కొనసాగితే 2030 కల్లా దేశంలో సగం మందికి నీరు అందుబాటులో ఉండని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించింది. 2030 నాటికి నీటి వినియోగం రెండు ట్రిలియన్ల క్యూబిక్ మీటర్లకు చేరుకోవచ్చని అంచనా. పెరుగుతున్న జనాభా ముఖ్యంగా వాతావరణ మార్పులు పెరుగుతున్న నీటి కొరతకు కారణంగా ఉన్నాయి. నీతి ఆయోగ్ అంచనాల ప్రకారం 2030 నాటికి దేశంలో 40 శాతం మందికి తాగేందుకు నీరుండదు. నీటి అవసరాలు సరఫరా మధ్య వ్యత్యాసాల కారణంగా కరవు ప్రాంతాలు పెరిగిపోతున్నాయి. దీని ప్రభావం మానవ జీవితాలు, జీవనోపాధి, వ్యవసాయాభివృద్ధి ఆహార భద్రత, వ్యాపార స్థిరత్వం మీదపడుతుంది. జనాభా పెరుగుదల, సాంఘిక ఆర్థికాభివృద్ధి, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ మూలంగా నీటి అవసరాలు పెరుగుతూ ఉన్నాయి. ప్రపంచ వనరుల సంస్థ 2019 నివేదిక మేరకు చాలా అధికస్థాయిలో నీటి ఒత్తిడిని ఎదుర్కొంటూ ఎనిమిదోస్థానంలో ఉన్న సౌదీ అరేబియా ప్రతి వర్షపు నీటిబొట్టును నిల్వ చేయాలని,వచ్చే దశాబ్దకాలంలో నీటి వినియోగాన్ని 43 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వాననీటి పరిరక్షణ విభాగాలను ఏర్పాటు చేయాలి.ప్రపంచవ్యాప్తంగా నీటి వినియోగం 1960 నుంచి అధికమైంది. ఫలితంగా నీటి వనరులు నానాటికీ తరిగిపోతున్నాయి. ప్రపంచంలో నాలుగింట ఒకవంతు జనాభా గల 17దేశాలు చాలా అధికస్థాయి నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. నీతి ఆయోగ్ 2018 నివేదిక ప్రకారం నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్న దేశాల్లో భారత్ పదమూడోస్థానంలో



ఉంది. చాలా అధికస్థాయి నీటి ఒత్తిడికి గురవుతున్న 17దేశాల జనాభా కన్నా భారత్ జనాభా మూడు రెట్లు అధికం. భూమిపై ప్రకృతి వనరుల్లో భాగమైన జలం సకలజీవజాతికి ప్రాణాధారం. సాగునీటికి, తాగునీటికి జలవనరులు కీలకపాత్ర వహిస్తాయి. రుతుపవనాల అనిశ్చిత, ఉష్ణోగ్రతల్లో మార్పు, జలసంరక్షణపై నిర్లక్ష్యం వహించడం వలన భూగర్భజలాలు అడుగంటి ప్రజలకు నీరందించలేని పరిస్థితిలో బావులు, చెరువులు, బోర్లు ఎండిపోతున్నాయి. ప్రబలుతున్న జలసంక్షోభానికి గల ముఖ్యకారణం నేటి నాగరిక మానవుడు అనాగరికత నీటి వినియోగ పద్ధతులే అనేది నిర్వివాదాంశం.హరిత విప్లవంతో పంటలకు భూగర్భజల వినియోగం బాగా పెరిగింది. భూ ఉపరితల జలం ఆవిరిగా మారడం, తిరిగి వర్షరూపంలో భూమిమీదకు చేరడం తప్ప నీటికి పునరుత్పత్తి లేదు. ప్రతి వాననీటి బొట్టు, వ్యర్థజలాలను శుద్ధి చేసివాడటం, తక్కువ నీటితో పంటలసాగుపై దృష్టిసారించాల్సిన అవశ్యకత ఉంది.నీటి వినియోగంలో పొదుపును ప్రజలు పాటించాలి. భూగర్భజలాలను ఇష్టం వచ్చినట్లుగా తోడేస్తున్నాం తప్ప అంతేస్థాయిలో వాటిని పునరుద్ధరించే మార్గాల గురించి ఆలోచించడం లేదు. వాననీటి సంరక్షణ దేశం నలుమూలలా జలాల వినియోగం, పునర్వినియోగాలకు సంబంధించి దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించుకోవడం ఎంతముఖ్యమో పకడ్బందీగా అమలుపరచడం కూడా అంతకన్నా కీలకం. మన పూర్వీకులు భూమిమీద ప్రవహించే నీటిని నిల్వ చేయడానికి చెరువులు తవ్వించారు. నిల్వ ఉంచిన నీటిని వ్యవసాయానికి ఉపయోగించేవారు. ఇలా చెరువుల నిర్మాణం జరిగింది. చెరువులు వ్యవసాయం, పశువుల దాహాన్ని, ప్రజల నీటి అవసరాలను తీర్చడమేకాక తీవ్రమైన కరువు పరిస్థితులు వచ్చినప్పుడు తాగడానికి, వ్యవసాయానికి ఉపయోగించేవారు. చుట్టుపక్కల బావుల్లో నీటి మట్టం పెరగడానికి ఉపయోగపడేవి. చెరువులు మనకు సాగునీటి వనరులను మాత్రమే కాకుండా ఎంతో మంది మత్స్యకారులకు జీవనాధారంగా కూడా ఉపయోగపడుతున్నాయి. నేడు చెరువులను పూడ్చి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు. దీనివల్ల ఉపాధి అవకాశాలు మత్స్యకారులకు లేకుండాపోతున్నాయి. నీటి వృథాను అరికట్టడం, కొత్తవనరులను సృష్టించడంపై పాలకులు ప్రజలు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. మెరుగైన నీటినిర్వహణ చర్యలద్వారా సమస్యను అధిగమించవచ్చు.భూగర్భ జలమట్టాలు తరిగిపోకుండా పొదుపు పాటిస్తూ నీటిఎద్దడి తలెత్తకుండా కాలుష్యం దాపురించకుండా వీలైనన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నీటి పునర్వినియోగానికి,పునరుద్ధరణకు వీలుకల్పించే నిర్మాణాలను చేపట్టడం నీటికుంటలను, వాటర్‌షెడ్‌లను అభివృద్ధిచేయడం, భారీ మొత్తంలో మొక్కలు నాటడం,జలవనరుల పరిరక్షణ, వాననీటి సంరక్షణ, సంప్రదాయ జలవనరులైన కుంటలు, చెరువుల పునరుద్ధరణ చేపట్టాలి. వాననీరు భూమిలోకి ఇంకిపోయేలా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా భూగర్భజలాలను పునరుద్ధరించవచ్చు. రైతుల నుంచి సాధారణ ప్రజల వరకు ప్రతి ఒక్కరిలో నీటి పొదుపు ప్రాణావసరమన్న స్పృహకలగాలి. నీటిఎద్దడి వల్ల రైతాంగం సేద్యంపై పెడుతున్న పెట్టుబడులు వృధా అవుతున్నాయి. ప్రస్తుతం స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం వాటా 15శాతం మించడం లేదు. రుతుపవనాల రాకలో జాప్యం వచ్చినా ఆశించిన మేరకు వర్షాలు కురవకపోవడంతో సామాన్య ప్రజలతో పాటు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నానాటికీ పెరుగుతున్న నీటి వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని మనకున్న సహజనీటి వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ●

మేము రాజకీయాలకు దూరం : బిపిన్ రావత్

ప్రభుత్వ ఆదేశాలను అమలు చేస్తాం : సిడిఎస్



న్యూఢిల్లీ, జనవరి 1: రాజకీయాలకు దూరంగా ఉంటూ దేశ భద్రత కోసమే పాటు పడుతామని ఈ క్రమంలో ప్రభుత్వం ఇచ్చే ఆదేశాలను పాటించి అమలు చేస్తామని అన్నారు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ తొలి అధి పతి జనరల్ బిపిన్ రావత్. రాజకీయాలకు జనరల్ బిపిన్ రావత్ తలగ్గుతున్నారన్న ఆరోపణలు రావడంపై ఆయనపై విధంగా స్పందించారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆదేశాల మేరకే తాము పనిచేయాల్సి ఉంటుందని చెప్పిన బిపిన్ రావత్ ఇందులో రాజకీయాలకు తావు ఉండదని స్పష్టం చేశారు. త్రివిధ దళాల సమగ్ర సేవలను వినియోగించుకుని ఒక జట్టుగా పనిచేస్తామని సిడిఎస్ బిపిన్ రావత్ చెప్పారు. దీనిపైనే ప్రధానంగా దృష్టి సారిస్తామని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా పౌరసత్వ సవరణ చట్టంపై జరుగుతున్న ఆందోళనలపై చోటుచేసుకున్న హింసపై మాట్లాడి విమర్శల పాలయ్యారు జనరల్ బిపిన్ రావత్. ఓ కార్యక్రమంలో మాట్లాడిన రావత్.. ప్రజలను తప్పుదోవలో నడిపించే వారు నాయకులు కారని, యూనివర్సిటీ, కాలేజీ విద్యార్థులను రెచ్చగొట్టి హింసకు ప్రేరేపిస్తున్నారనే వ్యాఖ్యలను చేశారు. జనరల్ బిపిన్ రావత్ వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసి. బిపిన్ రావత్ తన పరిధిని మించి మాట్లాడుతున్నారని అది ఆయనకు మంచిది కాదని చెప్పారు. దేశ పౌరులు ఏమి కావాలనుకుంటున్నారో అది ప్రభుత్వాలు చేఆలి తప్పితే ఇష్టానుసారంగా వ్యవహరించరాదనే విషయాన్ని జనరల్ బిపిన్ రావత్ గుర్తెరగాలని ఓవైసి కౌంటర్ ఇచ్చారు. దేశ సమగ్రతను కాపాడేలా ప్రభుత్వాలు పనిచేయాలని అసదుద్దీన్ చెప్పారు. ఇదిలా ఉంటే జనవరి 1న జనరల్ బిపిన్ రావత్ తొలి చీఫ్ డిఫెన్స్ స్టాఫ్ అధిపతిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం త్రివిధ దళాల నుంచి గౌర వందనం స్వీకరించారు.

ఆ అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉంది: కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్




న్యూఢిల్లీ, జనవరి 1: పౌరసత్వ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలంటూ కేరళ అసెంబ్లీ తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ, పౌరసత్వానికి సంబంధించి చట్టాలు చేసే ఎలాంటి అధికారం రాష్ట్ర శాసన వ్యవస్థకు లేదని స్పష్టం చేశారు. కేవలం పార్లమెంటుకు మాత్రమే దీనిపై చట్టాలు చేసే అధికారం ఉందని అన్నారు. ఈ విషయంపై న్యాయ సలహాను తీసుకోవాలని కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్‌కు సూచించారు. సిఎఎకు సంబంధించి కేరల అసెంబ్లీ ఒక రోజు ప్రత్యేకంగా సమావేశమైంది. చట్టానికి వ్యతిరేకంగా అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించడానికి ముందు సభలో విజయన్ మాట్లాడుతూ ఆరెస్సెస్‌పై విమర్శలు గుప్పించారు. పౌరసత్వ చట్టం ఆరెస్సెస్ అజెండాలో భాగమని అన్నారు. ముస్లింలను అంతర్గత శత్రువులుగా ఆరెస్సెస్ భావిస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఆరెస్సెస్ నియంత్రిస్తోందని తెలిపారు.

ప్రియాంక నకిలీ గాంధీ: కేంద్రమంత్రి సాధ్వి



న్యూఢిల్లీ, జనవరి 1: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీపై కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి నిప్పులు చెరిగారు. ప్రియాంక ఓ నకిలీ గాంధీ అని, ఈ గాంధీలు కాషాయాన్ని అర్థం చేసుకోలేరంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన పేరు నుంచి గాంధీని తొలగించుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. కాషాయం ధరించిన యుపి సిఎం యోగి అధిత్యనాథ్ ప్రజలపై ప్రతీకారం తీర్చుకుంటామని చెప్పడం భావ్యం కాదన్నారు. కాషాయమంటే మత సామరస్యానికి, ఆధ్యాత్మికతకు, హిందూ ధర్మానికి ప్రతీక అని, అది ఆయన వ్యక్తిగతం కాదని ప్రియాంక పేర్కొన్నారు. కాషాయం ధరించిన యోగి నియమాలు పాటించాల్సిందేనని అన్నారు. అవన్నీ పక్కన పెట్టేసి ప్రతీకారం తీర్చుకుంటానని అనడం సరికాదని ప్రియాంక అన్నారు. ఆమె వ్యాఖ్యలపై స్పందించిన సాధ్వి నిరంజన్ జ్యోతి మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. కాషాయాన్ని ప్రియాంక అర్థం చేసుకోలేరని, ఎందుకంటే ఆమె నకిలీ గాంధీ అని తీ వ్ర వ్యాఖ్యలు చేశారు. నేరస్థులపై చర్యలు తీసుకుంటుంటే ప్రియాంకకు సమస్యలు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. అందుకనే ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తున్నారని కేంద్రమంతి మండిపడ్డారు.

కెనడాలో పట్టాలు తప్పిన రైలు: 13 మంది మృతి



ఒట్టావా, జనవరి 1: కెనడా దేశంలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. రైలు పట్టాలు తప్పడంతో ఐదుగురు రైల్వే సిబ్బందితో పాటు 8 మంది ప్రయాణీకులు మరణించారు. అక్కడికాలమాన ప్రకారం బుధవారం తెల్లవారు జామున 6.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కెనడా దేశంలోని మనీటోబా ప్రావి న్సులోన పోర్టిలాగా ప్రైమరీ ప్రాంతంలో ఈ రైలు ప్రమాదం జరిగింది. ప్రమాద ఘటనలో ఇప్పటిదాకా 13 మంది మరణించినట్లు తెలు స్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు సమాచారం. రైలు ప్రమాదం ఘటనపై కెనడా రవాణా భద్రతా బోర్డు దర్యాప్తు నకు ఆదేశించారు.

ఒక్క చట్టంతో చైనాకు చెక్ పెట్టిన తైవాన్



న్యూఢిల్లీ, జనవరి 1: తైవాన్ ప్రభుత్వం కీలక చట్టాన్ని తీసుకొచ్చింది. తైవన్ రాజకీయాల్లో చైనా ప్రమేయం పెరిగి పోతుండడాన్ని సహించలేకపోయిన తైవాన్ దీనికి అడ్డుకట్ట వేసింది. చైనా ప్రమేయాన్ని నిరోధించేలా తీసుకొచ్చిన చట్టానికి ఆ దేశ చట్టసభ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది తైవాన్‌లోని ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన నేషనలిస్ట్ పార్టీ అభ్యర్థులకు చైనా మద్దతు ఇస్తోంది. వారి ప్రచారానికి నిధులు సమకూర్చడంతోపాటు సోషల్ మీడియాలో వారికి అనుకూలంగా మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తోందన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో దానికి అడ్డుకట్టవేసేందుకు తైవాన్'చొరబాటు నిరోధక చట్టాన్ని' తీసుకొచ్చింది. చట్ట సభ నిన్న దీనికి ఆమోద ముద్ర వేయడంతో నేషనలిస్ట్ పార్టీ అభ్యర్థులకు గట్టి ఎదరుదెబ్బ తగిలినట్టు అయింది.

గన్‌ను చూపిస్తూ తనకు తాను పేల్చేసుకున్న యువకుడు

న్యూఢిల్లీ,జనవరి 1: తన వద్ద ఉన్న గన్‌ను స్నేహితురాలికి చూపిస్తున్న క్రమంలో పొరపాటున తనను తాను పేల్చేసుకున్న 25 ఏళ్ల యువకుడు ఆసుపత్రి పాలయ్యాడు. ఈ ఘటన న్యూఢిల్లీ పరిధిలోని తిలక్‌నగర్‌లో జరి గింది. పోలీసులు వెల్లడించిన మరిన్ని వివరాల ప్రకారం, కాక్రోలా నివాసి అయిన సోనూ శర్మ,దీన్ దయాల్ ఉపాధ్యాయ్ ఆసుపత్రికి తుపాకి గాయంతో తన స్నేహితురాలు మేఘతో కలిసి వెళ్లాడు. గుర్తు తెలియన వ్యక్తి తనను కాల్చాడని వైద్యులకు చెప్పడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆపై పోలీసుల విచారణలో మద్యం మత్తులో ఉన్న సోనూ శర్మ తనకు గన్‌ను చూపిస్తూ పొరపాటున ట్రిగ్గర్ నొక్కాడని మేఘ పోలీసులకు వెల్లడించింది. ప్రమాదవశాత్తూ ఈ ఘటన జరిగిందని, ఆది దేశవాళీ తుపాకి అని, మేఘా స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి, కేసును విచరిస్తున్నామని తెలిపారు.

ప్రమాదంలో ప్రముఖ వ్యాపారవేత్త కుటుంబం దుర్మరణం



న్యూఢిల్లీ, జనవరి 1: అప్పటి వరకూ ఆ కుటుంబం అందరినీ ఆప్యాయంగా పలకరించారు. అనురాగంతో వేడుకలకు ఆహుతులను ఆహ్వానించారు. కానీ ఇంతలోనే ప్రమాదం వారిని మృత్యువడిలోకి చేర్చింది. నూతన సంవత్సర వేడు కలు వారి ఇంట విషాదాన్ని నింపింది. ప్రమాదవ శాత్తూ లిఫ్ట్ కూలిన ఘటనలో ప్రముఖ వ్యాపారవేత్త పునీత్ అగ ర్వాల్, ఆయన కుమార్తెతో పాటుమరో నలు గురు దుర్మ రణం చెందారు. వివరాల్లకి వెళితే..కొత్త సంవత్సరం సందర్భంగా ఇండోర్ పాటల్ పానీలో ఫామ్‌హౌస్ లో పునీత్ అగర్వాల్ న్యూఇయర్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులందరూ అక్కడకు చేరుకున్నారు. నిర్మాణంలో ఉన్న భవనం పైకి వెళ్లేందుకు పునీత్‌తో పాటు పలువురు లిఫ్ట్ ఎక్కగా, ప్రమాదవశాత్తూ లిఫ్ట్ తీగ తెగి పోవడంతో ఒక్క సారిగా వందమీటర్ల ఎత్తు నుంచి కిందకు పడిపోయింది. దాంతో వీరంతా కాంక్రీట్ గుంతలో పడిపోయారు. దుర్ఘటనలో పునీత్ అగర్వాల్ (53), ఆయన కుమార్తె పాలక్ (27), అల్లుడు పాల్కెశ్ (33), మన వడు నవ్‌తోపాటు బంధువులు గౌరవ్, ఆర్య వీర్ ప్రాణాలు విడిచారు. ఇక ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పునీత్ అగర్వాల్ భార్య నిధి అగర్వాల్ పరిస్థి తి విషమంగా ఉంది. తీవ్రగాయాలతో ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నారు. ఈ సంఘటన మంగళవారం సాయంత్రం జరిగినట్లుగా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కాగా పునీత్ అగర్వాల్ దేశంలోనే అతిపెద్ద కాంట్రాక్టర్లలో ఒకరు. ఓల్డ్ ఇండియా సంస్థ ద్వారా వంతెనలు పర్యవేక్ష ణ, హైవే నిర్మాణాలు, టోల్‌ప్లాజాల నిర్మాణాలతో పాటు అనేక రాష్ట్రాల్లో ముఖ్యమైన రహదారి ప్రాజెక్టులను చేపట్టింది.

భారత్ జవాన్ల న్యూఇయర్ వేడుకలు

న్యూఢిల్లీ,జనవరి 1: కొత్త సంవత్సర వేడుకలను అంతా చాలా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుంటాం. పాత సంవత్సరానికి ఘనంగా వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి గ్రాండ్‌గా వెల్కం చెబుతాం. అయితే దేశంలో మన భద్రత కోసం నిత్యం సరిహద్దుల్లో పహారా కాసే జవాన్లు కూడా ఈ సారి న్యూ ఇయర్‌కు గ్రాండ్ వెల్కం చెప్పారు. నిత్యం విధుల్లో మునిగిపోయి ఉండే జవాన్లు కొత్త సంవత్సరం సందర్భంగా డ్యాన్సులు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఇప్పుడా వీడియో ఇంటర్నెట్‌ను చుట్టేస్తోంది. సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టేస్తోంది. ఎముకలు కొరికే చలిలో జవాన్లు న్యూఇయర్ వేడుకలు 2019కి వీడ్కోలు పలుకుతూ 2020కి మనమంతా స్వాగతం పలికాం. మన స్నేహితులతోనో లేక కుటుంబ సభ్యులతోనో కేక్ కట్ చేసి పార్టీ చేసుకున్నాం. కానీ సరిహద్దుల్లో ఉన్న జవాన్లకు మాత్రం వేడుకను జరుపుకునేందుకు స్నేహి తులు కానీ కుటుంబ సభ్యులుకనీ దగ్గరుం డరు. సరిహద్దుల్లో ఉన్న సమయంలో వారికం తా సహచర జవాన్లే. ఇక కొత్త సంవత్సరంను తమదైన శైలిలో గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకు న్నారు జవాన్లు. అర్ధరాత్రి 12 గంటలు దాట గానే హ్యాపీ న్యూఇయర్ అంటూ కేకలు వేస్తూ సహచరులకు శుభాకాంక్షలు తెలిపారు. దేశం మొత్తం వేడుకలు ఒకలా జరుపుకుంటుంటే ఎముకలు కొరికే చలిలో జవాన్లు వేడుకలను జరుపుకున్నారు. ఓవైపు విధులు నిర్వరిస్తూనే మరోవైపు వేడుకలు జరుపు కుంటూ సరిహద్దుల్లో నిఘా పెట్టారు.

యుస్ వైఖరి మారనంత వరకు మేం ఇంతే: కిమ్



సియోల్ (ఉత్తరకొరియా), జనవరి 1: మరోసారి అమెరికాపై ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ తన కోపా న్ని ప్రదర్శించారు. దీర్ఘపరిధి గల క్షిపణి, అణుప్రయో గాలపై తమకు తాము విధించుకున్న స్వీయ నిషేధానికి (మారటోరియం) ఇకపై కట్టుబడి ఉండబోమని కిమ్ జోంగ్ ఉన్ ప్రకటించారు. త్వరలోనే మరో కొత్త వ్యూహాత్మక ఆయుధాన్ని వెలుగులోకి తేనున్నామని ఆయన వెల్లడించారు. అమెరికా తమ దేశంపై శతృత్వ వైఖరిని అవలంభించటం ఆపేంత వరకూ తాము ఆయుధాల రూపకల్పనను కొనసాగిస్తామని కిమ్ స్పష్టం చేశారు. వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా సెంట్రల్ కమిటీ ప్లీనరీ సమావేశంలో ఆయన ఇటీవల ప్రకటిం చారు. ఇరుదేశాల మధ్య సాగుతున్న ద్వైపాక్షిక చర్చ లను తన రాజకీయ ప్రయోజనాల కోసమే అమెరికా ఆపివేసిందని కిమ్ ఆరోపించారు. శాంతి భద్రతల స్థాప నకు ఇరుదేశాల నేతలు జూన్ 2018 నుంచి ఇప్పటి వరకు మూడుసార్లు సమావేశమైనప్పటికీ చెప్పుకోదగిన ఫలితాలు లభించలేదు. ఐక్యరాజ్యసమితి తమపై విధించిన అంతర్జాతీయ ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని ఉత్తంకొరియా పట్టుపట్టింది. దీని ఫలితంగా చివరిగా 2019 ఫిబ్రవరిలో ఉత్తరకొరియా, అమెరికాల మధ్య హానోయ్ సమావేశంలో జరిగిన చర్చలు విఫలమయ్యాయి. అప్పటి నుంచి కొరియాను చర్చలకు ఆహ్వా నించాలన్న వాషింగ్టన్ ప్రయత్నాలు ఫలించలేదు. ఈ నేపథ్యంలో ఉత్తరకొరియా ఇటీవలికాలంలో స్వల్పపరిధి క్షిపణి ప్రయోగాల పరీక్షలను చేపట్టింది. ఇటువంటి పరీక్షలను చేపట్టరాదంటూ ఐక్య రాజ్య మితి విధించిన ఆంక్షలను సైతం ఆ దేశం బేఖాతరు చేయటం గమనార్హం. కాగా తమ అణువిధానం అమెరికా వైఖరిపైనే ఆధారపడి ఉంటుందని కిమ్ వివరించారు.

'జరిమానా నేనే కడతా'

లక్నో, జనవరి 1: నాటకీయ పరిణామాల మధ్య కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంకగాంధీ ఇటీవల లక్నోలో ద్విచక్రవాహనంపై ప్రయాణించిన సంగతి తెలిసిందే. పోలీసులను తప్పించుకొని రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఎస్ ఆర్ దారాపురి నివాసానాకి వెళ్లేందుకు ఆమె అనూహ్యంగా స్కూటీని ఎంచుకున్నారు. అయితే, ఈ స్కూటీని నడిపిన కాంగ్రెస్ ఏత ధీరజ్ గుర్జర్ ఆ సమయంలో హెల్మెట్ ధరించలేదు. దీంతో ట్రాఫిక్ పోలీసులు ఆ వాహనంపై రూ.6, 300 జరిమానా విధించారు. దీనిపై వాహన యాజమాని రాజ్‌దీప్‌సింగ్ స్పందించారు. తన వాహనంపై విధించిన జరిమానాను తానే చెల్లిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కానీ, ప్రియాంకగాంధీ నుంచి కానీ ఆ



డబ్బులు తీసుకోనని రాజ్‌దీప్ తెలిపారు. ఎస్ఆర్ దారాపురి నివాసానాకి ప్రియాంకగాంధీని తీసుకెళ్లేందుకు వాహనం కావాలని కాంగ్రెస్ నేత ధీరజ్ గుర్జర్ అడిగారని, దాంతో వెంటనే తాను స్కూటీని ఇచ్చానని ఆయన తెలిపారు. పౌరసత్వ సవరణ చట్టం పై నిరసనల సందర్భంగా గాయ పడ్డ వారిని పరామర్శిం చేందుకు వెళ్లిన ప్రియాంకగాంధీని పోలీసులు అడ్డుకు న్నారు. ఈ సంద ర్భంగా మహిళా పోలీసులు తన మెడ పట్టుకొని చేయి చేసుకున్నారని ప్రియాంక ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నాటకీయ పరిణామాల మధ్య పోలీసుల కల్లుగప్పి ఆమె స్కూటీ మీద వెళ్లి దారా పురి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సరిహద్దుల్లో ఆర్మీకి, ఉగ్రవాదుల మధ్య కాల్పులు



జమ్మూ, జనవరి 1: కొత్త సంవత్సరం సరిహద్దులో కాల్పులతో ప్రారంభమైంది. లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద భారత్‌లోకి చొరబడేం దుకు కొందరు చొరబాటుదారులు ప్రయత్నిస్తుండగా ఆలర్ట్ అయిన భారత జవాన్లు కాల్పులు జరిపారు. ముష్కరులు తిరిగి కాల్పులు జరపడంతో ఇద్దరు జవాన్లు అమరులయ్యారు. ఈ ఘటన జమ్మూ కాశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో చోటుచేసుకుంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్ నుంచి భారత్‌లోకి అడుగుపెట్టేందుకు ప్రయత్నిస్తుండగా వారిని ఖారీత్రయత్ అటవీప్రాంతంలో భారతజవాన్లు అడ్డుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే నౌహెరా సెక్టార్‌లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఉగ్రవాలు కాల్పులు జరపడంతో ఇద్ద రు జవాన్లు అమరులయ్యారు. ఉగ్రవాదులు ఆ ప్రాంతంలో తచ్చా డుతున్నారన్న సమాచారం అందడంతో సెర చ్ ఆపరేషన్ నిర్వ హించినట్లు ఆర్మీ అధికారి లెఫ్టనెంట్ కర్నల్ దేవేందర్ ఆనంద్ చెప్పారు. ఇంకా ఆపరేషన్ కొనసాగుతోందని అయిన చెప్పారు. ఇదిలా ఉంటే కొత్త ఆర్మీ చీఫ్‌గా జనరల్ మనోజ్ ముకుంద్ నరవానే బాధ్యతలు చేప్టి పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఈ ఘటన జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉగ్రవాదం ఎట్టి పరిస్థితుల్లోను సహించబోమని ఉగ్రవాదులను ఏరిపారేపేందుకు భారత్‌కు అన్ని అర్హతలు ఉన్నాయని ఆర్మీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవాలే చెప్పారు. ఇక ఆర్మీ చాఫ్‌గా బాధ్యత లు చేపట్టిన కొన్నిగంటల ముందు భారత భద్రతా వ్యవస్థ, ఎదు ర్కొంటున్న సవాళ్లు, ఉగ్రవాదం వంటివాటిపై జనరల్ మనోజ్ ముకుంద్ మాట్లాడారు. ఉగ్రవాదంను సహించేదేలేదని చెబుతూ పాకిస్థాన్ తీరు మారకపోతే భారత్ చేయాల్సింది చేస్తుందని తీవ్రంగా హచ్చరించారు. పాకిస్థాన్ ఉగ్రవాదంను ప్రోత్సహించడం మానేయాలని సూచించారు. తీరు మారకపోతే ఇదివరకు ఎలాగైతే సర్జికల్ స్ట్రైక్స్ చేశామో అలాంటివి భవిష్యత్తులో కూడా చేస్తామని ఆర్మీ చీఫ్ హెచ్చరించారు.

అర్ధరాత్రి ఢిల్లీలో సిఎఎ నిరసనలు

న్యూఇయర్ వేడుకల్లేవు.. జాతీయ గీతం, ఆజాదీ నినాదాలే



న్యూఢిల్లీ, జనవరి 1: పౌరసత్వ సవరణ చట్టాన్ని 'సిఎఎ)ను వ్యతిరేకిస్తూ త్త సంవత్సరం రోజున దేశ రాజధాని న్యూఢిల్లీలోని జామీయా మిలియా ఇస్లామియా వర్సిటీ సమీపంలోని షాహిన్ బాగ్‌లో భారీ ఎత్తున నిరసనలు చేపట్టారు. ఎలాంటి పార్టీలు ఏసుకోకుండా టివిలకు అతుక్కుపోకుండా పెద్ద ఎత్తున యువతీయువకులు నిరసనల్లో పాల్గొని డిసెంబరు 31 అర్ధరాత్రి జాతీయ గీతం ఆలపించారు. అర్ధరాత్రి నిరసనలు జరిగాయి. నూతన సంవత్సరం సంద ర్భంగా చాయ్ నుంచి బీర్‌తాగే వారు కూడా ఆ నిరసన ప్రదర్శన వద్దకు చేరుకున్నారు. కొందరు అలా వచ్చి ఇలా వెళ్లగా.. మరికొందరు అక్కడ నిరసనకారులు చేస్తున్న ప్రసంగాలను వింటూ అక్కడే ఉండిపోయారు. పలువురు జాతీయ జెండాను ఊపుతూ అటుఇటూ తిరగారు. జాతీయ గీతం, ఆజాదీ నినాదాలు చేశారు. మరికొందరు సిఎఎకు వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. ఇంకొందరు ఆజాదీ ఆజాదీ అంటూ నినాదాలు చేశారు. అర్ధరాత్రి 12 తర్వాత అందరూ కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆ తర్వాత ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు చలిని లెక్క చేయకుండా 2020 సంవత్సర వేడుకల్లో పాల్గొనకుండా, చలిని లెక్కచేయకుండా ఢిల్లీలోని నలుమూలల నుంచి యువతీయువకులు అక్కడికి చేరుకుని నిరసనల్లో పాల్గొనడం గమనార్హం. పరిస్థితులు సాధారణంగా ఉంటే ఏడాది పొడవునా వేడుకలు చేసుకుంటామని నిరసనలో పాల్గొన్న ఓ యువకుడు చెప్పారు. సిఎఎ, ఎన్ఆర్సీలను వ్యతిరేకిస్తూ ఆందోళనల్లో పాల్గొంటున్నా అని చెప్పి ఆ యువకుడు తన పేరును మతాన్ని చెప్పేందుకు ఇష్టపడలేదు. కోల్లాంలో నిరసన చేస్తున్న కళాకారులను పోలీసులు అరెస్ట్ చేయడంపై పూల్ కువరి అనే కళాకారిణి మండిపడ్డారు. సిఎఎ, ఎన్ఆర్సీలను వ్యతిరేకిస్తూ నిరసనలు చేస్తున్న వారిని పోలీసులతో అణిచివేస్తున్నాయని ప్రభుత్వాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి 12 వరకు కూడా చాలామంది స్థానికులు నిరసనకారులకు మద్దతు తెలుపుతూ అక్కడే ఉన్నారు. డిసెంబరు 15 నుంచి జామియా మిలీయా వర్సిటీ విద్యార్థులు సిఎఎ, ఎన్ఆర్సీలకు వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్న విషయం తెలిసిందే వర్సిటీకి సమీపంలోనే ఈ నిరసన జరిగింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో కూడా సిఎఎ, ఎన్ఆర్సీకి వ్యతిరేకంగా ఆదోళనలు జరుగుతున్న విషమయం తెలిసిందే. ఈ ఆందోళనలకు కాంగ్రెస్ సహా విపక్షాలు మద్దతు తెలుపుతున్నాయి.

ఒకవైపు మంటలు .. మరోవైపు సముద్ర తీరాన చిక్కుకున్న పర్యాటకులు



ఆస్ట్రేలియా, జనవరి 1: ఆస్ట్రేలియా అడవుల్లో రేగిన కార్చిచ్చు క్రమంగా విస్తరించి అడవులను, గడ్డి మైదానాలను బూడిద చేస్తోంది. ఈ మంటలు తీవ్రం కావడంతో తమ దేశంలో పర్యటిస్తున్న పర్యాటకులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం హెచ్చరించింది. అయితే, మంటలు వేగంగా న్యూ సౌత్ వేల్స్, విక్టోరియా రాష్ట్రాలకు వ్యాపించడంతో ఆ ప్రాంతాల్లో పర్యటిస్తున్న సుమారు 4 వేలమంది పర్యాటకులు సమీపంలోని బీచ్‌లకు ఉరుకులు, పరుగులతో చేరుకున్నారు. కొత్త సంవత్సరాన్ని వేడుకగా జరుపుకోవాలనుకున్న ఆ పర్యాటకులు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఒకవైపు సముద్ర కెరటాలు మరోవైపు విస్త రిస్తున్న మంటల మధ్య పర్యాటకులు పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది మంటలు ప్రభావంతో దట్టంగా పొగలు వ్యాపించడంతో ఆ ప్రాంతాలు చీకటిగా మారాయి. దీంతో సమాయక చర్యలు చేపట్ట డానికి ఇబ్బందిగా మారింది. అయినా అగ్గిమాపక సిబ్బంది మంటలు నార్ప డానికి తీవ్రంగా శ్రమిస్తునానరని స్థానిక అధికారులు తెలుపుతున్నారు.



డ్రాగన్ ఫ్రూట్ రుచి చూడాల్సిందే

ఈ మధ్య కాలంలో ప్రపంచదేశాలతో పాటు భారత్‌లోను ఎక్కువగ కనిపిస్తున్న పండ్లలో డ్రాగన్ ఫ్రూట్స్ కూడా ఉంటున్నాయి. వీటి ప్రయోజనాల్ని గుర్తించిన రాష్ట్రాలు వీటి సాగుకు కృషి చేస్తున్నవి. చిరు వ్యాపారులు కూడా ఈ పండ్లను అమ్ముతున్నారు. డ్రాగన్ ఫ్రూట్ అసలు ఈ పేరే చిత్రంగా అనిపిస్తుంది. డ్రాగన్ అనేది చైనాలో పవిత్రమైన జంతువు. అది తన నోటి ద్వారా అగ్నిజ్వాలలు రగిలిస్తూ శత్రువుల్ని సంహరిస్తుందని, అలాంటి డ్రాగన్స్ ఇప్పటికీ ఉన్నాయని చైనీయులు నమ్ముతారు. మరి ఆ పేరును ఈ పండ్లకు ఎందుకు పెటారంటే వీటి ఆకర్షణీయమైన రంగు, రూపురేఖలవల్ల. ఎన్ని పండ్లు ఉన్నా డ్రాగన్ పండ్లను ఇట్టే గుర్తించగలం. గులాబీ రంగులో ఉండే ఈ పండుకి చుట్టూ ఉన్న రేకులు పసుపు, పచ్చరంగులో ఉంటాయి. ఇది దక్షిణ అమెరికాలో పుట్టింది. తూర్పు ఆసియాకు విస్తరించింది. థాయ్‌లాండ్, వియత్నాం ప్రజలకు ఈ పండ్లంటే విపరీతమైన ఇష్టం. బరువు తగ్గాలనుకునే వారికి డ్రాగన్ ఫ్రూట్స్ బెస్ట్ పండ్లు అని చెప్పవచుచ. ఎందుకంటే ఇందులో ఎక్కువ కేలరీలు ఉండవు. ఇందులోని గుజ్జు తెలుపురంగులో ఉంటుంది. మధ్యలో గింజలుంటాయి. ఇవి అరటిపండ్లలో గింజల్లా ఉంటాయి. అందువల్ల ఈ పండును తినేవారు గింజలతో సహా తింటారు. కరకరలాడే ఆ గింజలు అందరికీ నచ్చుతాయి. ఈ మధ్య ఈ పండ్లలో కూడా రకాలు వచ్చాయి. లోపల గుజ్జు కూడా గులాబీ రంగులోనే ఉండేలా మార్పులు చేశారు. డ్రాగన్ పండ్లలో విటమిన్ సి, ఇ పెద్ద మొత్తంలో ఉంటాయి. అలాగే ఐరన్, మెగ్నీషియం కూడా ఎక్కువే. అందువల్ల ఈ పండ్లు ఎంత తింటే అంత చురుకుగా మారతారు. చాలా శక్తి వస్తుంది. సంపూర్ణ ఆరోగ్యానికి ఈ పండ్లు ఎంతో మంచివి. డ్రాగన్ ఫ్రూట్స్‌లో అరిగిపోయే ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. గుండెకు కూడా ఈ పండ్లు మంచివే. బాడీ మెటబాలిజంకి ఈ పండ్లు బాగా ఉపయోగపడతాయి. డ్రాగన్ పండ్లలో ప్రీబయోటిక్స్ ఉంటాయి. ఇవి పొట్ట, పేగులు, అన్నవాహికను బాగుచేస్తాయి. క్లీన్ చేస్తాయి. డ్రాగన్ పండ్లలో బెటాలైన్, కెరొటెనాయిడ్స్ ఉంటాయి. ఇవి మనకు కాన్సర్ రాకుండా అడ్డుకుంటాయి. ఒక్కో పండు 400 గ్రాముల బరువు ఉంటుంది. ఇవి కొద్దిగా పుల్లగా, కొద్దిగా తీపిగా ఉంటాయి. మరీ ఎక్కువ తీపిదనం ఉండవు. ఒక్క మాటలో చెప్పాలంటే తాటి ముంజల రుచి లాగే ఉంటుంది. వీటి బదులు తాటి ముంజలే తింటే సరిపోతుంది అని కూడా అనిపించవచ్చు. వేటి ఆరోగ్య ప్రయోజనాలు వాటికి ఉంటాయి. సీజన్‌లో వచ్చే ఫ్రూట్స్‌ని కూడా రుచి చూడాలంటున్నారు ఆరోగ్య నిపుణులు. ❑

పిల్లలకు ఆర్థిక పాఠాలు

పిల్లలు అడిగింది కొనిపెడతాం. కాస్త పెద్దయ్యేకొద్దీ పాకెట్‌మనీ ఇస్తాం. వాళ్లకు డబ్బు వ్యవహారాలు అలవాటు చేస్తాం. అన్నీ మంచివే. కాన వాళ్లకు డబ్బు విలువ తెలిచేస్తున్నామా అనే కోణంలో ఆలోచించాలి. రకరకాల కారణాలతో ఆర్థికావాగాహన లోపంతో పిల్లలు తల్లిదండ్రుల్ని బాధపెట్టడం ఈ రోజుల్లో చాలా ఇళ్లలో కనిపిస్తోంది. చాలామంది తల్లిదండ్రులు తలకు మించిన భారమైనా సరే పిల్లలు అడిగిందల్లా చేస్తారు. కానీ పిల్లలేమో తమకా స్థోమత ఉందనుకుంటారు. అదే సమస్యలు తెచ్చిపెడుడుతోంది. డబ్బు వ్యవహారం పిల్లలకు ఎందుకు అని తల్లిదండ్రులు ఆనుకోవడమే దీనికి మూల కారణం. నిజానికి వారికి ఆర్థిక వ్యవహారాల గురించి తప్పక తెలియాలి. తల్లిదండ్రుల పరిస్థితి, కుటుంబం, పిల్లల కోసం పడుతున్న కష్టం గురించి తెలియడం అవసరం. పొదుపుపైనా అవగాహన పెంచాలి. ఎక్కడ ఆదా చేయాలి. వృధా ఎక్కడ అవుతుంది. వంటివి వివరించాలి. అప్పుడే వారు భవిష్యత్తులో పొదుపుపై దృష్టిపెడతారు. లేదంటే పిల్లలు చాలా ససమ్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. అందుకే తల్లిదండ్రులు ఆ విషయంలో పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తూ పిల్లలకి మార్గనిర్దేశకులుగా ఉండాలి. అంతకన్నా ముందు వారి వద్ద ఎలా ఉండకూడదో కూడా తెలిసుండాలి. పిల్లల వద్ద ఆర్థిక వ్యవహారాలు దాచి పెట్టకూడదు. పొదుపు గురించి చెప్పకపోయినా ఫర్వాలేదు కానీ అప్పులు గురించి తెలియజేయాలి. వారి చేత ఇంటిపనులు చేయిస్తున్నప్పుడు చిన్న చిన్న లంచాలు ఇవ్వడం సరికాదు. ఇలా చేయడం వల్ల వయసు పెరిగే కొద్దీ వారు ప్రతి పనికీ డబ్బు కావాలని అడగడం మొదలుపెడతారు. బాధ్యతల్ని విస్మరిస్తారు. ప్రతిపని చేయడానికి డబ్బు ఆశిస్తారు. దాంతోపాటు కొందరు తల్లిదండ్రులు పిల్లలు అడగకముందే అన్నీ కొనివ్వాలని ఆశపడుతుంటారు. ఇది సరైన పద్ధతి కాదు. పాకెట్‌మనీ అవసరం లేకపోయాని ఇవ్వడం లెక్కలు అడగకపోవడం పెద్ద పొరపాటు. పిల్లల ముందు డబ్బుల విషయంలో పెద్దలు గొడవపడకూడదు. దుబారా ఖర్చులు చేయడం, నచ్చాయి కదాని అవసరంలేని వాటిని కొనివ్వడం తగదు. స్థోమతకు మించి విలాసాలూ కల్పించకూడదు. అలానే అతి జాగ్రత్తతో వారికి తెలియకుండానే పెరుగుతారు. చాలామంది తల్లిదండ్రులు పిల్లలకు సమయం కేటాయించలేకపోతున్నామనే అపరాధ భావనతో వారికి ఏదో ఒకటి కొనిచ్చేస్తుంటారు. ఇది కరెక్టుకాదు. పిల్లలు అమ్మానాన్నలు మాతో గడపం లేదని బాధపడకుండా వారి నుంచి ఏం పొందాలా అని మాత్రమే ఆలోచిస్తుంటారు. అందుకే సాధ్యమైనంత వరకు పిల్లలకు సమయం కేటాయించాలి. వీలుకాని పక్షంలో వారికి ఆ విషయం సూటిగా చెప్పాలి. ❑



18వ పాశురం

ఉన్దు మదకళిత్తన్ ఓడాద తోళ్ వలియన్
నన్దగోపాలన్ మరుమగళే! నప్పిన్నాయ్!
కన్దమ్ కమళుమ్ కుళలీ! కడైతిఱవాయ్,
వన్దు ఎంగుమ్ కోళి యళైత్తనకాణ్, మాదవి
ప్పన్దల్ మేల్ పల్‌కాల్ కుయిలి నంగళ్
కూవినకాణ్,
పన్దార్‌విరలి! ఉన్‌మైత్తునన్
పేర్ పాడ,
శెన్దామరైక్కైయాల్ శీరార్ వళైయొలిప్ప
వన్దుతిఱవాయ్ మకిళ్ న్దేలో రెమ్బావాయ్



భావం: ఏనుగులతో పోరాడే శక్తిగలిగిన, చాలా ఏనుగులు కలవాడైన, యుద్ధములో శత్రువులను చూచి వెనుకంజవేయని, భుజబలము గలిగిన నందగోపాలుడి కోడ లైన, నీలాదేవిని తలుపు తెరువమటున్నారు. కోడికూతలు వినవస్తున్నాయి. మాధవీలత ప్రాకిన పందిరి మీద, గుంపులు గుంపులుగ చేరి కోకిలలు కూస్తున్నాయి. సుగంధము వెదజల్లుతున్న కేశపాశములుగల, బంతిని చేతపట్టుకొన్న, ఎఱ్రతామరను పోలిన బంగారు గాజుల శబ్దముతో ఓనీలా! సంతోషముతో నడిచివచ్చి తలుపుతీయవమ్మా! మేము నీ బావను కీర్తించుటకు వచ్చినాము అని వెలుపలి గోపికలు నీలాదేవిని కోరుతున్నారు.

ఫలం: లక్ష్మీ కటాక్షం

తిరుప్పావై

ముగ్గులు పంపండి..

నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా ముగ్గులు వేసేందుకు **చెలి** పాఠకుల నుంచి ఆహ్వానం పలుకుతున్నది. చక్కని ముగ్గులను పంపండి. ఇందుకు - మీ పాస్‌ఫొటో జతచేయాలి. - ఎ 4 సైజు పేపర్‌లో ముగ్గు వేయాలి. ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు వివరాలు స్పష్టంగా రాయాలి. - మీ పేరు, పూర్తి చిరునామా స్పష్టంగా ఉండాలి. - మీరే స్వయంగా ముగ్గు వేసినట్లుగా లేఖ పంపాలి. **మా చిరునామా : ఎడిటర్, చెలి రంగుల హారివిల్లు, వార్త జాతీయ దినపత్రిక, డోర్‌నెం: 396, లోయర్ ట్యాంక్ బండ్, హైదరాబాద్ - 500080.**
cheli@vaartha.com

సైకోథెరపి చేయించడం మేలు


వ్యధ

మా అక్క శాడిస్టు భర్తతో వేగలేక రోగిష్టి అయ్యింది. దిగులు నీరసం, నిస్సత్తువ, డిప్రెషన్‌కు గురై మంచం పట్టింది. డాక్టర్లు మందులు ఇస్తున్నా, సెలైన్ పెడుతున్నా కోలుకోలేకపోతున్నది. యవ్వనంలో సినీనటిలా ఉన్న ఆమె ఇప్పుడు బక్కచిక్కి జీవచ్ఛవంలా మారింది. డాక్టర్లు ఆమెకు సైకోథెరపి, కౌన్సిలింగ్ చేయించమని సలహా ఇచ్చారు. భర్త విపరీత ప్రవర్తన వల్ల భార్య మరీ ఇంతలా కృంగిపోతుందా! అని ఆశ్చర్యంగా ఉంది. మా అక్క కథనం చదివి చక్కని సలహా ఇస్తారని ఆశిస్తున్నాను. ఆమె వయస్సు 45 యేళ్లు. పిజి చేసి, ఓ ప్రభుత్వ సంస్థలో చిరు ఉద్యోగిగా ఉంది. మా బావ కూడా బాగా చదువుకుని స్వంత వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఇద్దరు పిల్లలు చదువులు పూర్తయి ప్రైవేటు ఉద్యోగాలు చేసుకుంటున్నారు. వారి కుటుంబం ఆర్థికంగా, సామాజికరంగా బాగుంది. మా బావ కూడ చాలా మంచివాడు. చుట్టుపక్కల వారి గౌరవ మర్యాదలు పొందుతున్నాడు. అయితే మా అక్కమాత్రం అతన్ని భరించలేనంటున్నది. ఆయన ఇంటి వచ్చే ముందు తాగి వస్తాడని, మితిమీరిన ప్రేమ, అనురాగంతో వేధిస్తాడని అంటున్నది. బయటివారితో చక్కని స్నేహసంబంధాలు నిర్వహించే వ్యక్తి భార్యను ఎందుకు వేధిస్తున్నాడో అర్థం కాలేదంటున్నది. ఒక్కోరోజు రాత్రంతా నిద్రపోనివ్వకుండా పనికిరాని కబుర్లు చెప్పడం, మితిమీరిన ప్రేమ ప్రదర్శించడం చేస్తుంటాడని చెప్పింది. తాగని రోజు మాత్రం, భోజనం చేసి, కొద్దిసేపు టివి చూసి హాయిగా నిద్రపోతారట. తాగిన సమయంలో అపరిచితునిలా మారిపోతాడని తెలిపింది. ఇది బయటకు చెప్పుకోలేక తనలో తనే కుమిలిపోతున్నది. పదిరోజుల క్రితం స్కూటర్ పై వస్తూ కళ్లు తిరిగి పడిపోయింది. ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించాము. మూడురోజుల ఆసుపత్రిలోనే ఉంచి రక్తపరీక్షలు, ఎక్స్‌రేలు, స్కానింగులు తీసి పరీక్షించారు. శరీరంలో ఎలాంటి లోపాటు లేవని ఇది మానసిక సమస్యని తేల్చారు. మనసులో లోపముంటే శరీరంలో బాధలు, నొప్పులు వస్తాయా? కళ్లు తిరగడం, తలనొప్పి, మెడ, భుజాల నొప్పి, గుండెదడ, ఆకలిమందగించడం లాంటి సమస్యలు కనిపిస్తాయా? అన్న అనుమానం వస్తోంది. డాక్టర్లు సరిగా పరీక్షలు చేశారా? లేదా? అన్న సంశయం కలుగుతున్నది. ఈ నేపథ్యంలో మా అక్కను మామూలు మనిషిగా చేయడానికి తగిన మార్గం చెప్పండి.

- కిరణ్మయి, ఖమ్మం



అమ్మా, మీ అక్క మీ బావ ప్రవర్తనల వల్ల విరక్తి, విసుగు, భయం, ఆందోళనకు గురవుతున్నది. దీనివల్ల మానసిక ఒత్తిడి, కృంగుబాటు ఆవహించాయి. దీంతో ఆమెలో నీరసం, నిస్సత్తువ, ఇతర శారీరక సమస్యలు తలెత్తాయి. ఇలాంటి నొప్పులు, బాధలను సైకో సొమాటిక్ రుగ్మతలు అంటారు. అంటే మనోజనితమైన శారీరక సమస్యలు లేదా రుగ్మతలని అర్థం. భర్తల విపరీత ధోరణి, మితిమీరిన ప్రేమ లాంటి వాటి వల్ల ప్రతి భార్య మీ అక్కలా కృంగిపోతుందని చెప్పలేము. వ్యక్తిత్వం, దృక్పథం, స్వీకరించే తీరును బట్టి ఉంటుంది. మీ అక్క సున్నితమనస్కురాలై ఉంటుంది. పైగా కొంత సాంప్రదాయాలు, సెంటిమెంట్లు పాటించే అలవాటు ఉంటుందని భావిస్తున్నాను. ఇలాంటి వారు భర్తతో నిర్మోహమాటంగా తన భావాలు చెప్పలేరు. ఒకవేళ చెప్పగలిగినా ఖచ్చితంగా వ్యవహరిస్తూ నియంత్రించలేరు. ఎదుటి వ్యక్తిని మార్చలేక తమ నుదుటి రాతను నిందించుకుంటూ కుమిలిపోతుంటారు. ఇలాంటి వారు త్వరగా ఒత్తిడి,కృంగుబాటుకు గురవుతుంటారు. వీరిని సైకోథెరపీ, కౌన్సిలింగ్ ద్వారా మానసిక శక్తిమంతులుగా మార్చవచ్చు. తట్టుకునే శక్తి, సామర్థ్యాలు పెంచవచ్చు. మందుకంటే మానసిక చికిత్సే మంచి ఫలితాలు ఇస్తుంది. ఇక మీ బావ అన్ని విధాలా మంచివారే అనడంలో అతిశయం లేదు. అయితే తాగినప్పుడు ఆయనలో శాడిజం, అతి ప్రేమ తలెత్తుతుంటాయి.
ఈ లక్షణాలున్నవారు ఎదుటి వారు బాధపడుతున్నా పట్టించుకోకుండా తమ ఆనందానికి ప్రాధ్యాత ఇస్తారు. కాబట్టి ఆయనను డి అడిక్షన్ కేంద్రంలో చేర్పించి తాగుడు మాన్పించండి. భార్య ఎంత దృఢంగా ఉన్నప్పటికీ శాడిస్టు భర్తతో వేగడం కష్టమే. ఇద్దరికి ఫ్యామిలీ కౌన్సిలింగ్ చేయించి, విడివిడిగా చికిత్సలు అందిస్తే అన్నీ సర్దుకుంటాయి. కాబట్టి డాక్టర్లు చెప్పినట్లు సైకోథెరపీ చేయించండి. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకరరెడ్డి, సైకాలజిస్టు

ఆందోళన తగ్గించుకునేందుకు

శారీరక ఫిట్‌నెస్‌తో పాటు మానసిక ఫిట్‌నెస్ ఎంతో ముఖ్యం. ట్రెడ్‌మిల్ మీద వ్యాయామాలు, జిమ్‌లో వర్కవుట్లే కాకుండా ఆంగ్రోబిక్స్ అనే కొత్త రకం కసరత్తులు చేస్తే మానసికంగానూ ఫిట్‌గా ఉంటారు. ఆంగ్రోబిక్స్ అంటే కోపాన్ని, ఉద్రేకాన్ని తగ్గించుకోవడానికి చేసే ఎయిరోబిక్స్. రెసిస్టంట్ బ్యాండ్స్ చేతికి తగిలించుకున్న ఈ బ్యాండ్‌ను స్ట్రెచ్‌ను చేయడం ద్వారా ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఆంగ్రోబిక్స్‌లో భాగంగా బాక్సింగ్ కూడా చేస్తారు. బాక్సింగ్ ప్యాడ్స్ మీద పంచ్‌లు విసరడం ద్వారా ఒత్తిడి పెంచే ఆలోచనల్ని, బాధను, కోపాన్ని తరిమేయవచ్చు. వెయిట్ లిఫ్టింగ్ బరువులు ఎత్తడం వల్ల కండలు తిరిగిన దేహంతో పాటు మానసిక ఆహ్లాదం కూడా లభిస్తుంది. టెస్టోస్టిరాన్ హార్మోన్ విడుదల పెరుగుతుంది. రోజుకు 20 నిమిషాలు బరువులు ఎత్తడం వల్ల ఉద్రేకం తగ్గి, మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మెడిసినల్ బాల్ స్లామ్స్ రబ్బర్ మెడిసిన్ బాల్స్‌తో కూడా కోపాన్ని అదుపులో పెట్టుకోవచ్చు. గోడకు కొంచెం దూరంగా నిలబడి బంతిని విసిరాలి. ఆ బంతిని క్యాచ్ పట్టాలి. ఇలా కొద్దిసేపు చేయాలి. డాన్స్ పాటలు వింటూ వ్యాయా మాలు చేస్తే, మరింత ఉత్సాహంగా ఉంటారు. డాన్స్‌తో ఉల్లాసం కలుగు తుంది. మనసుకు నచ్చిన పాటలు, వింటూ, కాలు కదిపితే శరీరం, మనసు రెండూ ఫిట్ అవుతాయి. ❑




ముత్యాల ముగ్గు





18 చుక్కలు
6 వరుసలు
6 సరి చుక్క


కాసర సింధు
జంగారెడ్డిగూడెం





సి.రాజ్యలక్ష్మి
హైదరాబాద్


15 చుక్కలు
1 చుక్క వచ్చే వరకు
సరి చుక్కలు





20 చుక్కలు
10 వరుసలు
10 వరకు
సరిచుక్కలు

బి.విజయలక్ష్మి
బుధవారంపేట





మండ
లావణ్య

21 చుక్క
11 వచ్చే
వరకు
మధ్య చుక్క



న్యూఇయర్ పోస్టర్ : 'ఎంత మంచివాడవురా'

'విశ్వక్' ఫస్ట్‌లుక్ విడుదల




అజయ్ కథుర్వర్, డింపుల్ హీరోహీరోయిడ్లుగా గోల్డెన్ డక్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వేణు ముక్కుల దర్శకత్వంలో తాటికొండ ఆనందం బాలక్రిషన్ నిర్మిస్తున్న చిత్రం 'విశ్వక్'.. నూతన సంవత్సరం సందర్భంగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఒక డిఫరెంట్ మూవీ అనే ఆసక్తిని కల్గిసోత ంది.. ప్రపంచ వాణిజ్యాన్ని శాసించే స్టార్టప్ కంపెనీల కథాంశంతో విశ్వక్ తెరకెక్కిస్తున్నారు. ఇండియాలో ప్రారంభమైన కొన్నిస్టార్టప్ కంపెనీలు, వాటిని స్థాపించిన యువత ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎలా ఉంటుందనే అంశాన్ని కూడ ఈసినిమాలో చూపించబోతున్నారు. సినిమా షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ సినిమా టీజర్‌ను త్వరలోనే విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నారు.



న్యూ ఫొటోషూట్: అనన్యాపాండే

సంగీత దర్శకుడిగా పరిచయమై తర్వాత నటుడిగా, దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఆర్పీ పట్నాయక్.. తన సంగీతంతో ఎన్నో సినిమాల సక్సెస్‌లో కీరోల్‌ప్లే చేసిన ఆర్పీ దర్శకుడిగా మాత్రం రెగ్యులర్ జానర్‌కు భిన్నంగా డిఫరెంట్ ఫార్మాట్‌ను ఎంచుకు న్నారు.. తాజాగా మరో ఆసక్తికరమైన సినిమాతో రాబోతున్నారు. ఆలిషా పేరుతో హారర్ థ్రిల్లర్‌గా ఓ సినిమాను తెరకెక్కిస్తున్నారు.. కొత్త ఏడాది సందర్భంగా సినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఐఎస్ఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డాక్టర్ సోనాల్ నిర్మిస్తున్న ఈసినిమాకు రచనతో, దర్శకత్వంతోపాటు సంగీత దర్శకత్వం బాధ్యతలు కూడ ఆర్పీనే చూస్తున్నారు. ఈసినిమాలో ఐశ్వర్య సాల్వి, వేదాంత్ సలూజా, రిచా కత్రా, అక్షయ్ బక్చు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ ప్రారంభమైన ఈచిత్రం షూటింగ్ అంతా విదేశాల్లోనే జరుగుతోంది..

ఆర్పీ వినూత్న ప్రయోగం




రవిబాబు 'క్రష్'

అల్లరి, నచ్చావులే వంటి కామెడీ చిత్రాలతోపాటు అనసూయ, అమరావతి, అవును, అవును2 వంటి హారర్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించి తనకంటూ గుర్తింపు సంపాదించుకున్న దర్శక, నిర్మాత మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు..



ఫ్లయింగ్ ఫ్రాగ్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రవిబాబు దర్శక, నిర్మాణంలో రూపొందుతున్న క్రష్.. న్యూఇయర్ సందర్భంగా ఈసినిమా టైటిల్ లుక్‌ను యూనిట్ విడుదల చేసింది.. జనవరి 24 నుండి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.. సినిమాను వేసవిలో విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నారు.



ఫస్ట్‌లుక్: రవితేజ, శ్రుతిహాసన్.,గోపీచంద్ మలినేని, ఠాగూర్ మధు కాంబినేషన్‌లో 'క్రాక్' చిత్రం

అధర్వ హీరోగా 'బూమరాంగ్'




తమిళంలో ప్రతిభావంతమైన యువ కథనాయకుల్లో అధ్వర్య మురళి ఒకరు. అనువాద చిత్రం 'అంజలి సిబిఐ' తో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. నయనతారకు తమ్ముడిగా, ప్రారంభ సన్నివేశాల్లో లవర్‌బాయ్‌గా, పతాక సన్నివేశాలు వచ్చేసరికి యాక్షన్ హీరోగా రెండు వేరియేషన్స్ ఉన్న క్యారెక్టర్‌లో ప్రేక్షకులను ఆకుట్టుకున్నాడు.. అధర్వ ప్రస్తుతం బూమరాంగ్‌తోప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు.. ఈచ్త్రిరంలో మేఘా ఆకాష్, ఇందూజ రవిచంద్రన్ హీరోయిన్లు.. కణ్ణన్ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని శ్రీమతి జగన్మోహిని సమర్పణలో విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మాత సిహెచ్ సతీష్‌కుమార్ తెలుగులో విడుదల చేస్తున్నారు. జనవరి 3న సినిమాను విడుదల చేస్తున్నారు.. రీసెంట్‌గా ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ విడుదల చేశారు..



అనంతరం ఆయన మాట్లాడుతూ, అధర్వ తనకు చాలా ఇష్టమైన హీరో అన్నారు. ట్రైలర్ చూశానని, అద్భుతంగా ఉందన్నారు. సోషల్ మెసేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సౌత్‌యూత్ మూవీ అన్నారు.. యూత్ తలచుకుంటే వ్యవస్థలో ఎలాంటి మార్పు తేవచ్చుననే విషయాన్ని ఈసినిమాలో బాగా ప్రెజెంట్ చేశాడన్నారు.. తమిళంలో విడుదలై ఘన విజయం సాధించిన ఈసినిమా తెలుగులో మరింత హిట్ కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.. కార్యక్రమంలోనిర్మాత సిహెచ్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ, జనవరి 3న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు.

'అశ్వద్ధామ' న్యూఇయర్ పోస్టర్



న్యూఇయర్ వేడుకల్లో సెలబ్రిటీలు









సెన్సార్ ప్రశంసలు

అమరావతి రాజధానిలో వైకుంఠపురం అనే అందమైన గ్రామంలో నిర్మించిన చిత్రం అన్నపూర్ణమ్మ గారి మనవడు.. ఈనెల 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.. ఈచిత్రం విశేషాలను దర్శక, నిర్మాతలు వివరించారు.. ఏడాది ప్రారంభంలో ఒక మంచి చిత్రాన్ని ప్రేక్షకులకుఅం దించటం ఆనందంగా ఉందన్నారు. ఒక మంచి కథతో పాటు, మంచి కథనంతో సాగే ఈకథలో ఎన్నో పాత్రలు ప్రవహిస్తుంటాయన్నారు. గ్రామంలో ఉండే ప్రతి గడపలో అందరూ పిన్నిబాబాయ్, అన్నా, తమ్ముడు, అక్కా చెల్లెలు అంటూ ఆప్యాయంగా పిలుచుకున్న సాంప్ర దాయాన్ని కళ్లకు కట్టినట్టు చూపించారు. మా దర్శకులు నర్రా శివ నాగేశ్వరరావు ఆప్యాయత అనురాగాలతో గుండెల్లి పిండేసే సన్నివేశాలు, కడుపుబ్బా నవ్వించే హాస్యం, యూత్‌ను అలరించే అమృత , ప్రణయ్‌ల ప్రేమకథలో వాస్తవాలతో అన్నపూర్ణమ్మ గారి మనవడుఅందరినీ అలరిస్తాడని అన్నారు.. అన్నపూర్ణమ్మగారి మనవడు చిత్రాన్ని ప్రశంసించి దర్శకుడిగా పదికాలాలపాటు గుర్తుండిపోయే ఒక మంచి చిత్రంగా ఉంటుందన్నారు..సెన్సార్ సభ్యుల అభినందనలు కూడ అందుకున్నామన్నారు.. సీనియర్ నటి అన్నపూర్ణమ్మ, మాస్టర్ రవితేజ నటన ఈచిత్రానికి హైలెట్‌గా ఉంటుందన్నారు. అర్చన, బాలదిత్యలు హీరో హీరోయిన్లుగా నటించారని, సీనియర్ నటి జమున ఒక కీలకపాత్రలో నటించటం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 30న ప్రపంచవ్యాప్తంగా ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నామని ఎంఎన్‌ఆర్ చౌదరి తెలిపారు.



ఆస్తులన్నీ అప్పులకే జమ

మాల్యా కేసులో కోర్టు ఆదేశం



ముంబయి, జనవరి 1: ఆర్థిక నేరాల విచారణ ప్రత్యేక కోర్టు విజయ్‌మాల్యాకు సంబంధించిన ఆస్తులను ఆయన రుణం రూపంలో జమ చేసుకోవచ్చని ఆదేశించింది. 15 బ్యాంకులు భారతీయ స్టేట్‌బ్యాంకు ఆధ్వర్యంలో విజయ్‌మాల్యా నుంచి రావాల్సిన తొమ్మిది వేల కోట్ల బకాయిలను రాబట్టేందుకు న్యాయస్థానాల్లో పోరాడుతున్న సంగతి తెలిసిందే. ముందు ఈ నేరాల కేసులు విచారించేందుకు ఏర్పా టయిన ప్రత్యేకోర్టు యుబి షేర్లు ఇప్పటికే మనీలాండరింగ్ నిరోధక చట్టం కేసుల కోర్టు జప్తుచేసింది. 2016 లోనే వీటిని జప్తు చేయడంతోపాటు విజయ్‌మాల్యాను ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుగా ప్రకటించింది. అలాగే కోర్టు మాల్యాకు చెందిన చరాస్తులను కూడా జప్తుచేసింది. ఒకవ్యక్తి ఉద్దేశ్యపూర్వక ఎగవేత దారుగా ఉన్న పక్షంలో ఆయన వ్యక్తిగత ఆస్తులు, స్థిరచరాస్తులను జప్తుచేసే అధికారాలు ఉపయోగించి విజయ్‌మాల్యా ఆస్తులను రుణ రికవరీకి జమచేసుకోవచ్చని వెల్లడించింది. బ్యాంకుల కూటమి ఇంతకుముందు ప్రత్యేకకోర్టులో పిటిషన్ దాఖలుచేసి మాల్యా చరాస్తులను రుణాల చెల్లింపులకు వినియోగించుకోవచ్చని ఆదేశించింది. కూటమి తరపున సీనియర్ కౌన్సెల్ రాజీవ్‌పాటిల్ హాజరయ్యారు. మంగళవారం ప్రత్యేకోర్టు చరాస్తులపై ఉన్న జప్తును ఎత్తివేసిందని దీనితో రుణాలకు జమచేసుకునేందుకు అవకాశం కలిగిందని అన్నారు. అయితే కోర్టు ఈనెల 18వ తేదీవరకూ స్టే ఉత్తర్వులను మాత్రం కొనసాగించింది. ఎందుకంటే ప్రత్యేకకోర్టు ఉత్తర్వులపై బాంబే హైకోర్టుకు అప్పీలు చేసుకునే అవకాశం కల్పించింది. మాల్యాతరపున సీనియర్‌కౌన్సెల్ అమిత్‌దేశాయి హాజరవు తున్నారు. యుబిషేర్లపై ఉన్న జప్తు ఉత్తర్వులను కోర్టు ఎత్తివేసింది. అయితే కోర్టు ఎస్‌బిఐకి ఈ ఆస్తులను అప్పగించిందా లేక బ్యాంకర్ల కూటమిగా అన్నద ఇస్పష్టత రావాల్సి ఉందని దేశాయి వెల్లడించారు. మనీలాండరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు ఎదుర్కొంటున్న మాల్యా 2016 మార్చిలోనే దేశం వీడి లండన్‌కు వెళ్లిపోయారు. బ్యాంకర్లు తన దరఖాస్తులో మాల్యా ఆస్తులు ఆరువేల కోట్ల విలువైన వాటిని క్లెయిం చేసుకునేందుకు దరఖాస్తులు చేసారు.

లక్షకోట్లు దాటిన జిఎస్‌టి డిసెంబరు వసూళ్లు!

న్యూఢిల్లీ, జనవరి 1: జిఎస్‌టి రాబడులు డిసెంబరు నెలలో లక్షకోట్లు అధిగమించాయి. 1.03 లక్షలకోట్లు రాబట్టినట్లు ప్రభుత్వం ప్రకటించింది. వార్షికపద్ధతిలో చూస్తే తొమ్మిదిశాతం పెరిగినట్లు ఆర్థికశాఖ ప్రకటించింది. డిసెంబరు వసూళ్లలో సిజిఎస్‌టి 19,962కోట్లు, ఎస్‌జిఎస్‌టి 26,972 కోట్లు, ఐజిఎస్‌టి 48,099కోట్లు ఉన్నాయి. గత నవంబరు డిసెంబరు రాబడులు మాత్రం ఈ ఏడాదితో పోలిస్తే నిలకడగా ఉన్నాయి. నవంబరు 2019లో జిఎస్టీ వసూళ్లు 1,03,492కోట్లుగా ఉన్నాయి. డిసెంబరు 2018లో జిఎస్టీ వసూళ్లు 94,726 కోట్లుగా ఉన్నట్లు అంచనా. జిఎస్‌టి రాబడులపరంగాచూస్తే డిసెంబరులో దేశీయ లావాదేవీలు 16శాతం వృద్ధితో కనిపించాయి. ఐజిఎస్‌టి దిగుమతులపరంగాపెరిగింది. మొత్తం రాబడులు డిసెంబరులో తొమ్మిదిశాతంగా పెరిగాయి. డిసెంబరులో దిగుమతుల కారణంగా 21,295 కోట్లు వసూలయింది. ఐజిఎస్‌టిలో ఈ మొత్తం కలిసే ఉంది. ఇక సెస్ 8331 కోట్లు, దిగుమతుల నుంచి 847 కోట్లు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు నెలవారీ పరిష్కారం జరిగిన తర్వాత డిసెంబరులో 2019లో 41,776 కోట్లు సిజిఎస్‌టి, 42158 కోట్లు ఎస్‌జిఎస్‌టిగా రాబడులు వచ్చాయి. ఈనెలలో



ఐజిఎస్‌టి దిగుమతి ఉత్పత్తులపై ప్రతికూలంగా ఉంది. పదిశాతం క్షీణించింది. అయితే గతనెలలో 13శాతం క్షీణతకంటే కొంతతగ్గింది. అదే అక్టోబరులో 20శాతం తగ్గింది. అప్పటి నుంచి చూస్తే కొంత మెరుగుపడింది. ఇక నవంబరు నెలనుంచి 31 డిసెంబరు వరకూ మొత్తం జిఎస్‌టిఆర్3బి రిటర్నులు దాఖలు చేసినవి 81.21 లక్షలుగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది.

వచ్చేవారమే ఇన్ఫోసిస్ ఫలితాలు!

ముంబై, జనవరి 1: దేశీయ రెండవ దిగ్గజ సాఫ్ట్‌వేర్ సర్వీసుల సంస్థ ఇన్ఫోసిస్ మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాలను వచ్చేవారం ప్రకటించనున్నట్లు తెలిపింది. జనవరి 9,10తేదీల్లో తమ రిజిస్టర్ కార్యాలయంలో డైరెక్టర్ల బోర్డు సమావేశం జరుగుతుందని వెల్లడించింది. ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్స్ ప్రకారం ఆడిట్ చేయబడిన కన్సాలిడేటెడ్ ఫైనాన్సియల్ ఫలితాలను ప్రకటించనున్నట్లు పేర్కొంది. తమ అనుబంధ సంస్థలకు సంబంధించి డిసెంబరు 31తో ముగిసిన 9 నెలల ఐఎఫ్ఆర్‌ఎస్‌ను కూడా వెల్లడించనుంది. జనవరి 10న ఈ ఆర్థిక ఫలితాలు వెల్లడికానున్నాయి. బిజినెస్ ఔట్‌లుక్, ఆర్థిక ఫలితాలపై చర్చించేందుకు అదే రోజు ఇన్వెస్టర్ కాల్స్ నిర్వహిస్తామని ఇన్ఫోసిస్ తెలిపింది. వచ్చే వారం ఆర్థిక ఫలితాలను ప్రకటించనున్నట్లు ఇన్ఫోసిస్ ప్రకటించడంతో ఈ సంస్థ షేరు ఇంట్రాడేలో ఒకశాతంపైగా పెరిగింది. ప్రస్తుతం 0.37శాతం పెరిగి రూ.734.45వద్ద ట్రేడవుతోంది. మొత్తం మార్కెట్ విలువ రూ.3,12,613.30 కోట్లకు చేరింది. 2020 గైడెన్స్‌లో మార్పులు, డిజిటల్ బిజినెస్ గ్రోత్, ఒప్పంద వివరాలు వంటి ముఖ్యమైన విషయాలు జాగ్రత్తగా గమనించాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. సెప్టెంబరు 30తో ముగిసిన రెండో త్రైమాసికంలో కంపెనీ 2.8బిలియన్ డాలర్ల ఒప్పందాలపై సంతకాలు



చేసింది. అంతకు ముందు త్రైమాసికంతో పోలిస్తే రెండవ త్రైమాసికం మొత్తం ఆదాయం 3.3 శాతం పుంజుకుంది. 2020 రెవిన్యూ గైడెన్స్‌ను పెంచింది. స్థిరమైన కరెన్సీలో వృద్ధిని 9-10 శాతానికి సవరించింది. అయితే ఆపరేటింగ్ మార్జిన్ గైడెన్స్ శ్రేణిని 21-23శాతంగాకొనసాగించింది.

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	458	Hyderabad
నెక్ రేట్లు (2 - 1 - 2020)		NECC RATES
(రిటైల్ ధర రూ.5.60		(Retail Price Rs.5.60)
విజయవాడ	468	Vijayawada
గోదావరి	468	Godavari
విశాఖపట్నం	475	Visakha
వరంగల్	461	Warangal
చిత్తూరు	478	Chittoor
చెన్నై	473	Chennai
ముంబయి	498	Mumbai
న్యూఢిల్లీ	485	New Delhi
కోల్‌కతా	495	Kolkata
బెంగళూరు	463	Bangalore
నమక్కల్	431	Namakkal

క్షీణించిన కీలకరంగాల ఉత్పత్తి!

న్యూఢిల్లీ, జనవరి 1: భారత్‌లో ఎనిమిది ప్రధాన పరిశ్రమలు నవంబరు నెలలోనూ ఉత్పత్తి తగ్గుదలను రిపోర్ట్ చేశాయి. ఇది వరుసగా నాలుగో నెల కావడం విశేషం. ముడి చమురు, బొగ్గు ఉత్పత్తి, సహజవాయువు తదితర రంగాలు 40.27శాతం ఉంటాయి. ఈ ఎనిమిది రంగాల్లో ఉత్పత్తి తగ్గుదల 1.5శాతం ఉన్నట్లు ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ ఇండెక్స్ (ఐఐపి) రిపోర్ట్ చెబుతోంది. 8 కోర్ పరిశ్రమల సంయుక్త సూచి నవంబరు నెలలో 126.3గా ఉంది. 2018తో పోలిస్తే ఇది 1.5శాతం తగ్గుదలను నమోదు చేసింది. 2019-20 ఆర్థిక సంవత్సరం తొలి అర్థ సంవత్సరంలో అంతకుముందు ఏడాదితో పోలిస్తే స్థిరంగా ఉందని ప్రభుత్వం తెలిపింది. బొగ్గు ఉత్పత్తి 2018 నవంబరు నెలతో పోలిస్తే 2019 నవంబరు నెలలో 2.5శాతం మేర తగ్గింది. 2019-20లో ఏప్రిల్ నుంచి నవంబరు మధ్య దీని క్యుములేటివ్ సూచి అంతకుముందు ఏడాదితో పోలిస్తే 5.3శాతం తగ్గింది. క్రూడాయిల్ ఉత్పత్తి 2018 నవంబరు నెలతో పోలిస్తే 2019 నవంబరు నెలలో 6శాతం తగ్గింది. 2019-20లో ఏప్రిల్ నుంచి నవంబరు మధ్య దీని క్యుములేటివ్ సూచి అంతకుముందు ఏడాదితో పోలిస్తే 5.9శాతం తగ్గింది. నేచరల్ గ్యాస్ ఉత్పత్తి 2018 నవంబరు నెలతో పోలిస్తే 2019 నవంబరు నెలలో 6.4శాతం తగ్గింది.



2019-20లో ఏప్రిల్ నుంచి నవంబరు మధ్య దీని క్యుములేటివ్ ఇండెక్స్ అంతకుముందు ఏడాదితో పోలిస్తే 3.1శాతం తగ్గింది. అదేవిధంగా పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తులు కూడా 2018తో పోలిస్తే 2019లో 3.1శాతం తగ్గింది. 2019-20 ఏప్రిల్ నుంచి నవంబరు మధ్య దీని క్యుములేటివ్ సూచి అంతకుముందు ఏడాదితో పోలిస్తే 1.1శాతం తగ్గింది. ఫెర్టిలైజర్ ఉత్పత్తులు 2018 నవంబరు నెలతో పోలిస్తే 2019 నవంబరు నెలలో 13.6శాతం తగ్గింది. 2019-20 ఏప్రిల్-నవంబరు మధ్య దీని క్యుములేటివ్ ఇండెక్స్ అంతకుముందు ఏడాదితో పోలిస్తే 4శాతం తగ్గింది. స్టీల్ ఉత్పత్తులు కూడా 2018తో పోలిస్తే 2019లో 3.7శాతం పడిపోయాయి. 2019-20లో ఏప్రిల్ నుంచి నవంబరు మధ్య దీని క్యుములేటివ్ ఇండెక్స్ అంతకుముందు ఏడాదితో పోలిస్తే 5.2శాతం తగ్గింది. సిమెంట్ ఉత్పత్తులు 2018తో పోలిస్తే 2019లో 4.1శాతం నీరసించాయి. 2019-20 ఏప్రిల్-నవంబరు మధ్య దీని క్యుములేటివ్ సూచి అంతకుముందు ఏడాదితో పోలిస్తే 0.02శాతం పడిపోయింది.అదేవిధంగా ఎలక్ట్రిసిటీ ఉత్పత్తులు 2018నవంబరుతో పోలిస్తే 2019 నవంబరు నెలలో 5.7శాతం తగ్గింది. 2019-20 ఏప్రిల్ నుంచి నవంబరు మధ్య దీని క్యుములేటివ్ ఇండెక్స్ అంతకుముందు ఏడాదితో పోలిస్తే 0.07శాతం పడిపోయింది.

చక్కెర కంపెనీల షేర్లలో జోష్



న్యూఢిల్లీ, జనవరి 1: ఈ మధ్యకాలంలో లాభాల్లో కొనసాగుతున్న షుగర్ రంగ షేర్లు మరోసారి వెలుగులోకి వచ్చాయి. చెరకు దిగుబడి, చక్కెర ఉత్పత్తి తగ్గిన వార్తలు కొద్ది రోజులుగా షుగర్ షేర్లకు డిమాండ్‌ను తెచ్చాయి. దేశీయంగా చక్కెర ఉత్పత్తి 2019 డిసెంబరు నాటికల్లా 35శాతం పడిపోయి 4.58మిలియన్ టన్నులకు చేరినట్లు దేశీయ షుగర్‌మిల్లుల అసోసియేషన్ (ఐఎస్ఎంఎ) తెలియచేసింది. ఇందుకు ముఖ్యంగా మహారాష్ట్ర, కర్ణాటకలలో చక్కెర తయారీ నీరసించడం ప్రభావం చూపినట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో చక్కెర నిల్వలు తగ్గనున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది షుగర్ కంపెనీల క్యాష్‌ఫ్లోలను మెరుగు పరచనున్నట్లు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో తాజాగా దాదాపు లిస్టెడ్ షుగర్ షేర్లన్నీ లాభాలతో ట్రేడవుతున్నాయి. బుధవారం ట్రేడింగ్‌లో పలు షుగర్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో బలరామ్‌పూర్ చిన్ని 2 శాతం పెరిగి రూ.187వద్ద ట్రేడవుతోంది. వెరసి 13 ఏళ్ల గరిష్టానికి చేరింది. 2006మే తర్వాత ఇది గరిష్టం కాగా, ద్వారికేష్ 14శాతం ర్యాలీతీసి రూ.38వద్ద ఏడాది గరిష్టానికి చేరింది. ఈ దారిలోనే ఇతర షేర్లు కూడా ఉన్నాయి. మగధ్ షుగర్ 14శాతం పుంజుకొని రూ.118కి చేరగా, దాల్మియా భారత్ 9.5శాతం పెరిగి రూ.114ను దాటింది. పొన్ని షుగర్స్ 4శాతం పెరిగి రూ.171వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.175కు చేరింది. అవధ్ షుగర్స్ 7.5శాతం పురోగమించి 299వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.303కు చేరింది. ఆంధ్రాషుగర్స్ దాదాపు 9శాతం పెరిగి రూ.319వద్ద కదులుతోంది. ఇక ఇఐడి ప్యారీ 4.2శాతం పెరిగి రూ.210వద్ద, ధంపూర్ 2.6శాతం పెరిగి రూ.239వద్ద, త్రివేణీ 2.3శాతం పెరిగి రూ.73వద్ద కదులుతున్నాయి. ఇదే విధంగా ఉత్తమ్ షుగర్ 7శాతం పెరిగి రూ.116వద్ద, మవానా 8శాతం వృద్ధితో రూ.38వద్ద ట్రేడవుతున్నాయి. పెన్నీ స్టాక్స్‌లో శక్తి షుగర్స్ 12శాతం పురోగమించి రూ.9.85కు చేరగా, ధరణి 5శాతం పెఇరి రూ.7.75కు చేరింది. బజాజ్ హిందుస్థాన్ 13శాతం పెరిగి రూ.7.4వద్ద, కెఎం షుగర్స్ 7శాతం పెరిగి రూ.8వద్ద, రాణా షుగర్స్ 5శాతం పెరిగి రూ.3.25వద్ద ట్రేడవుతున్నాయి.

బులియన్ ధరలు

	1 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	39300	39300
22 క్యారెట్లు (10గ్రా)99.5	38100	38100
వెండి .999 (కేజి)	49350	49350
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	38950	38950
22 క్యారెట్లు (10గ్రా)99.5	37950	37950
వెండి .999 (కేజి)	49350	49100
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	40690	40690
22 క్యారెట్లు	37300	37300
వెండి బార్ (కేజి)	49350	49350
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	40690	40690
22 క్యారెట్లు (10గ్రా)	37300	37300
వెండి (కేజి)	49350	49350
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	40690	40690
22 క్యారెట్లు (10గ్రా)99.5	37300	37300
వెండి .999 (కేజి)	49350	49350
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	40690	40690
22 క్యారెట్లు	37300	37300
వెండి బార్ (కేజి)	49350	49350

డిసెంబరు ఆటో అమ్మకాలు వీక్

ముంబై, జనవరి 1: 2019 డిసెంబరు నెలలో దేశీయ ఆటో రంగ విక్రయాలు అంతం మాత్రంగానే నమోదయ్యాయి. కొత్త ఏడాదిలో కొనుగోలు చేద్దాములే అనుకొని కస్టమర్లు కొనుగోళ్లకు వాయిదా వేసుకోవడం, వడ్డీ రేట్ల తగ్గుదలపై అంచనాలు వంటి అంశాలు ముఖ్యంగా ఆటో రంగంపై ప్రభావం చూపినట్లు నిపుణులు పేర్కొంటున్నారు. కార్ల ఉత్పత్తి దిగ్గజం మారుతి సుజుకి అమ్మకాలు డిసెంబరులో 3.9శాతం పెరిగాయి. 2019 డిసెంబరులో మారుతి 1,33,296 వాహనాలను విక్రయించింది. అంతకు ముందు ఏడాది 2018 డిసెంబరులో 1,28,338వాహనాలతో పోలిస్తే ఇది 3.9శాతం ఎకు క్కవ. కాగా కాంపాక్ట్ విభాగం 28శాతం వృద్ధితో 65,673యూనిట్లకు చేరగా, మినీ కార్ల అమ్మకాలు 13.6శాతం తగ్గి 23,883 యూనిట్లకు పరిమితయ్యాయి. సియాజ్ కార్ల అమ్మకాలు 62శాతం పడిపోయి 1786యూనిట్లకు చేరగా, వ్యాన్ల అమ్మకాలు కూడా 52శాతం తగ్గి 7634 యూనిట్లకు చేరాయి. ఇక యుటిలిటీ వాహన అమ్మకాలు 17.7శాతం పెరిగి 23,808 యూనిట్ల కు చేరాయి. ఎగుమతులు 10శాతం పెరిగి 7561యూనిట్లుగా నమోదయ్యాయి. అదే విధంగా మహీంద్రా అండ్ మహీంద్రా అమ్మకాలు కూడా ఒక శాతం తగ్గి 39,230యూనిట్లకు చేరాయి. వీటిలో ప్యాసింజర్ వాహనాలు 4శాతం పెరిగి 15,691యూనిట్ల కు చేరగా, యుటిలిటీ విభాగం అమ్మకాలు 10శాతం పెరిగి 15,225 యూనిట్లకు చేరాయి. కార్లు, వ్యాన్లు 61శాతం తగ్గి 466యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. అయితే ట్రాక్టర్ల విక్రయాలు 3శాతం పెరిగి 17,990యూనిట్లుగా నమోదయ్యాయి. దేశీయ అమ్మకాలు ఒక శాతం పెరిగి 37,081యూనిట్లు



గా నమోదు కాగా, ఎగుమతులు 30శాతం తగ్గి 2149యూనిట్లకు చేరాయి. డిసెంబరు 2019 వాహన విక్రయ గణాంకాలు వెలువడిన నేపథ్యంలో మారుతి షేరు 0.6శాతం పడిపోయి రూ.7327వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.7410 వద్ద గరిష్టాన్ని, రూ.7282వద్ద కనిష్టానికి చేరింది. ఇక ఎంఅండ్ఎం 0.7శాతం పెరిగి రూ.535వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.537-530మధ్య ఊగిసలాడింది.

కొత్తఏడాది శుభారంభం

లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

ముంబయి, జనవరి 1: మార్కెట్లు కొత్త ఏడాదిలో లాభాలు బోణీచేసాయి. బుధవారం మార్కెట్లలో అన్ని సూచీలు సానుకూలంగానే కదిలాయి. కొనుగోళ్లు అన్ని కౌంటర్లలోను కనిపించాయి. మంగళవారం సాధించిన లాభాలను కూడా బుధవారం కొనసాగించాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 52.28 పాయింట్లు ఎగువన అంటే 41,3096.02 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50సూచీలో చూస్తే 21.25 పాయింట్లు పెరిగి 12,189.70 పాయింట్ల వద్ద స్థిరపడింది. టాప్ స్థాయిలో పనితీరు చూపించిన సంస్థల్లో పవర్ గ్రిడ్, ఎన్‌టిపిసి, ఎల్అండ్‌టి, ఎంఅండ్ఎం సంస్థలున్నాయి. మూడుశాతం వరకూ సెన్సెక్స్‌లో లాభపడ్డాయి. టిటాన్, ఇండస్ఇండ్‌బ్యాంకు, బజాజ్‌ఆటో, టాటాస్టీల్ వంటివి కొంత వెనుకబడ్డాయి. కీలక రంగాల సూచీలపరంగా చూస్తే నిఫ్టీ ఐటిసూచి ముందుకు కదిలింది. 0.5శాతం లాభపడింది. నిఫ్టీ ఆటో ప్రైవేటు బ్యాంకు సూచీలు 0.45శాతం, 0.24శాతం చొప్పున లాభపడ్డాయి. ఇక ఎస్అండ్‌పి స్మాల్‌క్యాప్‌సూచి 0.64శాతం లాభపడింది. మిడ్‌క్యాప్‌సూచి కూడా 0.21శాతం పెరిగింది. బిఎస్ఇలో 1357 కంపెనీలషేర్లు పెరిగితే 1066 కంపెనీల షేర్లు క్షీణించాయి మొత్తంగా 198 కంపెనీల షేర్లు స్థిరంగా నిలిచాయి. నిఫ్టీలో 23స్టాక్స్ పెరిగితే 27స్టాక్స్ క్షీణించాయి. బిఎస్ఇ పవర్‌సూచీ 1.78శాతం పెరిగింది. ఐటిసూచి 0.61శాతం పెరిగింది. కేపిటల్‌గూడ్స్ 0.51 శాతం లాభపడింది. వినియోగరంగ ఉత్పత్తుల సూచి మాత్రం 1.40శాతం క్షీణించింది. ఇక చక్కెరకంపెనీలషేర్లు కొంతమేర ర్యాలీతీసాయి. రేణుకా షుగర్స్ 11.67శాతం పెరిగి 09.45కి చేరాయి. ఆదాని గ్రీన్‌ఎనర్జీ 4.98శాతం లాభపడి 174.80శాతంవరకూ ఉంది. ఇక రతన్ ఇండియా 4.62శాతం లాభపడింది. రుణపునర్ వ్యవస్థీకరణ 6574 కోట్లకు చేరడమే ఇందుకు కీలకం. గోల్డ్‌మ్యాన్‌శాక్స్, వార్డే భాగస్వామ్యంగా పెట్టుబడులు ముందుకు రావడమే ఇందుకు కీలకం. మొత్తం 12 మంది బ్యాంకర్లు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 38శాతం కోత విధించేందుకు అంగీకరించాయి. రతన్‌ఇండియా 1350 మెగావాట్ల అమ్రావతి ప్లాంట్‌లోని రుణపునర్వ్యవస్థీకరనలో భారీగా తగ్గించేందుకు నిర్ణయించాయి. స్టెర్లింగ్ విల్సన్‌సోలార్ మూడుశాతం లాభపడి 338.25 రూపాయలుగా నిలిచింది. అంతేకాకుండా వెయ్యికోట్ల రుణాలను తిరిగి చెల్లించడంతో కంపెనీ ముందుకు కదలింది. ప్రిన్స్‌పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ 2.23శాతం పెరిగి 155.90 రూపాయలకు పెరిగింది. ప్రనమోటర్లు 200 కోట్ల రుణాలను ఎస్క్రోఖాతాకు జమ చేయడమే ఇందుకు కారణం. ఇర్కాన్ ఇంటర్నేషనల్ 2.76శాతం లాభపడి 413.10కి చేరింది. బిఇఎంఎల్‌తో కలిసి విదేశీ మార్కెట్లవైపు ఫోకస్ పెట్టడమే ఇందుకు కీలకం.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
భెల్	43.50	0.12
రిలయన్స్ ఇన్‌ఫ్రా	30.85	4.93
ఎన్‌టిపిసి	121.50	2.06
టాటాపవర్	57.55	1.86
వేదాంత	154.80	1.54
ఇన్ఫోసిస్	739.35	1.12
హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు	1279.00	0.54
అజంతాఫార్మా	979.90	0.55
అంబుజాసిమెంట్స్	196.95	0.36
టిసిఎస్	2170.00	0.38
ఐటిసి	238.05	0.15

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

డిఎల్ఎఫ్	227.55	-1.45
బజాజ్‌ఆటో	3150.10	-1.10
ఒఎన్‌జిసి	127.45	-1.05
ఎస్‌బ్యాంకు	46.65	-0.64
మారుతిసుజుకి	7311.70	-0.77
టాటాస్టీల్	467.75	-0.91
గ్లెన్‌మార్క్	345.70	-0.50
భారతీఎయిర్‌టెల్	453.30	-0.55
ఆయిల్ ఇండియా	152.20	-0.56
మదర్‌సన్‌సుమి	145.70	-0.58
అపోలోటైర్స్	163.35	-0.34

అంబానీ కుటుంబంపై ఐటినజర్!

లెక్కలుతేలని విదేశీ వనరులపై ఆరా

ముంబయి, జనవరి 1: అంబానీ కుటుంబీకులు పన్ను ఎగవేసారన్న అభియోగాలపై విచారణ చేపట్టిన ఆదాయపు పన్నుశాఖ రిలయన్స్ ఇండస్ట్రీస్‌కుటుంబ సభ్యులకు విదేశీ ఆస్తులు ఆదాయవనరులకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారం వచ్చిన తర్వాత మాత్రమే నిర్ణయించగలమని ఆదాయపు పన్నుశాఖలోని కొందరు అధికారులు వెల్లడించారు. ఐటిశాఖ ఇప్పటికే ఈ అభియోగాల విచారణకు టీమ్‌లను ఏర్పాటు చేసింది. విదేశీ ఆదాయవనరులు, ఆస్తులు లెక్కల్లో లేనివి కూడా ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. పన్నులశాఖ అధికారులు ఇతర దేశాలకుసైతం వెళ్లారు. నల్లధనచట్టం పరిధిలో ఈకేసులు విచారించాల్సి ఉంది. అయితే ఇందుకు సంబంధించి విదేశాలు అందించే సమాచార ఖచ్చితత్వంపైనే ఆధారపడి ఉంటుందని వెల్లడించారు. ఈ విచారణ ఫలితాలు ఆధారంగానే పన్నులను లెక్కించి ఆ తర్వాత డిమాండ్స్ జారీచేస్తామని ఐటి అధికారులు కొందరు వెల్లడించారు. అలాగే అంతకుముందు విదేశాల నుంచి సాధించే పెట్టుబడులకు కూడా ఎంతమాత్రం అంతరాయం లేకుండా చూడాల్సిన బాధ్యత శాఖపై ఉందని చెపుతున్నారు. ఖచ్చితమైన సమాచారం అందితే నల్లధన చట్టం పరిధిలో చర్యలకు ఉపక్రమిస్తామని ఐటి అధికారులు వెల్లడించారు. అయితే ఇందుకు సంబంధించి అధికారికంగా ఐటిశాఖలు ఎలాంటి ప్రకటనలు చేయడంలేదు. అలాగే రిలయన్స్ ప్రతినిధులు కూడా ఈ సమాచారంపై తిరస్కరించారు. గత సెప్టెంబరు 15వ తేదీ ప్రచురించిన వార్త వివరాలను పరిశీలిస్తే ప్రభుత్వం 700 మంది భారతీయ ప్రముఖులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించింది. 2011లో హెచ్ఎస్‌బిసిలో వీరికి ఖాతాలున్నట్లు తేలిందని కథనంలో ఉంది. కొన్ని సంస్థలకు అంబాని కుటుంబంతో లింకులున్నట్లు కూడా వెల్లడించింది. అయితే అంబాని కుటుంబం వెను వెంటనే ఖండించింది. ఇతర దర్యాప్తు సంస్థలు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ వంటి సంస్థలు ఐటిశాఖ దర్యాప్తు వివరాలను తమకు బదలాయిస్తేనే దర్యాప్తును చేపట్టగలమని చెపుతున్నారు. ముందు ఐటిశాఖ విచారణలు పూర్తికావాల్సి ఉందని సిబిఐకి చెందిన కొందరు అధికారులు సైతం వెల్లడించారు.



హైదరాబాద్ రియల్ ఎస్టేట్



హైదరాబాద్, జనవరి 1: చారిత్రక హైదరాబాద్ నగరం రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు గత 25 ఏళ్లుగా స్వర్గధాయంలా నిలుస్తోంది. ఇక్కడ భూములు కొన్న వారు, ఇల్లు కొన్న వారు, అపార్టుమెంట్లో ఫ్లాట్ కొన్న వారు అందరూ బాగుపడినవారే. కొంటున్నప్పుడు ఆమ్మో అంత రేటా అనిపిస్తుంది కానీ కొన్నాక ఒక ఐదేళ్లు ఆగితే మన పెట్టుబడికి రెట్టింపు విలువ పెరగడం ఈ నగరానికే చెల్లింది. అందుకే ఈ నగరంలోనే దేశంలోని ప్రాంతాల వారు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఎందుకంటే మన హైదరాబాద్‌లో మాత్రమే దేశంలోని అన్ని ప్రధాన మెట్రో సిటీల్లో కంటే తక్కువ ధరకు స్థలం, ఇల్లు దొరుకుతాయి. ప్రపంచస్థాయి నగరం అయినప్పటికీ జీవన వ్యయం తక్కువగా ఉంటుంది. అన్ని రకాల ఆహారం దొరుకుతుంది. అన్ని భాషల వారూ హ్యాపీగా తమ భాషలోనే మాట్లాడే అద్భుత నగరం మనదని గర్వంగా చెప్పుకోవచ్చు. గ్లోబల్ స్టాండర్డ్స్ ఉన్న స్కూల్స్, కాలేజీలు అనేకం కొలువై ఉన్నాయి. ఎడ్యుకేషన్ అయిన వెంటనే తగిన కొలువు దొరికేందుకు తగినన్ని సాఫ్ట్‌వేర్, ఫార్మా, ఫైన్షియల్ సర్వీసెస్ కంపెనీలు ఇక్కడ తమ ఇండియా హెడ్క్వార్టర్స్ కట్టేశాయి. దేశంలో బెంగళూరు తర్వాత అత్యధిక వేతనాలు లభించే సిటీ కూడా మన హైదరాబాదే. ఇటీవలి ఒక సర్వే ప్రకారం దేశంలో అత్యధికులు సందర్శించిన నగరం కూడా భాగ్యనగరమే కావడం విశేషం. ప్రపంచ ఆర్థిక మాంద్యం తర్వాత దేశంలో రియల్ ఎస్టేట్ అంతగా పెరగలేదు. మరీ ముఖ్యంగా రెండేళ్లుగా దేశంలోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాల్లో రియల్ ఎస్టేట్ అమ్మకాలు తగ్గడం కనిపించింది. కానీ ఒక్క మన హైదరాబాద్ మాత్రం అంతకంతకూ తన ర్యాంకును మెరుగుపరచుకుంటూ ముందుకు సాగిపోతోంది. అమ్మకాలు పెరుగుతున్నాయి. ధరలూ పెరుగుతున్నాయి. వినియోగదారుల అవసరాల ప్రకారం రియల్ ఎస్టేట్ కంపెనీలు అన్ని రకాల ప్రాపర్టీస్‌ను మార్కెట్లో అందుబాటులో ఉంచుతున్నారు. అంటే కస్టమర్‌కు ఛాయస్ ఎక్కువ లభించే సిటీ కూడా హైదరాబాద్. ఎవరి బడ్జెట్‌లో వారికీ తగిన ప్రాపర్టీ ఇక్కడ లభిస్తోంది. ఈ లక్షణమే బెంగళూరు, ముంబై వంటి మహా నగరాల్లోని భారీ రియల్ ఎస్టేట్ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించింది. ఇక్కడ మెజారిటీ వెంచర్స్ పొరుగు రాష్ట్రాల డెవలపర్స్ అభివృద్ధి చేస్తున్నావే కావడం గమనార్హం. ఒకప్పుడు హైదరాబాద్‌లో అతిపెద్ద భవనం అంటే నాంపల్లిలోని బాబుఖాన్ ఎస్టేట్ కనిపించేది. ఇప్పుడు అలాంటి బిల్డింగ్‌లకు లెక్కేలేదు. మన దగ్గర 25 అంతస్తులు చాలా కామన్ అయిపోయింది. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో అయితే ఏకంగా 30-35అంతస్తుల భవంతులు అనేకం కనిపిస్తున్నాయి. హైటెక్ సిటీ నుంచి కొండాపూర్, గచ్చిబౌలి, మణికొండ ప్రాంతాలను చూస్తుంటే, మనం అసలు హైదరాబాద్‌లోనే ఉన్నామా లేదా న్యూయార్క్ వంటి మహానగరంలో ఉన్నామా అన్నంత ఆశ్చర్యం కలుగుతోంది. ఇంత పెద్ద భవనాలు వచ్చినప్పటికీ, ముంబైలో అదేస్థాయి అపార్ట్‌మెంట్ ధర సగటున చదరపు అడుగు స్థలం రూ.20వేల నుంచి రూ.25వేలు పలుకుతుంటే, హైదరాబాద్‌లో మాత్రం రూ.7వేల నుంచి 10వేల మధ్యలో లభిస్తోంది. ఇదే మన సిటీ స్పెషలిటీ. హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్‌కు కూడా డిమాండ్ భారీగా పెరుగుతోంది. అదేవిధంగా గ్లోబల్ కంపెనీల ఇండియా హెడ్ ఆఫీసులు ఉన్నాయి. మైక్రోసాఫ్ట్, గూగుల్, ఫేస్‌బుక్, ఆపిల్, అమెజాన్ వంటి ఫార్చ్యూన్ 500 కంపెనీలే కాకుండా వందల సంఖ్యలో గ్లోబల్ కంపెనీలు ఇక్కడ కొలువుదీరాయి. మన దేశీయ ఐటి దిగ్గజాలు టిసిఎస్, ఇన్ఫోసిస్ కూడా వాటి ప్రపంచ అతిపెద్ద డెలివరీ సెంటర్లు ఇక్కడే స్థాపించాయి. దేశంలో ఎక్కడ ఉన్నా లేకున్నా హైదరాబాద్‌లో ఒక ఆఫీస్ కచ్చితంగా ఉండాలన్నంతగా హైదరాబాద్ ఎదుగుతోంది. ఎందుకంటే మన దగ్గర మానవ వనరుల లభ్యత అధికంగా ఉంది. ఎలాంటి కొత్త టెక్నాలజీ వచ్చినా, దానిని వెంటనే నేర్చుకునే నైపుణ్యం సాధించడంలో మన వాళ్లు ముందున్నారు. అందుకే గ్లోబల్ కంపెనీలన్నీ మన సిటీకి విస్తరిస్తున్నాయి. 2020 ఏడాదిలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టిన వారికి 2025 నాటికి దాదాపు రెట్టింపు విలువ లభించే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ పెరుగుదల ఒక్కో ప్రాపర్టీకి ఒక్కోలా ఉంటుందని, ఇది కేవలం సగటు అంచనా మాత్రమేనని వారు వివరిస్తున్నారు. సహజంగానే స్థలాల ధరలు వేగంగా పెరుగుతాయని చెబుతున్నారు.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	92
డ్రెస్సడ్	(Dressed)	114
విత్ స్కిన్	(with skin)	165
స్కిన్‌లెస్	(Skinless)	188

అందని ధాన్యం సొమ్ము

- వెబ్‌సైట్‌లో తప్పులతడకగా భూముల వివరాలు
- ఆన్‌లైన్ నమోదులో జాప్యం
- ఆర్థిక ఇబ్బందుల్లో రైతాంగం

హైదరాబాద్, జనవరి 1 నప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలకు అమ్మిన ధాన్యం సొమ్ములు సకాలంలో రైతాంగానికి అందడం లేదు. ధాన్యం అమ్మి నెల రోజులు అవుతున్నా ఆ డబ్బు కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి కలిగింది. రైతుల భూముల వివరాల్లో తప్పులు, వెబ్‌సైట్‌లో పలువురి భూముల వివరాలు లేకపోవడం, ధాన్యం కొనుగోలు, మిల్లర్లకు తరలింపు తదితర సమస్యల కారణంగా జాప్యం అవుతోంది. ఫలితంగా నగదు చెల్లింపుల్లో ఆలస్యం అవుతోందని, దీనికి తగినట్లుగా నిధుల సమస్య కూడా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మద్దతు ధర వస్తుందని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకున్నా జాప్యం రూపంలో రైతులకు సమస్యలు తప్పడం లేదు. పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ జరిగి రోజుల తరబడి అవుతున్నా నేటికీ నిధులు విడుదల కాకపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. అమ్మిన 48 గంటల్లో బ్యాంకు ఖాతాల్లో ధాన్యం సొమ్మును సంబంధిత రైతుల ఖాతాలకు జమ చేస్తామని అధికారులు ప్రకటించినా పలు ప్రాంతాల్లో ఇది అమలుకావడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా 3,547 కొనుగోలు కేంద్రాల్లో ఖరీఫ్ సీజనుకు సంబంధించిన ధాన్యాన్ని అధికారులు సేకరిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన రైతుల వివరాలను రోజు వారీగా ఆన్‌లైన్ ద్వారా సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి. గతంలో మాన్యువల్‌గా ఉన్న ప్రక్రియను ఆన్‌లైన్‌లోకి మార్చారు. ఇందుకు కొనుగోలు కేంద్రాల నిర్వహాకులకు ట్యాబ్‌లను సైతం అధికారులు అందజేశారు. అందులో పొందుపరచిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ధరణిలోకి రైతుల వివరాలను అనుసంధానం చేశారు. భూ దస్త్రాల నవీకరణలో ఇంకా సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయి. ఫలితంగా చాలా మంది రైతుల వివరాలు అందులో కనిపించడం లేదు. దీనికి గాను మళ్లీ డిఎస్‌వో అనుమతి తీసుకుని రైతుల వివరాలు నమోదు చేయాల్సి ఉంది. తదుపరి రైతులు ధాన్యం తీసుకొచ్చిన తర్వాత పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా వివరాలను కొనుగోలు సెంటర్ల నిర్వాహకులు వెబ్‌సైట్‌లో నమోదు చేస్తారు. అనంతరం ఆ రైతు తెచ్చిన ధాన్యాన్ని కాటా వేస్తారు. కొనుగోలు కేంద్రాలకు లారీలు వచ్చి ధాన్యం బస్తాలను లోడ్ చేసుకుని వాటిని రైస్ మిల్లులకు తీసుకెళ్తారు. అక్కడ వాటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఓకే చేసిన తర్వాత ఒక రైతునకు సంబంధించిన కొనుగోలు చేసిన ధాన్యం, అందుకు చెల్లించాల్సిన సొమ్ము ఎంతో తదితర సమాచారాన్ని అధికారులు ఖరారు చేస్తారు. రోజు వారీగా విడుదల చేసే సొమ్మును ఆయా రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ ప్రక్రియ అంతా జరిగేందుకు దాదాపు వారం రోజులు పడుతుంది. మిల్లర్లకు ధాన్యం కేటాయింపుల్లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలకు లారీలు రావడం లేదు. దీంతో రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఉండిపోతున్నాయి. దీంతో రైతులకు ధాన్యం అమ్మిన సొమ్ములు సకాలంలో బ్యాంకుల ఖాతాలకు జమ కావడం లేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని నల్లగొండ జిల్లాలో దాదాపు 179 కోట్లరూపాయలు, సూర్యాపేట్ జిల్లాలో 70కోట్ల రూపాయలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 70కోట్ల రూపాయలతోపాటు వివిధ జిల్లాల్లో ఇంకా బకాయిలు ఉన్నట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. ధాన్యాన్ని విక్రయించి 25 రోజులు అవుతున్నా కూడా అమ్మిన సొమ్ములు రాకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.


వేరుశనగ కొనుగోలుకు
క్యూ కడుతున్న రైతులు

- బయట మార్కెట్ కంటే అధిక ధర - ప్రభుత్వ మద్దతు ధరతో రైతులకు ఊరట
- మోసం లేని తూకాలతో మరింత గిట్టుబాటు - గత 15 రోజులుగా 2,100 క్వింటాళ్లు కొనుగోలు

రాయదుర్గం, జనవరి 1 నప్రభాతవార్త: రాయదుర్గం వ్యవసాయ మార్కెట్‌యార్డులో అయిల్‌ఫెడ్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న వేరుశగన కొనుగోలు కేంద్రం రైతులకు ఎంతో ఊరటనిస్తోంది. బయట మార్కెట్ కంటే అధికధర ఉండటంతో పాటు తుకాల్లోనుపారదర్శకంగా నిర్వహిస్తుండంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బయట మార్కెట్‌లో క్వింటాలు వేరుశనగ ధర రూ.4000నుండి రూ.4,300వరకు ఉంది. బయట మార్కెట్ రేటు కంటే ప్రభుత్వ ప్రకటించిన మద్దతు ధరతో అయిల్ ఫెడ్ అధ్వర్యంలోని కొనుగోలు కేంద్రంలో క్విం టాలుకు రూ. 5,090లు చెల్లిస్తున్నారు. దీంతో క్వింటాలుకు కనీసంగా రూ. 800లు అధికంగాధర లభిస్తోంది.దీనికి తోడు బయట మార్కెట్‌లో క్వింటాలుకు తరుగు, ఇతర ఖర్చుల పేరిట కనీసంగా ఐదు కిలోల దాక వేరుశనగ తీస్తున్నారు. దీంతో రైతులు రూ. 250ల దాకా నష్టపోయే పరిస్థితి. ఈ నేపథ్యంలో రైతులు తాము పండించిన వేరుశగనను ట్రాక్టర్లు, అటోలు, మిని లారీల్లో రాయదుర్గం పట్టణంలోని మార్కెట్ యార్డుకు తీసుకువస్తున్నారు. రైతులు ఒక్కసారిగారాకుండా డిసెంబర్ ఒకటో తేది నుండి టోకన్ సిస్టంపెట్టారు. డిసెంబర్ 31వ తేది నాటికి 500 మందికి టోకన్‌లు ఇచ్చారు. టోకన్ నెంబర్ మేరకు ఈనెల16వ తేది నుండి కొను గోళ్ళను ప్రారంభించారు. ఇప్పటి దాకా 106 మంది రైతులతో 6వేల బస్తాలు (2,100 క్వింటాలు) కొనుగోలు చేశారు.



బయట మార్కెట్ రేటు కంటే అధిక ధరకు కొనుగోలు చేయడం సంతోషంగా ఉంది - కురుబ ఎర్రిస్వామి, కొత్తపల్లి గ్రామం, కణేకల్లు మండలం బయటమార్కెట్ రేటు చాల తక్కువగా ఉంది. క్వింటాలు రూ.4,300ల వరకు పలుకుతోంది. ఇక్కడ క్వింటాలురూ. 5,090ల ప్రకారం కొనుగోలు చేస్తున్నారు. నాకున్న 11 ఎకరాల్లో60బస్తాలవేరుశనగపంట పండింది. పంట దిగుబడి మరింత వచ్చి ఉంటే లాభదాయకంగా ఉండేది. అయినప్పటికీ బయట మార్కెట్ ధరకంటే ఇక్కడ ధర అధికంగా ఉండటం సంతోషంగా ఉంది.



కొనుగోలు కేంద్రం వల్ల ఎంతో మేలు జరుగుతోంది - చంద్రశేఖర్‌రెడ్డి, చదం గ్రామం, రాయదుర్గం మండలం రాయదుర్గం మార్కెట్‌యార్డులో వేరుశగన కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల తమకు ఎంతో మేలు జరుగుతోంది. మోసం లేని తూకాలతో పాటు అధిక ధర లభిస్తోంది. పంట కూడ గత ఏడాది కంటే అధికంగా వచ్చింది. నాకున్న 8 ఎకరాల్లో 55 బస్తాల పంట వచ్చింది. మొత్తం పంటను మార్కెట్‌యార్డుకు తీసుకువచ్చాను.



ప్రతి రైతుకు టోకన్లు ఇచ్చి కొనుగోలు చేస్తున్నాం - మారెన్న, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్: వేరుశగన పంట అమ్మడానికి వచ్చిన ప్రతి రైతుకు మొదట టోకన్ ఇస్తున్నాం. వారికి కేటా యించిన తేదిల్లో వేరుశగనను తీసుకురమ్మని చెబుతున్నాం. ఇప్పటి దాకా 500 మందికి టోకన్లు ఇవ్వడం జరిగింది. ఇప్పటి వరకు 106 మంది రైతులతో 2,100 క్వింటాళ్ళ వేరు శనగ పంటను కొనుగోలు చేశాం. గోదాము ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు ఇక్కడి వేరుశనగ బస్తాలను అయిల్‌ఫెడ్ అధ్వర్యంలోని అళ్ళ గడ్డ, నంద్యాలలోని గోదాములకు లారీల్లో పంపిస్తున్నాం. కొను గోలు చేసిన తర్వాత 15 రోజుల్లోగా రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తాం.



పోలీసు పహారాలో
నూతన సంవత్సర వేడుకలు

తెలంగాణలోని 239 ప్రాంతాలలో డ్రంకన్ డ్రైవ్‌లు...3148 కేసులు నమోదు
మూడు వేలకు పైగా వాహనాల జప్తు



హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: 2020 నూతన సంవత్సర వేడుకలు పోలీసు పహారాలో ప్రశాంతంగా ముగిశాయి. మంగళవా రం రాత్రి 11 గంటల నుంచి అర్థరాత్రి ఒంటి గంట వరక జరిగిన కొత్త ఏడాది వేడుకల కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నూతన సంవత్సర వేడుకలు ఎక్కడా శృతి మించకుండా వుండేందుకు పోలీసులు అన్ని ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు. నూతన సంవత్సర వేడుకలకు నిలయంగా హైదరాబాద్‌లో పాటు శివార్లలోని హోటళ్లు, ఫాం హౌస్ లు, రిసార్టులు, పబ్‌లు, క్లబ్బులలో మంగళవారం సాయంత్రం నుంచే పెద్ద ఎత్తున సం దడి మొదలైంది. వీటి నిర్వాహకులు, సభ్యులు, ఆహ్వానితులతో అంతటా జనసందోహం నెలకొంది. అర్ధరాత్రి 12 గంటల సమయంలో అంతటా హ్యాపీ న్యూ యర్ అంటూ సందడితో మారుమోగింది. కాగా న్యూ ఈయర్ వేడుకల్లో మాదక ద్రవ్యాల వినియోగంపై నిఘా వుంచిన పోలీసులు, అబ్కారీ అధికారులు అనేక చో ట్ల దాడులు చేశారు. ఈ వేడుకల్లో అన్ని చోట్ల మద్యం ఏరులై పారింది. కొన్నిచోట్ల మాదక ద్రవ్యాలు, గంజాయి పట్టుబడినట్లు వార్తలు వచ్చినా వీటిని అధి.కారులు ధృవీకరించలేదు. వీటిని వి క్రయించిన స్మగ్లర్లను పోలీసులు రహస్యంగా విచారిస్తున్నట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో దీనిపై మీడియాకు వెల్లడించే అవకాశం వుంది. కాగా నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఎక్కడా ఎలాంటి అ వాంఛనీయ ఘటనలు తలెత్తకుండా వుండేందుకు జంట నగరాలు, శి వారు ప్రాంతాలలో అన్ని ఫ్లై ఓవర్లను మంగళవారం రాత్రి 11 గంట ల నుంచి బుధవారం తెల్లవారుజామున ఐదు గంటల వరకు మూసివేశారు. ప్రయాణీకుల రద్దీని దృష్టిలో వుంచుకుని బేగంపేట్ ఫ్లై ఓవర్లకు మినహాయింపునిచ్చారు. అవుటర్ రింగు రోడ్డు, పి.వి నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేపై కూడా వాహనాలను నియంత్రించారు. పి.వి నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హైవేపై కేవలం శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే వారిని మా త్రమే అనుమతించగా, అవుటర్ రింగు రోడ్డుపై వి మానాశ్రయ ప్రయాణీకులతో పాటు దూర ప్రాంతాలకు వెళ్లే భారీ వాహనాలకు మాత్రమే అనుమతించారు. అయితే బుధవారం ఉదయం నుంచి ఈ రెండు రహదారులపై వాహనాల రాకపోకలు యధావిధిగా సాగాయి. కాగా న్యూ ఈయర్ వేడుకల సందర్భంగా రాష్ట్రంలోని అన్ని ముఖ్యమైన రహదారులతో పాటు జా తీయ రహదారులపై మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు పోలీసు గస్తీ బృందాలు పహారా కాశాయి.

రాష్ట్ర వ్యాప్తంగా 239 చోట్ల డ్రంకన్ డ్రైవ్...3148 కేసుల నమోదు

కాగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 239 చోట్ల పోలీసులు డ్రంకన్ డ్రైవ్‌లు నిర్వహించారు. ఈ సందర్భం గా మద్యం తాగి వా హనాలు 3148 మందిపై కేసులు నమోదు చేశారు. ఇందులో హైదరాబాద్‌లో 951, సైబరాబాద్‌లో 873, రాచకొ ండ పరిధిలో 281 కేసులు నమోదు చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వారిలో పలువురు మహిళలు కూడా వున్నా రు. కాగా అతిగా మద్యం తాగిన ఓ వ్యక్తిని పోలీసులు తనిఖీ చేయగా అతను 550 పాయింట్లకు పైగా మద్యపానం సేవించినట్లు తేలిం ది. ఇంతగా మద్యం తాగి పోలీసులకు పట్టుబడ్డ వ్యక్తి ఇతనే కావడం గమనార్హం. ఇత న్ని సైబరాబాద్‌లో పట్టుకున్నారు. ఈ సందర్భంగా మూడు వేలకు పైగా వాహనాలను పోలీసులు జప్తు చేశారు. పోలీసులు జప్తు చేసిన వాహనాలు ఎక్కువగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్ తదితర ప్రాంతాలలోనే వుండడం గమనార్హం. మరోవైపు నూతన సంవత్సరం పురస్కరించుకుని డిసెంబర్ చివరి వా రంలో 500 కోట్ల రూపాయల మద్యం విక్రయాలు జరిగినట్లు అబ్కారీ శాఖ అధికారులు తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో మద్యం విక్రయాలు జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం.

సిరిసిల్ల, పంజగుట్టలో పోలీసుల ఓవర్ యాక్షన్‌పై విమర్శలు

ఇదిలావుండగా నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా సిరిసిల్ల పట్టణంతో పాటు పంజగుట్ట వద్ద పోలీసుల ఓవర్ యాక్షన్ విమర్శలకు దారితీసింది. మం త్రి కెటిఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న సిరిసిల్లలో కొందరు యువకులు అర్ధరాత్రి సమయంలో మద్యం తాగి రోడ్డుపై హంగామా చేశారు. ఇందులో ఒక యువకుడు ఒంటిపై పెట్రోల్ పోసుకున్నాడు. ఈ ఘటన పెట్రోల్ బంకు వద్ద జరగడం, ఇదే సమయంలో అక్కడ ఇంకొందరు గుమికూడగా గొడవ జరగడంతో పోలీసులు రంగంలో దిగి అందరిని లాఠీలతో కొట్టారు. అయితే తమపై పోలీసులు అకారణంగా తమపై దాడిచేశారని యువకులు ఆరోపిస్తుండగా, గొడవను వెంటనే సద్దు మణిగేలా చేసేందుకే ఇలా చేయాల్సి వచ్చిందని పోలీసులు చెబుతున్నారు. మరోవైపు పంజగుట్ట వద్ద నిర్మాత నట్టికుమార్ తనయుడు క్రాంతి తన కారు కనిపిం చక పోవడంతో 100కు ఫోన్ చేయగా అక్కడకు వెంటనే వచ్చిన పోలీసులు కారు కనిపించకుండా పోతే మాకు ఫోన్ చేస్తావా...? అంటూ దాడికి పాల్పడి, అత న్ని పోలీసు స్టేషన్‌లో కొద్దిసేపు నిర్బంధించారని సహచరులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే నట్టికుమార్ పోలీసు స్టేషన్‌కు వచ్చి తన కుమారుడిని తీసు కుని వెళ్లారు. ఈ ఘటనలో పోలీసులు తనకు క్షమాపణలు చెప్పారని ఆయన వెల్లడించారు.

చిన్నారిని హత్యాచారం చేసిన నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తాం

- నిందితుడి కోసం నాలుగు బృందాల గాలింపు
- ఫోక్సో, హత్యాచారం, ఎస్సీ, ఎస్టీల కేసు నమోదు
- సంఘటన స్థలంలో క్లూస్ టీం తనిఖీలు



↑ సంఘటన స్థలంలో విచారణ చేపడుతున్న డిఎస్పీ



← మీడియాతో మాట్లాడుతున్న డిఎస్పీ కిషన్

మహాముత్తారం (జయశంకర్ భూపాలపల్లి), ప్రభాతవార్త: చిన్నారి హత్యాచార నిందితుడు రాస కొంరయ్యను త్వరలోనే పట్టుకొని చట్ట ప్రకారం శిక్షించడం జరుగుతుందని కాటారం డిఎస్పీ బోనాల కిషన్ అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని కోనంపేటలో హత్యాచారానికి గురైన చిన్నారి ఇంటి పరిసరాలతో పాటు హత్యాచారం చేసిన స్థలాన్ని డిఎస్పీ బృందం పరిశీలించారు. అనంరతం ఆయన మహాముత్తారం పోలీస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహాముత్తారం పోలీస్‌స్టేషన్ ఫరిధిలోని కోనంపేట గ్రామానికి చెందినకురుసం భారతికి 10సంవత్సరాల క్రితం వివాహం కాగా భర్త చనిపోవడంతో తల్లి ఇల్లు అయిన కోనంపేటలోనే నివాసం ఉంటున్నారు. మంగళవారం రాత్రి భారతి తన 4ఏండ్ల చిన్నారితో కలిసి ఇంట్లో తలుపులు పెట్టుకొని 9గంటల సమయంలో పడుకున్నారని సుమారు రాత్రి 2గంటల సమయంలో తల్లి చూసే సరికి తన ప్రక్కనే ఉన్న కూతురు లేదన్నారు. వెంటనే ఆమె బయటకు వచ్చి ఆరా తీయగారాస కొంరయ్య అనేవ్యక్తి వచ్చినట్లు తెలిపారు. అయితే కొంరయ్యనే చిన్నారిని తీసుకెల్లినట్లు గుర్తించారు. తెల్లవారి చిన్నారి ఏడ్చుకుంటూ బుధవారం ఉదయం 7:30 గంటల ప్రాంతంలో ఇంటికి రావడం జరిగిందని, చిన్నారి శరీరంపై గాయాలు ఉండడంతో తల్లి చిన్నారిని అడుగగా రాత్రి కొంరయ్య తనను తీసుకెళ్లి హత్యాచారం చేసాడని బోరున విలపిస్తూ తెలిపిందని అన్నారు.వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి చిన్నారిని తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.హత్యాచారానికి గురైన చిన్నారి తల్లి భారతికి నిందితుడి స్వంత తమ్ముడు ఓదెలుతో సహజీవనంతో చిన్నారి జన్మించినట్లు తెలుపుతున్నారని ఆయన అన్నారు. కాగా నేరస్తుడి కొరకు అటవీ ప్రాంతం కావడంతో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రంగంలోకి దింపి గాలింపు చర్యలు చేపడుతున్నామని అన్నారు.అలాగే పక్కనే భూపాలపల్లి పోలీస్‌స్టేషన్‌కు సైతం సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు.సంఘటన స్థలంలో డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో గాలింపు చేయడం జరిగిందని అన్నారు. నిందితుడిపై ఫోక్సో. హత్యాచారం, ఎస్సీ,ఎస్టీలతో పాటు అక్రమంగా ఇంట్లో చొరబడినందుకు గాను నాలుగు కేసులను నమోదు చేయడం జరిగిందని, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.విలేకరుల సమావేశంలో కాటారం సిఐ బానోత్ హాతీరాం, మహాముత్తారం చల్ల రాజులు ఉన్నారు.

ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం..కార్మికులకు శాపం?

- 2016 ఆగస్టు నుంచి 2019 డిసెంబర్ వరకు 21 మంది మృత్యువాత
- డిసెంబర్ చివరి వారంలోనే 3 ప్రమాదాలు

(ప్రభాతవార్త- విశాఖపట్నం): అధికారుల అలసత్వం... కార్మికులకు శాపంగా మారింది. అభివృద్ధిలో శరవేగంగా దూసుకుపోతున్న పరవాడ నేడు మృత్యుక్రీడగా మారింది. భద్రతా ప్రమాణాలు చూడాల్సిన ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంతో అమాయక కార్మికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. దీనికి సంబంధించిన వివరాలు పరిశీలిస్తే. విశాఖపట్నం జిల్లాలో సుమారుగా మొత్తం 1600 పరిశ్రమలు ఉన్నాయి. వీటిలో మేజర్ ఇండస్ట్రీస్-150, మీడియం-250, ఇతర పరిశ్రమలు-1200 దాకా ఉన్నాయి. ఈ పరిశ్రమల్లో సుమారుగా మొత్తం 3 లక్షల మంది కార్మికులు వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. డిసెంబర్ చివరి వారంలోనే అభిజిత్ కంపెనీ (అచ్యుతాపురం)లో ఒకరు, పరవాడలోని విజయశ్రీ ఆర్గానిక్స్ (పరవాడ)లో ఒకరు, స్మైలెక్స్ ఫార్మాలో ఇద్దరు చనిపోగా, కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయి. సంబంధిత పరిశ్రమలను ఎప్పటికప్పుడు పరిశీలించి భద్రతా ప్రమాణాలు సరిగా ఉన్నాయో లేదో చూసి, కార్మికుల సంక్షేమానికి పాటుపడాల్సిన కర్మాగారాల తనిఖీశాఖ అధికారుల అలసత్వం మాత్రం ఈ ప్రమాదాలతో తేటతెల్లం అయింది. కొన్ని ప్రాథమిక అంశాలను పరిశీలిస్తే. జిల్లాలో నిత్యం కర్మాగారాలను తనిఖీ చేయాల్సిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పోస్టు గత ఆరునెలలుగా ఖాళీగా ఉంది. అభివృద్ధిలో శెరవేగంగా పరుగులు తీస్తున్న విశాఖ జిల్లాలోనే ఫ్యాక్టరీస్ఇన్‌స్పెక్టర్ పోస్టు ఆరు నెలలుగా ఖాళీ ఉందంటేనే అధికారుల అలసత్వం అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ పోస్టులో ఇన్‌ఛార్జిగా జిల్లాలోని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కెబిఎస్.ప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఇతనిపై గతంలో అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. కార్మిక శాఖ ముఖ్యకార్యదర్శి ఉదయలక్ష్మి విశాఖ పర్యనలో కొంతమంది డిసిఐఎఫ్‌పై నేరుగా ఆమెనుకలిసి ఫిర్యాదు చేశారు. ముఖ్యకార్యదర్శి వెనువెంటనే అప్పటి జాయింట్ ఛీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ (ప్రస్తుతం డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌గా ఉన్నారు) డిసిఎస్.వర్మకు విచారణ అధికారిగా నియమించారు. సంబంధిత విచారణ పూర్తిచేసినా, దానిపై తీసుకున్న చర్యలు మాత్రం ఇంత వరకు లేదన్నట్టు ఆ శాఖ అధికారులే చెప్పుకుంటున్నారు. ప్రోటోకాల్ పరంగా చూస్తే రాజధానిలో డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఉంటారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలకు కలిపి జాయింట్ ఛీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఉంటారు. ఒక్కో జిల్లాకు డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఉంటారు. అతని తరువాత ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఉంటారు. గతంలో విశాఖపట్నంకు ఒక జెసిఐఎఫ్, ఇద్దరు ఇన్‌స్పెక్టర్‌లుండేవారు. జిల్లాలో ప్రమాదాలు తరచూ చోటు చేసుకోవడం వలన 2016లోకొత్తగా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ (డిసిఐఎఫ్) కొత్త పోస్టును ఏర్పాటు చేశారు. దీనిలో నూతనంగా కెబిఎస్.ప్రసాద్‌ను నియమించారు. ఈ పోస్టు ఉద్దేశం మా త్రం ప్రమాదాలు నివారించేందుకు కాగా, ఈయన వ్యవహారశైలి పుణ్యమా అంటూ ప్రమాదాలు తగ్గాల్సింది పోయి పెరిగిపోవడం విడ్డూరం. అసలు ప్రమాదాలు చోటుచేసుకోవడానికి ఈయనకు గల అనుభవలేమి కూడా ప్రధాన కారణంగా చెబుతున్నారు. ఈయన గతంలో ఆల్విన్ కంపెనీలో పనిచేస్తూ కర్మాగారాల తనిఖీ శాఖకు ఇన్‌స్పెక్టర్ హోదాలో వచ్చారు. అప్పట్లో ఈ వ్యవహారంపై ఉమ్మడి రాష్ట్రంలో పెద్ద దుమారం లేచింది. వాస్తవానికి అయితే ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పోస్టులు మాత్రం రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేస్తుంటారు. ఈయనకు మాత్రం అప్పట్లో ఎందుకు మినహాయింపు ఇచ్చారో దేవుడికే ఎరుక.



తూతూ మంత్రంగానే తనిఖీలు?

జిల్లాలోని అన్ని పరి శ్రమలను ఏడాదికి ఒకసారి తనిఖీ చేస్తుంటారు. ఏవైనా లోటుపాట్లు ఉన్నా, కార్మికుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలు, భద్రతా ప్రమాణాలు ఉన్నా సంబంధిత యాజమాన్యానికి కర్మాగారాల తనిఖీ శాఖ అధికారులు సూచనలు,సలహాలు ఇచ్చి, క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకుంటారు. అంతేకాదు పెద్ద పరిశ్రమ లకు అయితే వార్షిక తనిఖీలతోపాటు థర్డ్ పార్టీ ఇన్‌స్పెక్షన్, ఆడిట్‌లు కూడా నిర్వహిస్తుంటారు. థర్డ్‌పార్టీ ఆయా కంపెనీలకుఆడిట్‌లు నిర్వహించి,టెస్ట్ సర్టిఫికేట్‌లు మంజూరు చేస్తుంటారు. విశాఖ జిల్లాకు సంబంధించి వార్షిక తనిఖీలు చేసే థర్డ్‌పార్టీ మాత్రం డిసిఐఎఫ్ కెబిఎస్.ప్రసాద్ కనుసన్నలోనే జరుగుతున్నట్టు సమాచారం. ఆయనకు నచ్చిన వారికే థర్డ్ పార్టీ ఇన్‌స్పెక్షన్ చేసే బాధ్యతలు అప్పగించి తూతూమంత్రంగా ఆడిట్ చేయిస్తున్నారంటూ కొన్ని పరిశ్రమల యజమానులు దుమ్మెత్తిపోయడం గమనార్హం. తూతూ మంత్రంగా చేసే తనిఖీలు వలన నేడు అమాయకపు కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోవడం అందరూ ఆలోచించాల్సిన పరిణామంగా చెప్పొచ్చు. అంతేకాదు గత ఆరు నెలలుగా ఇన్‌స్పెక్టర్ పోస్టు ఖాళీగా ఉండడం, దీనికి ఇన్‌ఛార్జిగా డిసిఐఎఫ్ఉండడంతో ఆయన చెప్పిందే వేదంగా జిల్లాల్లో కొనసాగుతోందని కొంతమంది యజమానులు గగ్గోలు పెడుతున్నారు. తనిఖీలుచేసే అధికారి, రిపోర్టుమీద సంతకాలు చేసే అధికారి ఇద్దరూ డిసిఐఎఫ్ కావడంతో ఇక ఆయన ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతుందని యజమానులు బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు.

ఎంక్వయిరీ రిపోర్టును ఉన్నతాధికారులకు నివేదించాం : డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిసిఎస్.వర్మ

విశాఖపట్నంలో పనిచేస్తున్న డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కెబిఎస్. ప్రసాద్‌పై విచారణ కమిటీ వేయడం వాస్తవమేనని డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిసిఎస్.వర్మ తెలిపారు. డిసిఐఎఫ్‌పై వస్తున్న పలు ఆరోపణలపై 'ప్రభాత వార్త' డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌ను మంగళవారం వివరణ కోరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసిఐఎఫ్ కెబిఎస్.ప్రసాద్‌పై విచారణ చేయాల్సిందిగా అప్పటి డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జి.బాలకిషోర్ (ప్రస్తుతం పదవీవిరమణ చెందారు) తనను నియమించారన్నారు. విచారణ పూర్తి చేసి నివేదికను డైరెక్టర్‌కు అందజేశామన్నారు. సంబంధిత చర్యలను మాత్రం ఉన్నతాధికారులు తీసుకోవాలి్స ఉందని చెప్పారు. త్వరలోనే ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్‌ను నియమిస్తామని ప్రస్తుత డైరెక్టర్ డిసిఎస్.వర్మ పేర్కొనడం గమనార్హం.





బుధవారం గాంధీభవన్‌లో పలువురు ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న దృశ్యం

సిఎం కెసిఆర్ రాజకీయాలను భ్రష్టు పట్టించారు

త్వరలో జైల్ భరో కార్యక్రమం: టిపిసిసి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: రాష్ట్రంలో రాజకీయాలను భ్రష్టుపట్టించింది సిఎం కెసిఆర్ అని టిపిసిసి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు వాళ్లను ఉపయోగిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలను అణచివేయాలని చూస్తున్నారని, త్వరలోనే జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఉదయం మాజీ ఎంపిపి శంకర్ నాయక్‌తో పాటు వందలాది మంది కార్యకర్తలు మాజీ మంత్రి చిన్నారెడ్డి ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్‌లో ఉండి వేరే పార్టీలోకి వెళ్లిన నేతలు మళ్లీ కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించారు. బడుగు, బలహీన వర్గాలకు, మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ కాంగ్రెస్‌పార్టీ అన్నారు. టిఆర్ఎస్ పార్టీ కుటుంబ పార్టీ అన్నారు. టిఆర్ఎస్‌ది కుటుంబపాలన, దోపిడీ పాలన అన్నారు. రాజకీయాలను భ్రష్టు పట్టించింది కెసిఆర్ అన్నారు. దిగజారుడు రాజకీయాలను చేస్తుంది టిఆర్ఎస్ పార్టీ అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సిఎంకెసిఆర్‌ను సూటిగా అడుతున్నానని, నిరుద్యోగ భృతి ఎక్కడా? రుణమాఫీఎక్కడ? రైతుబంధు పథకం ఎక్కడా అంటూ ప్రశ్నిం చారు. మున్సిపల్ ఎన్నికలలో ఈ అంశాలను తీసుకుని వెళ్లి టిఆర్ఎస్‌ను ఎండగడుతుందన్నారు. తాను మున్సిపల్ ఎన్నికల గురించి మాట్లాడితే నాపైన టిఆర్ఎస్ నేతలు పిచ్చిపిచ్చి విమర్శలు చేస్తున్నారన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ భయపడుతుందని అంటున్నారు. తాను ఆరు సార్లు గెలిచారనని, ఎన్నికలకు ఎందుకు బయపడతానని ప్రశ్నించారు. రిజర్వేషన్లు ముగిసిన తరువాత నామినేషన్లకు వారం రోజులు గడువు ఇవ్వాల కోరుతున్నామన్నారు. కెసిఆర్, మోడీలు ఇద్దరు రాజకీయాలను భ్రష్టుపట్టిస్తున్నారన్నారు. కేంద్రంలో మోడీ మత పరమైన రాజకీయాలు చేస్తున్నారన్నారు.

టిఆర్ఎస్ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదు

మాజీ ఎంపిపి శంకర్ నాయక్

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: టిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని మాజీ ఎంపిపి శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌నుంచి ఎంపిపి అయిన తరువాత అనివార్య కారణాల వల్ల అప్పట్లో టిఆర్ఎస్‌లో చేరానన్నారు. మళ్లీ సొంత గూటికి రావడం సంతోషంగా ఉందన్నారు. నేను టిఆర్ఎస్‌లో మూడు సంవత్సరాలు ఉన్నానని, ఏ ఒక్క రోజు కూడా సంతోషంగా లేనని తెలిపారు. టిఆర్ఎస్‌లో చేరితే పనులు, పదవులు ఇస్తామని చెప్పి పార్టీలోకి తీసుకుంటున్నారని, పార్టీలో చేరిన తరువాత కనీసం విలువ కూడా ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్‌లోకి వెళ్లి నాయకులందరూ మళ్లీ సొంత గూటికి రావాలన్నారు. టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరడానికి వస్తున్న కార్యకర్తలను, నాయకులను టిఆర్ఎస్ నేతలు ప్రలోభాలకు గురిచేసి అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు.

ప్రపంచీకరణతో ప్రైవేటీకరణలో విద్యారంగం

సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: ప్రపంచీకరణ, ఆర్థిక దోపిడీలో భాగంగా విద్యారంగం ప్రైవేటీకరణ పాలైందని సిపిఐ మాజీ జాతీయ ప్రధానకార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో బుధవారం ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు పట్టని ప్రభుత్వాలు విద్యారంగం మొత్తం కార్పొరేట్ సంస్థలకు స్వాధీనం చేశారన్నారు. మోదీ ప్రభుత్వం పురాణాలను చరిత్రగాను, చరిత్రను పురాణాలగాను చిత్రీకరిస్తూ వక్రీకరిస్తోందని తెలిపారు. ఆర్ఎస్ఎస్ ఆదేశాలతో తప్పుడు పాఠ్యాంశాలను, తప్పుడు పద్దతుల్లో బోధించడానికి ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకువస్తున్నారని చెప్పారు. విద్యారంగం ప్రవేటీకరణ కావడంతో పేద వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా శ్రేయస్సును ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు.

హైదరాబాద్ సిపిపై ఉత్తమ్ వాడిన భాష సరికాదు: అసదుద్దీన్ ఒవైసి

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అంజనీకుమార్‌పై పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వాడిన భాష సరికాదని ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. ఆయన ఇటువంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందన్నారు. దారుస్సలాం ఏఐఎంఐఎంకు ఓ ముఖ్యమైన వేదిక అని, ఈ భారీ మైదానంలో గతంలో ఇందిరాగాంధీ కూడా బహిరంగ సభ నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. సిఏఏపై ఆందోళనలు నిర్వహించడానికి ఉత్తమ్‌కుమార్ చాలా ఉత్సాహంగా ఉన్నారన్నారు. తాము నిజామాబాద్‌లో ఇదే విషయంపై నిర్వహించిన సభలో మాత్రం ఆయన పార్టీ పాల్గొనలేదని..మా ఆహ్వానాన్ని తిరస్కరించిందని ఒవైసీ బుధవారం ట్విట్ చేశారు. కాగా తెలంగాణ సిఎం కేసిఆర్‌కు హైదరాబాద్ సిపీ అంజనీకుమార్ తొత్తు అంటూ టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమర్‌రెడ్డి ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అంజనీకుమార్ అవినీతిపరుడని, రాష్ట్రంలో ఉన్నది కల్వకుంట్ల పోలీస్ సర్వీస్ అని ఆయనఆరోపించారు. ఇటీవల కాంగ్రెస్ ర్యాలీని పోలీసులు అడ్డుకున్న నేపథ్యంలో ఈవ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో ఆర్ఎస్ఎస్ ర్యాలీ దారుస్సలాంలో ఎంఐఎం సభకు అనుమతిచ్చారని.. తమకెందుకు అనుమతి ఇవ్వలేదని ఉత్తమ్ ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ పైవిధంగా విమర్శలు గుప్పించారు.

న్యూ ఇయర్: రూ.380 కోట్ల లిక్కర్ సేల్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి1: నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా రాష్ట్రంలో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. సాధారణ రోజుల్లో సగటున రోజుకు రూ.60కోట్లు విలువైన మద్యం విక్రయాలు జరగగా, గత రెండురోజుల్లో ఒక్కో రోజు దాదాపు రూ.200 కోట్ల విలువ చేసే మద్యం విక్రయాలు చోటు చేసుకున్నాయి. డిసెంబర్ 30,31 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం రూ.380 కోట్ల విలువ చేసే మద్యం అమ్మకం జరిగినట్లు అధికారులు వెల్లడించారు. గడిచిన రెండు రోజుల్లో 4.85 లక్షల కేసుల లిక్కర్,5.10లక్షల కేసుల బీర్లవిక్రయాలు చోటుచేసుకున్నాయి. మందుబాబులను పోలీసులు డ్రంక్ డ్రైవ్‌లో పట్టుకోగా రాష్ట్ర వ్యాప్తంగా 3,148 మంది దొరికారు.

నమ్మక ద్రోహాలు బాగుపడరు

ఎన్నికల్లో డబ్బు, మద్యంతో విజయం సాధించలేరు

రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్

మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో గరంగరం వ్యాఖ్యలు



హుజూరాబాద్,జనవరి1 ప్రభాతవార్త : నిజాయితీగా పనిచేసినోళ్లకే ప్రజలు ఓట్లు వేస్తారే తప్ప, ఎన్నికల్లో డబ్బులు,మద్యానికి ఓట్లు పడవని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం శాలపల్లి-ఇందిరానగర్ గ్రామంలోని దీనేష్ కన్వేషన్ హాల్‌లో హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల గెలుపుపై మాజీ కౌన్సిలర్లు,నాయకులకు,కార్యకర్తలతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో తమ నాయకులను గెలిపించేందుకు కార్యకర్తలు ఎంత కష్టపడతారో నాకు తెలుసని,తమ లీడర్‌ను గెలిపించుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తారని, కానీ అమ్ముడు పోనిది ఆత్మగౌరవమని ప్రజలు ధర్మం తప్పరని, అలా తప్పి ఉంటే మొన్న గెలిచేవాడిని కాదన్నారు. కొంతమంది నాయకులు గెలవక ముందు ఒక విదంగా గెలిచిన తరువాత ఇంకో విధంగా ఉంటారని, అలాంటి వారిని గుర్తు పట్టి టికెట్స్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ ఎక్కువగా ఉంటుందని,గెలుపు గుర్రాలకే సీట్లు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలు అనగానే పైసలే.. డబ్బులు ఉంటే టిక్కెట్లు ఓట్లు వస్తాయి అనుకుంటారు కానీ ప్రజల అభిమానం ఉంటేనే వస్తాయన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. ఈ సారి నేను కఠినంగా ఉంటానని, నమ్మిన వారు మోసం చేస్తే బాద అనిపిస్తుందని, తిన్నింటి వారు వాసాలు లెక్కపెట్టే వారివల్ల మనసు గాయపడిందని, అలాంటి వారికి తాత్కలికంగా మేలు కలగవచ్చుకానీ దీర్ఘకాలికంగా న్యాయమే గెలుస్తుందన్నారు. నాపక్షం ఎప్పుడు పేద పక్షమే పొరపాటున కూడా ఒక్కరి దగ్గర కూడా చేయి చాచలేదని, కోట్లు ఖర్చు పెట్టినా కానీ సంపాదించుకోలేదన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హుజూరాబాద్, జమ్మికుంటలలో తాగునీళ్ల కోసం డబ్బులు అడిగితే ఇవ్వలేదని, ఆ కసితో మంత్రి అవ్వగానే రెండు పట్టణాలకు ఒక్కో దానికి రూ.40 కోట్లు పెట్టి జీవోలిచ్చి తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. క్యాంపు రాజకీయాలు నా వల్ల కాదని, ధర్మగా కొట్టడడం తెలుసు కానీ దొంగ దెబ్బ తీయడం చేతకాదు, గెలిచినవాళ్ల విశ్వాసంగా ఉన్నప్పుడే విజయం వరిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల ఇంచార్జీ మంత్రి బస్వరాజ్ సారయ్య, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, టీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పతికా..సతికా!

రిజర్వేషన్లు తెలిస్తే పోటీకి సై

ఆశావహుల ఎదురుచూపులు

కుటుంబంలో ఎవరికైనా సరే

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో ఎన్నికల వేడి రాజుకుంది. ఇప్పటికే ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే రిజర్వేషన్ల తతంగం పూర్తయితే పురపాలికల్లో మరింతగా వేడి రాజుకోనుంది. పురపాలిక ఎన్నికలలో ఏవిధంగా అయినా తమ కుటుంబంలోని వారు గెలవాలి, వార్డుల్లో తమ సత్తాను చాటుకోడానికి ఆశావహులు ఎదురు చూస్తున్నారు. తమ ఉనికి చాటుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే రిజర్వేషన్ల పరిస్థితిని పక్కకు పెడితే తమ వంతుగా ప్రయత్నాలు ప్రారంభించారు. మహిళలకు రిజర్వేషన్‌లు కేటాయిస్తే తన భాగస్వామిని బరిలోకి దించాలని పలువురు భావిస్తే, వివాహం కాని వారు తమ తల్లిని పోటీల్లోకి దించేందుకు తహతహలాడుతున్నారు. రాష్ట్రంలో పుర ఎన్నికలు వాయిదాల మీద వాయి దాలు పడుతూ వచ్చి ఎట్టకేలకు నోటిఫికేషన్ వచ్చింది. అయితే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్ని పార్టీలకు చెందిన భావిస్తున్నారు. అయితే టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో ఒకింత పోటాపోటీగా ఉంటే, మిగిలిన పార్టీలలో తమకే వస్తుందిలే అన్న ధీమాగా నాయకులు ఉన్నారు.

ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది మొదలు ఎంపిలు, ఎమ్మెల్యేల ఇంటి వద్ద క్యూలు కట్టారు. తమకు ఈ సారి అవకాశం ఇవ్వాలని పోటీ పడుతున్నారు. తాము సంవత్సరాల తరబడి పార్టీని పట్టుకుని ఉన్నామని, ఈ సారి తమకు అవకాశం ఇస్తే పార్టీకి మరింత సేవ చేస్తామంటూ నాయకుల వెంబడి పడుతున్నారు. మరి కొందరు తమకే అవకాశం వస్తుందన్న ధీమాతో ముందుకు వెళ్తున్నారు. పురపాలక ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఊరించి ఊరించి విడుదల చేయం, రిజర్వేషన్ల తంతు విషయంలో స్పష్టత లేకపోవడంతో టిఆర్ఎస్ మినహాయించి ఇతర పార్టీలలో గందరగోళం నెలకొంది. నామినేషన్‌లకు ప్రారంభానికి ముందు రోజే రిజర్వేషన్లు రావడం, మరుసటి రోజు నామినేషన్లు వేయడం, మరోవైపు నామినేషన్లకు కూడా గడువు కూడా చాలా తక్కువగా ఉండడంతో కొంత మేర ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. గత యేడాది మే నెలలో పాలక వర్గా నికి ఉన్న గడువు ముగియడం, ఎన్నికలు ఎప్పుడొస్తాయని చూస్తున్న వారికి ఈ పరిస్థితులు మరింత ఉత్కంఠను రేపుతున్నాయి.

పురపాలక ఎన్నికలలో రిజర్వేషన్ల ప్రక్రియ తీవ్ర గందరగోళాన్ని కలిగిస్తోంది. తాము పోటీకి అర్హులమో, అనర్హులమో తెలియడంలేదు. అయితే మహిళా రిజర్వేషన్లు అయితే ఫర్వాలేదు. తమ కులానికి సంబంధించి రాకపోతే పరిస్థితి ఎలా అన్న అంశాలపై నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. మహిళా రిజర్వేషన్లు కేటాయిస్తే తల్లిని, చెల్లిని, భార్యను రంగంలోకి దించవచ్చు. తమకు కులానికి రాకపోతే పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మరో వైపు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన తెలిసిపోతుంది. మిగిలినవి తెలియడం కష్టంగా ఉంది. అయితే మహిళలకు మాత్రం 50శాతం ఉండటంతో తమ కుటుంబంలో ఎవరినైనా దించవచ్చునన్న ధీమాతో పలువురు నాయకులు ఆశిస్తున్నారు. ఏదేమైనా రిజర్వేషన్ల తంతు పూర్తయితే తప్ప రంగంలో ఎవరు వస్తారన్నది తెలియని పరిస్థితి నెలకొంది.

రిజిస్టర్డ్ పార్టీలకు కామన్ సింబల్

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: స్థానిక సంస్థలలో మొత్తం పదవులలో 10శాతం వరకు పోటీ చేసే రిజిస్టర్డ్ పార్టీలకు ప్రత్యేక అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం ప్రకటించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేసుకున్న రాజకీయ పార్టీల్లో కొన్నింటికి కామన్ సింబల్ ఇప్పటి వరకు కేటాయించలేదు. అయితే ఎన్నికల తనకున్న అధికారాల మేరకు కొంత వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎంపిటిసి, జెడ్‌పిటిసి పదవులతో పాటు మున్సిపాలిటీలకు సంబంధించిన వార్డు సభ్యుల పోటీల్లో ఈ రిజిస్టర్డ్ పార్టీలకు ప్రత్యేకంగా ఒకే గుర్తును కేటాయించేలా ఈ కొత్త నిర్ణయం ఉపయోగపడుతుంది. ఇది ఐదు సంవత్సరాల పాటు ఆయా పార్టీలకు అమలులో ఉంటుంది. అయితే ఆ పార్టీలకు కొన్నిషరతులకు లోబడి ఈ అవకాశం ఉంటుంది. మున్సిపాలిటీలు, అర్బన్‌లోకల్ బాడీల వార్డుల సభ్యుల సంఖ్య లేదా ఎంపిటిసి, జిల్లా పరిషత్ పరిషత్‌లకు జరుగుతున్న ఎన్నిక లలో ఒక్కో రిజిస్టర్డ్ పొలిటికల్ పార్టీ ఆ ఎన్నికలలో కనీసం పది శాతం పోస్టులకు తన అభ్యర్థు లను బరిలో దించాలి. ఈ మేరకు తమ అభ్యర్థుల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించాలి. ఎన్నికలసంఘం సింబల్స్‌కు సంబంధించిన నోటిఫికేషన్ ఇచ్చిన తేదీనుంచి ఐదు రోజుల లోపే ఈజాబితాను అందించాల్సి ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికలసంఘం పేరుతో రూ.10వేల డిడిని డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఈ మొత్తాన్ని తిరిగి ఇవ్వనున్నారు.

రాష్ట్ర ఎన్నికలసంఘం ప్రకటించిన ఏయే రాజకీయ పార్టీకి కేటాయించని ఫ్రీ సింబల్స్ నుంచి మాత్రమే రిజిస్టర్డ్ రాజకీయపార్టీలు ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఆ గుర్తులలో పదింటిని ఎంపిక చేసుకుని ప్రాధాన్యతక్రమంలో సమర్పించాల్సి ఉంటుంది. పదిశాతం అభ్యర్థుల జాబితాను ఎన్నికల సంఘానికి సమర్పిం చినట్లైయితే ఈ పార్టీలకు రెండు విధాలుగా సమ స్యలు వస్తాయి. ఒకటి అభ్యర్థులకు కామన్ సింబల్ లభించదు. రెండవది డిపాజిట్లు జప్తుచేస్తారు. కాగా డిసెంబరు 31నకామన్ సింబల్‌కు నోటిఫికేషన్ ఇచ్చారు. జనవరి 4వ తేదీలోగా రిజిస్టర్ రాజకీయపార్టీలు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

నుమాయిష్‌కు దేశవ్యాప్త గుర్తింపు

80వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభంలో మంత్రులు



బుధవారం నాంపల్లిలో జ్యోతిప్రజల్వన చేసి నుమాయిష్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఈటల రాజేందర్, మహమూద్ అలీ, మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు

గోషామహల్ (హైదరాబాద్), జనవరి 1ప్రభాతవార్త: మహానగరంలో ప్రతియేటా నిర్వహించే ఎగ్జిబిషన్‌కు దేశవ్యాప్తంగా గుర్తింపు ఉందని తెలంగాణ రాష్ట్ర మంత్రులు మహ ముద్‌అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లు పేర్కొన్నారు. సొసైటీ సభ్యులతో పాటు, ప్రజలందరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు మంత్రులు తెలిపారు. ప్రతియేటా మాదిరిగానే ఈ యేడుకూడా ఎగ్జిబిషన్‌సొసైటి ఆధ్వర్యంలో బుధవారం నాంపల్లిఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన 80వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతిప్రజల్వన చేసి ఎగ్జిబిషన్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతియేటా కలిసికట్టుగా అఖిలభారత ప్రదర్శన చేయడంపట్ల వారిని ప్రత్యేక అభినందించారు. ప్రభుత్వం పరంగా సహకారం ఉంటుందన్నారు. 18 విద్యాసంస్థల ద్వారా 30వేల మంది విద్యార్దులకు విద్యా భోదనలు అందించడం గర్వకారణమన్నారు. 46రోజులపాటు కొనసాగే ఎగ్జిబిషన్‌లో సుమారుగా 100కోట్ల వ్యాపారం జరుగుతుందని ఆశించారు. తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, సొసైటి అధ్యక్షులు ఈటెల రాజేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎగ్జిబిషన్ మైదానంలో ప్రతియేటా నిర్వహించే ప్రదర్శనల మూలంగా అవగాహన, వ్యవసాయ ఉత్పత్తులు, ఉపాధికల్పనకు దోహద పడుతుందన్నారు ఎగ్జిబిషన్ సొసైటి నిర్వహించే నుమాయిష్ ద్వారా ఆదాయం ద్వారా విద్య కోసం ఉపయోగించడం సంతోష దాయకమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలనలో పారిశ్రామికఅభివృద్దిని తెలంగాణలో మరింత విస్తరించనున్నట్లు చెప్పారు. ఎగ్జిబిషన్ సొసైటి ద్వారా నుమాయిస్ అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ నేడు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో ఉన్న ఉత్పత్తులనుఅమ్మకాలు చేయడం ద్వారా సొసైటికి, హైదరాబాద్ నగరానికే గర్వకారణమన్నారు. 2200 వందల స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మైదానం పూర్తిగా సిసికెమెరాల ఆధీనంలో ఉంటుందన్నారు. పోలీసులతోపాటు ప్రైవేట్ సెక్యూర్టీ, వాలంటీర్ల ద్వారా 46 రోజుల పాటు వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బంది కలుగుకుండా సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటి ఉపాధ్యక్షులు ఎస్.సురేందర్, కార్యదర్శి ప్రభాశంకర్, సంయుక్త కార్యదర్శి బి.హన్‌మంత్‌రావు, కోశాధికారి ఎన్.నయ్ కుమార్, సభ్యులు జి.వి. రంగారెడ్డి, సతీష్ నాయక్, అశ్విన్‌మార్గం, గంగాధర్‌రావు, పాపయ్య చక్రవర్తి, ప్రేమ్‌కుమార్‌రెడ్డి, చంద్రజీత్‌సింగ్, మహ్మద్ అబ్దుల్‌నహీం తదితరులు పాల్గొన్నారు. కాగా ఈసందర్బంగా అబిడ్స్ ఎసిపి బిక్షంరెడ్డి, ఇన్‌స్పెక్టర్లు మధుమోహన్‌రెడ్డి, లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. కాగా మొదటిరోజు కావడంతో ఎగ్జిబిషన్ సందర్శకులతో కిటకిటలాడింది,



మంత్రులు మహముద్‌అలీ, తలసానిశ్రీనివాస్‌యాదవ్‌లకు జ్ఞాపిక అందచేస్తున్న సొసైటి అధ్యక్షుడు, మంత్రి ఈటెల రాజేందర్ ముదిరాజ్, సొసైటి ప్రతినిధులు ప్రభాశంకర్, వినయ్‌కుమార్‌లు



నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం మంత్రి కెటిఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి పువ్వాడ అజయ్

కెటిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన పార్టీ వ్యూహంపైన రాష్ట్ర కమిటీ, సీనియర్ నాయకులతో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణభవన్‌లో బుధవారం సమావేశమైనారు. గతవారం జరిగిన సమావేశంలో చర్చించిన పలు అంశాలకు సంబంధించిన వివరాలు ఆయన అడిగి తెలుసుకున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులను నియోజకవర్గాల వారీగా క్షేత్రస్థాయిలో ఉన్న అంశాలను పరిగణలోకి తీసుకొనివివరాలు సేకరించాలని గతంలో కేటీఆర్ ఆదేశించారు. రానున్న మున్సిపల్‌ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, కార్యాచరణకు సంబంధించి పలు సలహాలను సూచనలను ఏటిఆర్ పార్టీ నాయకులకు తెలిపారు. అతి త్వరలో ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు కె. చంద్రశేఖరరావు ఎమ్మెల్యేలు, పార్టీ నాయకలతో ఒక ఉమ్మడి సమావేశాన్ని నిర్వహిస్తారని, ఆ సమావేశంలో పార్టీఅనుసరించే వ్యూహంపైన మార్గదర్శనం చేస్తారని ఈసందర్భంగా కేటీఆర్ తెలిపారు. ఈ సమావేశం సందర్భంగా పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులకు, నాయకులకు కేటీఆర్ నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. అలాగే తెలంగాణభవన్‌లో పలువురు పార్టీ నాయకులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు కేటీఆర్‌ను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది పార్టీ సాధించిన గొప్ప విజయాలను ఈ సంవత్సరంలో కేటీఆర్ నాయకత్వంలో కొనసాగుతాయని ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసిన అటవీ, దేవాదాయశాఖ అధికారులు

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని పలువురు ఉన్నతాధికారులు బుధవారం గచ్చిబౌలిలోని ఆయన నివాసంలో కలిసారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపారు. పెద్దమ్మగుడి వేదపండితులు మంత్రిని ఆశీర్వదించి ప్రసాదాలు అందజేశారు. పిసిసిఎఫ్ ఆర్.శోభ, అటవీ అభివృద్ధి సంస్థ విసి అండ్ ఎండి రఘువీర్, పిసిసిఎఫ్‌లు మునీంద్రా, అదనపు పిసిసిఎఫ్‌లు స్వర్గం శ్రీనివాస్, లోకేష్ జైస్వాల్, చంద్రశేఖరరెడ్డి, కుక్రేటి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, అదనపు కమిషనర్ శ్రీనివాస్‌రావు, రిటైర్డ్ పిసిసిఎఫ్ పి.కె.ఝూతో పాటు పలువురు అధికారులు కలిసారు.

గ్రీన్ ఛాలెంజ్‌లో మొక్కలు నాటిన పలువురు నేతలు

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రారంభించిన హరితహారాన్ని తన గ్రీన్ ఛాలెంజ్‌తో ఎంపి సంతోష్‌కుమార్ ముందుకు తీసుకుని పోతున్నారని ఎంపి మలోత్ కవి అన్నారు. బుధవారం గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా మహబుబాబాద్ ఎంపి మలోత్ కవిత తన జన్మదినం సందర్భంగా తన నివాసంలో మొక్కలు నాటి రెడ్యానాయక్, కాంతారావు, పెద్ది సుదర్శన్‌రెడ్డిలకు మొక్కలు నాటాలని గ్రీన్ ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా ఎంపి కవిత మాట్లాడుతూ ఎంపి సంతోష్‌కుమార్ ఎంతపట్టుదలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని, మనమందరం సహకారం అందించాలన్నారు. తన జన్మదినం సందర్భంగా పేదలకు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి, జెడ్‌పిటిసి, పార్టీ కార్యకర్తలు అభిమానాలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సమగ్ర జీవితంపై పుస్తకావిష్కరణ

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: ఎన్టీఆర్ సమగ్ర జీవితంపై పుస్తకం వెలువడింది. హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో రచయితలైన రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి కాటా చంద్రహాస్, మరో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి కొణిదెల లక్ష్మీనారాయణలు ఎన్టీఆర్ జీవితంపై రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ జీవితంపై ఇప్పటి వరకూ ఎన్నో రచనలు వచ్చినప్పటికీ, సమగ్రరూపంలో ఇవ్వాలనే ఆలోచనతో దీన్ని రాసినట్లు తెలిపారు. ప్రతి తెలుగువారికి ఎన్టీఆర్ జీవితంలో అసలు ఏంజరిగిందో తెలియచేసేలా, ఆయన పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించేలా ఈ పుస్తకాన్ని పాఠకులకు అందిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఎన్టీఆర్ సినీ, రాజకీయ ప్రస్థానం గూర్చి ఈ పుస్తకంలో విపులంగా చర్చించడంజరిగిందన్నారు. తెలుగురాజకీయాలను ప్రభావితంచేసిన తీరు, ఆయన మొదలుపెట్టిన సంక్షేమపథకాలు, వివిధ సంస్కరణలగూర్చి ఈపుస్తకంలో విపులీకరించినట్లు వారు వెల్లడించారు. ఎన్టీఆర్ తెలుగు భాషకు చేసిన సేవ, కేంద్రం, రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధా లను మెరుగు పరచే దిశగా ఆయన చేసిన ప్రయత్నాలు, తప్పులు, పొరపాట్ల గురించి కూడా ఇందులో వివరించే ప్రయత్నం చేయడం జరిగిందని వారు తెలిపారు.

బిజెపి ఎదుగుదలపై కెటిఆర్ మనసులోని భయాన్ని బయటపెట్టారు

బిజెపి నేత కృష్ణసాగర్‌రావు

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: టిఆర్ఎస్‌కి కాంగ్రెస్ ఒక్కటే ప్రత్యర్థి అని కేటీఆర్ అనడం ద్వారా..రాష్ట్రంలో బిజెపి ఎదుగుదలపై తన మనసులో ఉన్న భయాన్ని బయటపెట్టారని బిజెపి పేర్కొంది. గత రెండు ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలుపు కేవలం గాలివాటం, అదృష్టం కలిసి రావడం వల్లే ఆపార్టీకి సొంతంగా ఎన్నికల్లో పోరాడి గెలిచేనిర్మాణం, వ్యవస్థ లేవని బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి కృష్ణసాగర్‌రావు తెలిపారు. ఆ కుటుంబంలో ఇద్దరు తప్ప రాష్ట్రంలో ఎక్కడా ఆపార్టీ వ్యవస్థాగత-సంస్థాగత నిర్మాణం లేదన్నారు. ఎప్పుడూ ప్రాంతీయ విభజన రాజకీయాలతో భావోద్వేగాలను రెచ్చగొట్టి వాడుకోవడం, మైనార్టీలకు బుజ్జగించడం తప్ప ఎన్నికల్లో గెలవడానికి టిఆర్ఎస్ దగ్గర మరో వ్యూహం లేదన్నారు. ఒకవేళ టిఆర్ఎస్ ప్రభుత్వం, కేసిఆర్ పాలనపై కనుక వారు ఎన్నికల్లో పోరాడితే తెలంగాణలో ఆపార్టీకి ఒక్క సీటు కూడా రాదన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్‌కి ఏకైక ప్రత్యామ్నాయం తామేనని బిజెపి విశ్వసి స్తోందన్నారు. ఇప్పటికే తెలంగాణ ఓటర్లు కాంగ్రెస్‌ను లెక్కల్లోంచి తీసేశారన్నారు. ఇక వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్‌ని తిరస్కరిస్తారన్నారు.

వర్ధన్నపేటలో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: పల్లె ప్రగతి రెండో దశ కార్యక్రమాన్ని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వర్దన్నపేట మండల దమ్మన్నపేటలో ప్రారంభించనున్నారు. గురువారం నుంచి రెండో దశ పల్లె ప్రగతి కార్యక్రమం ప్రారంభం కానుంది. వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటలో ఉదయం 9గంటలకు, పాటు రాజన్న సిరిసిల్లా జిల్లా ముస్తాబాద్ మండలం మెయినికుంటలో మధ్యాహ్నాం 3గంటలకు జరిగే కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నారు.

నేటి నుంచి రెండో విడత పల్లె ప్రగతి

12వ తేదీ వరకు కొనసాగనున్న కార్యక్రమం, పారిశుద్ధ్యం, పచ్చదనం వైపు అడుగులు

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పల్లె ప్రగతి రెండో విడత కార్యక్రమం గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి అధికారులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం నుంచి ప్రారంభమైన కార్యక్రమం ఈనెల 12వ తేది వరకు కొనసాగుతుంది. మొదటి విడతలో ఏవిధంగా కార్యాచరణ నిర్దేశించుకున్నారో, అదేవిధంగా రెండో విడతలో కూడా లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. పారిశుధ్య విధులు, పచ్చదనం, విద్యుత్, ఆర్థికపరమైన విధులు, నిధుల సమీకరణపై దృష్టిసారిం చనున్నారు. అయితే పల్లె ప్రగతిని పరిశీలించేందుకు సీనియర్ అధికారుల నేతృత్వంలో 50 ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను ప్రభుత్వం ఏర్పటు చేసింది. ఈ బృందాలు గ్రామాలలో తనిఖీ చేస్తారు. లక్ష్యాలు సాధించిన గ్రామాలకు ప్రోత్సాహకాలు అందించడంతో పాటు నిర్లక్ష్యం, అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోనున్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహణ చేయనున్నారు. ప్రతి గ్రామంలో ఒక మండల స్థాయి అధికారి పర్యవేక్షణ ఉండగా, మండల స్థాయి ఎంపిఓ పర్యవేక్షకుడగి ఉండనున్నారు.

లక్ష్యాలు: రెండో విడత పల్లె ప్రగతి కార్యక్రమంలో పలు లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే చర్యలు తీసుకోవడం, పచ్చదనం పెంచే కార్యక్రమాలు చేపట్టడం, ప్రజల విస్తృత భాగసా వ్యామ్యాన్ని పెంపొందించుకోవడం, వార్షిక ప్రణాళికలను తయారు చేయడం, నియంత్రణ పద్దతిలో నిధులు వినియోగం, ప్రజా ప్రతినిధులు, అధికారుల్లో జవాబుదారితనం తదితర లక్ష్యాలను నిర్దేశించుకున్నారు.

రెండవ విడతలో పలు పనుల చేయాలని నిర్ణయించుకున్నారు. మొదటి రోజు గ్రామ సభ నిర్వహించడం, కార్యక్రమం ఉద్దేశ్యాలను గ్రామ సభలో ప్రజలకు వివరించడం, మొదటి విడత పల్లె ప్రగతి నివేదికను చదివి వినపించడం, గ్రామసభలో ఆదాయ వ్యయాలు చదివి వినిపించనున్నారు. విస్తృత ప్రజా భాగస్వామ్యాన్ని ఆహ్వానించడం, గ్రామ ప్రణాళికలో సూచనలు ఆహ్వానించడం, శ్రమదానంతో పనులు చేసేలా ప్రజలను ప్రోత్సహించడం తదితర పనులు చేపట్టనున్నారు.

పారిశుద్ధ్యం కీలకం: మొదటి విడతతో పాటు రెండవ విడతలో కూడా పారిశుధ్యానికి కీలక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. గ్రామాలోని వీధులు, రహదారులను శుభ్రంగా ఉంచడం, కూలిన ఇండ్లు, పాడుపడిన పశువుల కొట్టాల, శిథిలాలు తొలగించడం చేపట్టనున్నారు. సర్కారు తుమ్మ, జిల్లేడు లాంటి పిచ్చి మొక్కలు తొలగించనున్నారు. పాడుపడిన బావులను, నిరుపయోగంగా ఉన్న బోర్లు, లోతట్టు ప్రాంతాల్లోని నీటి గుంతలను పూడ్చివేయాలి, ప్రతి ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించుకునేలా, వాటిని ఉపయోగించుకునలా ప్రజలను ప్రోత్సహించడం, దోమల మందు పిచికారి చేయాలి. డ్రైనేజీ శుభ్రం చేయడం, మురికి కాలువల్లో ఇరుక్కుపోయినా చెత్తాచెదారం తొలగించడం, రోడ్లపై గుంతలను పూడ్చటం. పాఠశాలలుచ ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలో పారిశుధ్య నులు గ్రామపంచాయతీ చేయాలి. సంతలు, మార్కెట్ ప్రదేశాలను శుభ్రపరచడం, ప్రతి ఇంట్లో తడిచెత్త, పొడి చెత్త బుట్టలు ఉండేలా ప్రజలను ప్రోత్సహించడం, చెత్తను ఎత్తి డంపింగ్ యార్డులో వేసి, ఆ చెత్తను కంపోస్టు ఎరువుగా వినియోగించేలా బాధ్యతలు తీసుకోవడం. ఎవరైనా రహదారిపై చెత్త వేస్తే రూ.500 జరిమానా విధించడం చేయాలి. దీన్ని గ్రామపంచాయతీలు వినియోగిచుకుని ప్రజలలో చైతన్యం కలిగించి గ్రామాలను అద్దంలా తీర్చిదిద్దాలి. అదేవిధంగా శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డులను నిర్మించాలి. వీటితో పాటు పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకోనున్నారు. గ్రామాలలో అవసరమైన మొక్కలను సిద్దం చేయాలి. గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో శాశ్వత ప్రాతిపదికన నర్సరీలు నిర్వహించుకోవడం చేసుకోవాలి. నర్సరీలను పెంచేందుకు ఫారెస్టు రేంజ్ అధికారి గ్రామపంచాయతీలకు సాంకేతిక సహకారం అందించడం చేస్తారు. ఊరు బయట అడవులు, కంచెలు, గుట్టలు, ఖాళీ ప్రదేశాల్ల నాటిన పండ్ల మొక్కల పెంపక నిర్వహణ చేయడం, హరిత ప్రణాళికను అమలు చేయడం. మొక్కల పరిరక్షణపై సమీక్షించుకోవడం, విధిగా ట్రాక్టర్‌ను సమకూర్చుకోవడం,చెత్తసేకరణకు, చెట్లకు నీళ్లపోసేందుకు ట్రాక్టర్ వినియోగించుకోవడం చేయడం, వీటితో పాటు విద్యుత్ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. వేలాడుతున్న, వదులుగా ఉన్న వైర్లను విద్యుత్ స్తంబాలను సరిచేసుకోవడం, తప్పుపట్టిన వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసుకోవడం, ఎల్ఇడి లైట్లను అమర్చుకోవడం చేయాల్సి ఉంటుంది. వీధి దీపాల సమర్థ నిర్వహణ చూసుకోవడం, పగలు వీధి లైట్లు వెలగకుండా చూసుకోవడం, శీతాకాలంలో సాయంత్రం 6గంటల నుంచి ఉదయం 6.30గంటల వరకు, ఇతర సమయాల్లో 7గంటల నుంచి 5.30గంటల వరకు వెలిగేలా చూసుకునేలా చర్యలు.

ఆర్థికపరమైన విధులలో భాగంగా 2020-21 వార్షిక ప్రణాళికలను రూపొందించి గ్రామ సభ ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఈ ప్రణాళిక అనుగుణంగా బడ్జెట్‌ను రూపొందించుకోవాలి. అప్పుల చెల్లింపు, జీతాల చెల్లింపు, కరెంటు బిల్లులు చెల్లింపు తదితర వాటిని తప్పని సరిగా వ్యయంలో చేర్చాలి. ప్రతి ఇంటికి, ప్రతి ఆస్తికి సరైన విలు కట్టాలి. క్రమం తప్పకుండా ఆస్తుల విలువను మదింపు చేయాలి. పన్నులు క్రమం తప్పకుండా వసూలుచేయాలి. మొక్కలు నాటడం, శ్మశానవాటిక నిర్మాణం, డంపింగ్ యార్డుల నిర్మాణం తదితర పనులనకు నరేగా నిధులు వినియోగించుకోవాల్సి ఉంటుంది. నిధులను సమీకరణ విషయం లో రాష్ట్ర బడ్జెట్, ఫైనాన్స్ కమీషన్, నరేగా నిధులు, గ్రామపంచాయతీ సాధారణ నిధులు, శ్రమదానం, పూర్వవిద్యార్థుల సమ్మెళనం నిర్వహించడం, సిఎస్ఆర్, దాల విరాళాలు వారిపేర్లను పంచాయతీ నోటీసు బోర్డు రాయడం తదితరాలు చేయాల్సి ఉంటుంది.


బుధవారం సిఎం కెసిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ పోచారం, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తదితరులు

ప్రగతి భవన్‌లో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

సిఎం కెసిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్,మంత్రులు,అధికారులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి1: ప్రగతి భవన్‌లో కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,అధికారులు,పోలీస్ అధికారులు,కార్యాలయ సిబ్బంది సిఎం కెసిఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మొదట పోచారం శ్రీనివాస్‌రెడ్డి(అసెంబ్లీ స్పీకర్), గుత్తా సుఖేందర్‌రెడ్డి(శాసనమండలి చైర్మన్),మంత్రులు సత్యవతి రాథోడ్,సబితా ఇంద్రారెడ్డి,వి.శ్రీనివాస్‌గౌడ్,పువా ్వడ అజయ్ కుమార్, వేముల ప్రశాంత్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, సి.మల్లారెడ్డి సిఎంకు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీలు కె.కేశవరావు, నామా నాగేశ్వరరావు, గడ్డం రంజిత్‌రెడ్డి,ఎమ్మెల్యేలు బిగ్గాల గణేష్ గుప్తా,మాగంటి గోపినాథ్,గంద్ర వెంకట రమణారెడ్డి,ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి ముఖ్యమంత్రికి బోకేలు అందించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.తదనంతరం డిజిపి మహేందర్‌రెడ్డి,సిఎస్ సోమేష్ కుమార్ సిఎంకు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఐఎఎస్ అధికారులు,జెన్‌కో-ట్రాన్స్‌కో సిఎండి దేవులపల్లి ప్రభాకర్‌రావు తదితరులతో పాటు సిఎంను కలిసిన వారిలో టిఎస్పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి, వివిధ కమిషన్లు,కార్పొరేషన్ల చైర్మన్లు ఉన్నారు. ప్రభుత్వ సలహాదారులు కూడా కలిశారు. అనంతరం ప్రగతి భవన్ సిబ్బంది సైతం ముఖ్యమంత్రికి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఎం అందరికీ తిరిగి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సిఎం కెసిఆర్‌కు హైస్కూల్ మోడల్ డిక్షనరీ అందించిన జనార్దన్‌రెడ్డి

హైస్కూల్ విద్యార్థులకు ఉపయోగపడే మోడల్ డిక్షనరీ ప్రతులను విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి జనార్దన్‌రెడ్డి ముఖ్యమంత్రికి అందించారు. ఐనవోలు దేవాలయం,యాదాద్రి దేవాలయ క్యాలండర్లను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

సిఎం కెసిఆర్ పిలుపుతో కదిలిన పెన్షనర్ల దండు

కెసిఆర్ సంకల్పానికి చేయూతనిస్తాం
'ఈచ్ వన్ టీచ్ వన్'లో స్వచ్ఛందంగా పాల్గొంటాం
రాష్ట్రంలో 3.64 లక్షల మంది పెన్షనర్లు
కొత్త ఏడాదిలో పక్కా ప్రణాళికతో సాగుతాం..
రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ వినోద్‌కుమార్

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: సిఎం కేసిఆర్ ఇచ్చిన 'ఈచ్ వన్ టీచ్ వన్' పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు స్పందించి స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు ముందకు వచ్చారు. కేసిఆర్ సంకల్పానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈమేరకు బుధవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పెన్షనర్ల సంఘం నాయకులు తమ సంసిద్దను వ్యక్తం చేశారు. సిఎం కేసిఆర్ పిలుపును విజయవంతం చేసేందుకు స్వచ్ఛంధంగా అంకితభావంతో కృషి చేస్తామని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ప్రకటించింది. తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యఉడు గాజుల నరసయ్య నేతృత్వంలో ప్రధాన కార్యదర్శి నవనీతరావు, తదితర నాయకులు వినోద్‌కుమార్‌తో సమావేశమయ్యారు. స్వచ్ఛంధంగా ప్రభుత్వానికి వాలంటీర్లుగా పనిచేస్తామని వారుప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, వార్డులు, పట్టణాలు, బస్తీల్లో నివసిస్తున్న తాము వాలంటీర్‌గా పనిచేసి కేసిఆర్‌కు అండా ఉంటామని, ఈచ్ వన్ టీచ్ వన్ అనే బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని వినోద్‌కముఆర్ సమక్షంలో ప్రతినబూనారు.

రెవెన్యూ, పంచాయతీరాజ్, అర్‌అండ్‌బి, హెల్త్, రూరల్ డిపార్టుమెంట్, అటవీ శాఖ వంటి శాఖల్లో. ప్రభుత్వ రంగ సంస్థల్లో సుదీర్ఘ కాలంగా ఉద్యోగులుగా విధుల నిర్వహించి రిటైర్డ్ అయిన తర్వాత పెన్షన్ తీసుకుంటున్న వారు రాష్ట్ర వ్యాప్తంగా 3.64 లక్షల మంది ఉన్నారు. విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, పరిశుభ్రత వంటి రంగాలతో పాటు సామాజిక రుగ్మతలపై సైనికులుగా పనిచేస్తామని పెన్షనర్లు వినోద్‌కుమార్‌కు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు తీసుకుంటున్న జీతం కన్నా తాము అధికమొత్తంలో పెన్షన్ పొందుతున్న నేపథ్యంలో సామాజిక బాధ్యతగా ప్రభుత్వ కార్యక్రమాలు, సిఎం కేసిఆర్ దృఢ సంకల్పానికి పూర్తి అండదండలు అందిస్తామని పెన్షనర్ల సంఘం ప్రకటించింది. వీరు తీసుకున్న నిర్ణయాన్ని వినోద్‌కుమార్ స్వాగతించారు. అందుకు ఆయన వారిని మనస్ఫూర్తిగా అభినందింఆచరు. కొత్త సంవత్సరంలో పక్కా ప్రణాళికతో, నూతన ఒరవడితో ముందుకు సాగుతామని వినోద్‌కుమార్ పేర్కొన్నారు.

సిఎం నిర్ణయానికి టీఎస్టీయూ మద్దతు..

సిఎం కేసిఆర్ నిర్ణయానికి తెలంగాణ స్టేట్ టీచర్ల సంఘం సంపూర్ణ మద్దతును ప్రకటించింది. టిఎస్టీయూ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో వివిధ జిల్లాల బాధ్యులు బుధవారం ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ వినోద్‌కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ పిలుపుమేరకు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు మరొకరికి విద్యాబోధన చేసి 100% అక్షరాస్యత లక్ష్యాన్ని చేరుకునే విధంగా కృషి చేయాలని కోరారు. టిఎస్టీయు రాష్ట్ర సంఘం కూడ సిఎం పిలుపుమేరకు పనిచేసి బంగారు తెలంగాణ సాధన కోసం పాటుపడాలని ఆయన కోరారు.

పల్లె ప్రగతిలో నిరక్ష్యరాస్యుల వివరాలను నమోదు చేయాలి

10వ తేదీలోగా వివరాలు సేకరించాలి: జిల్లా కలెక్టర్లకు నూతన సిఎస్ సోమేశ్‌కుమార్ ఆదేశం



ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి1: మంగళవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం అవుతున్న పల్లె ప్రగతి రెండోవ విడత కార్యక్రమాల్లో 18 సంవత్సరాలు పైబడి చదవడం రాయడం తెలియని నిరక్ష్యరాస్యుల జాబితాను ఈనెల 10వ తేదీలోగా నమోదు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం బిఆర్కేఆర్ భవనం నుంచి పల్లె ప్రగతి రెండో విడతపై జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో వయోజనుల అక్షరాస్యతను పెంపొందించడం కోసం ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అక్షరా స్యత పెంపుకోసం అన్ని గ్రామ పంచాయతీలలో ఈచ్ వన్-టచ్ వన్ చేపట్టా లని నిర్ణయించారని పేర్కొన్నారు. ఈ రెండో విడత పల్లె ప్రగతి సందర్భంగా ప్రతి గ్రామ పంచాయతీలలో చదవడం రాయడం రానివారి వివరాలను సేకరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గ్రామానికి సంబంధించిన ఈ జాబితాలో 18 సంవత్సరాలు పైబడి నిరక్ష్యరాస్యుల అందరి వివరాలు ఉండాలని 10తేదీ వరకు వేచి చూడకుండా ఏ రోజుకు ఆ రోజు అప్‌డేట్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఈ నిరక్ష్య రాస్యుల వివరాలను సేకరించడానికి సంబంధిత ప్రొఫార్మాను జిల్లా కలెక్టర్లకు పంపించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు విజయవంతంచేయాలని ప్రధాన కార్యదర్శి కోరారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్,సెన్సెస్ డైరెక్టర్ ఇలంబర్తి, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోజ్,పంచాయ తీరాజ్ కమిషనర్ రఘునందన్‌రావు పాల్గొన్నారు.


హోంమంత్రి మహమూద్ అలిని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన డిజిపి మహేందర్ రెడ్డి తదితరులు

హోం మంత్రి మహమూద్ అలీని కలిసిన పోలీసు ఉన్నతాధికారులు

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు పలువురు బుధవారం నాడు హోం మంత్రి మహమూద్ అలిని కలిసి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. హోం మంత్రిని కలిసిన వారిలో డిజిపి మహేందర్ రెడ్డితో పాటు జైళ్ల శాఖ డిజి రాజీవ్ త్రివేది, రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ కృష్ణప్రసాద్‌తో పాటు నగర పోలీసు కమిషనర్ అంజనీకుమార్, రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్, సైబరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జన్నార్, నిఘా విభాగం అధిపతి నవీన్ చంద్, నగర అదనపు పోలీసు కమిషనర్లు శిఖాగోయల్ (క్రైం అండ్ సిట్), అనిల్‌కుమార్ (ట్రాఫిక్), దేవేంద్రసింగ్ చౌహాన్ (శాంతి భద్రతలు), స్పెషల్ బ్రాంచి జాయింట్ పోలీసు కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి, సైబరాబాద్ డిసిపిలు వెంకటేశ్వరరావు, ప్రకాష్ రెడ్డి, రాచకొండ జాయింట్ పోలీసు కమిషనన్ సుధీర్‌బాబు, కేంద్ర హోం శాఖలో డిప్యూటేషన్‌లో వున్న సీనియర్ ఐపిఎస్ అధికారి విజయ్‌కుమార్ తదితరులు వున్నారు. అంతకు ముందు గ్రామీణాభివృద్ది, పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కూడా హోం మంత్రి మహమూద్ అలిని కలిసి పుష్పగుచ్ఛం ఇ చ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పంజగుట్ట పోలీసు స్టేషన్ వద్ద ఆత్మహత్యకు యత్నించిన మహిళ మృతి

సహజీవనం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

హైదరాబాద్, (పంజగుట్ట) జనవరి 1, ప్రభాతవార్త: నగరంలోని పంజగుట్ట పోలీసు స్టేషన్ వద్ద మంగళవారం పట్టపగలు పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు యత్నించిన లోకేశ్వరి (37) అనే మహిళ బుధవారం మరణించింది. ఈ ఘటనకు సంబంధించి లోకేశ్వరితో సహజీవనం సాగించిన ప్రవీణ్‌కుమార్ గౌడ్ అనే వ్యక్తిపై పంజగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. చెన్నై నగరానికి చెందిన లోకేశ్వరి 2000లో శ్రీనివాస్ అనే వ్యక్తిని వివాహం చేసుకుని కొంతకాల ం ఒక పాపకు జన్మనిచ్చింది. అయితే 2015లో శ్రీనివాస్ చనిపోయాడు. లోకేశ్వరి కూతురికి ఇప్పుడు 16 ఏళ్లు. ఆమె తన అమ్మమ్మ వద్ద చెన్నైలో వుంటోంది. భర్త శ్రీనివాస్‌తో విబేధాల కారణంగా 2012 నుంచి దూరంగా వుంటోంది. 2015లో శ్రీనివాస్ చనిపోయాడు. కాగా లోకేశ్వరి 2012 లో తిరుపతిలో పరిచయం అయిన హైదరాబాద్‌వాసి ప్రవీణ్‌కుమార్ గౌడ్‌తో ప్రేమలో పడి కొంతకాలం అతనితో సహజీవనం సాగించింది. వీరిద్దరు పంజగుట్టలోని బిఎస్ మక్తాలో వుంటున్నారు. అయితే ప్రవీణ్‌కుమార్ గౌడ్ తన నగల దుకాణంలో లోకేశ్వరికి ఉద్యోగం ఇవ్వగా అక్కడ జరిగిన దొంగతనం కేసులో 2014లో ఆమెను ఇతర ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ కేసును ఇరువర్గాలు లోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్నాయి. దీని తరువాత ప్రవీణ్ కుమార్ గౌడ్ లోకేశ్వరితో దూరంగా వుండగా ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య వివాదం పెరిగింది. ఇదే సమయంలో ప్రవీణ్‌కుమార్ గౌడ్ తనవద్ద నుంచి ఏడున్నర లక్షల రూపాయలు తీసుకుని మోసం చేశాడని, సహజీవనం పేరిట తనను లోబరచుకుని పెళ్లి చేసు కోకుండా అన్యాయం చేశాడని లోకేశ్వరి ఆరోపించింది. ఇదే విషయమై ఆమె కొంత కాలంగా పోలీసుల చుట్టూ తిరుగుతోంది. చివరగా గత డిసెంబరు నెల 27వ తేదీన లోకేశ్వరి చెన్నైలో తానుంటున్న ఇంటి యజమాని అరసకన్నన్‌తో కలిసి పోలీసు స్టేషన్‌కు వచ్చి ప్రవీణ్‌కుమార్ గౌడ్‌పై ఫిర్యాదు చేసింది. దీనిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి ప్రవీణ్‌కుమార్ గౌడ్‌ను అరెస్టు చేయాలని కోరింది. పోలీసులు జిడి ఎంట్రీ చేసి ప్రవీణ్‌కుమార్ గౌడ్‌కు ఫోన్ చేసి పోలీసు స్టేషన్‌కు రావాలని కోరగా తరువాత వస్తానని అతను చెప్పాడు. కాగా లోకేశ్వరి మంగళ వారం సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో పోలీసు స్టేషన్ సమీపంలో గల బస్టాండ్ వద్ద వచ్చి తనకు న్యాయం జరగడం లేదని ఆరోపిస్తూ బాటిల్‌లో వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను తనపై పోసుకుని నిప్పటించుకుని స్టేషన్‌లోకి అరుస్తూ పరుగెత్తుకు వచ్చింది. దీంతో మంటలు వ్యాపించి లోకేశ్వరి తీవ్రంగా గాయపడగా పోలీసులు వెంటనే స్పందించి ఆమెపై నీళ్లు చల్లినా అప్పటికే 80 శాతం కాలి పోయింది. ఆమెను ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించగా బుధవారం మధ్యాహ్నం చనిపోయింది. కాగా లోకేశ్వరి మృతికి సంబంధించి ఆమెతో సహజీవనం సాగించిన ప్రవీణ్‌కుమార్ గౌడ్‌పై పంజగుట్ట పోలీసు స్టేషన్‌లో ఐపిసి 417, 420, 306 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. చనిపోయిన లోకేశ్వరి మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం ఉస్మానియా మార్చ్యురీలో భద్రపరిచారు. లోకేశ్వరి ఆత్మహత్యపై చెన్నైలోని ఆమె తల్లికి పోలీసులు సమాచారం అందించి, మృత దేహాన్ని తీసుకుపోవాలని కోరగా తనకు అంతస్తోమత లేదని ఆమె చెప్పింది.

దీనిపై పోలీసులు విచారి స్తున్నారు. ఒకవేళ లోకేశ్వరి మృతదేహాన్ని తీసు కు వెళ్లేందుకు ఆమె తల్లి హైదరాబాద్‌కు రాని పక్షంలో తామె చెన్నైకి పంపుతామని పోలీసులు చెబుతున్నారు. కాగా ఈ ఉదంతంపై పంజగుట్ట పోలీసుల వైఫల్యం వుందని వస్తున్న విమర్శలు సరికావని పశ్చిమ మండల జాయింట్ పోలీసు కమిషనన్ ఏ.ఆర్ శ్రీనివాస్ తెలిపారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు సరిగ్గానే స్పందిం చారని, దీనిపై విచారణ సాగుతున్న సమయం లోనే ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని ఆయన తెలిపారు. లోకేశ్వరి ఆత్మహత్య పై ఇప్పటికే ఆమెతో సహజీవనం చేసిన ప్రవీణ్‌కుమార్ గౌడ్‌పై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశామని, దీనిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుం టామని ఆయన పేర్కొన్నారు.

2022లో షార్ నుంచి గగన్‌యాన్

చంద్రయాన్-3 పనులు మొదలు: ఇస్రో చైర్మన్ డాక్టర్ కె శివన్

శ్రీహరికోట (తడ), జనవరి 1 ప్రభాతవార్త : చంద్రయాన్-3 ప్రాజెక్టు పనులు ప్రారంభమైనట్లు ఇస్రో చైర్మన్ డాక్టర్ కె శివన్ ప్రకటించారు. 2020 ప్రారంభం రోజున ఇస్రో ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఆయన మాట్లాడారు. శ్రీహరికోటలో చంద్రయాన్-3, గగన్‌యాన్-1 ప్రాజెక్టుల గురించి చైర్మన్ వివరించారు. 2019లో చంద్రయాన్-2 ప్రయోగం ఆఖరు క్షణంలో నిరుత్సాహపరచిన తర్వాత చంద్రయాన్-3 ప్రాజెక్టును ఇస్రో ముందుకు తీసుకొచ్చింది. చంద్రయాన్-2కి సుమారు రూ.960 కోట్లు వెచ్చించారు. అయితే చంద్రయాన్-3కి రూ.415 కోట్లు కేటాయించినట్లు ఇస్రో చైర్మన్ పేర్కొన్నారు. చంద్రయాన్-3 పనులకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు ఆయన స్పష్టం చేశారు. చంద్రయాన్-2 లాగానే ల్యాండర్, రోవర్‌లు చంద్రయాన్-3లో కూడా అమరుస్తామన్నారు. చంద్రయాన్-2ను అపజయం కింద లెక్కించకూడదని ప్రకటించిన ఇస్రో చంద్రయాన్-2ను స్ఫూర్తిగా తీసుకొని చంద్రయాన్-3ని రూపొందిస్తున్నామన్నారు. చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగే సమయంలో వేగనియంత్రణ కోల్పోవడం వల్లనే చంద్రయాన్-2 సాఫ్ట్ ల్యాండింగ్ జరగలేదని, ఈ సారి అలాకాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చైర్మన్ శివన్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 6న అర్ధరాత్రి విక్రమ్ ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువంపై క్షేమంగా దిగి ఉంటే ఒక లూనార్‌డే అంటే 14 రోజుల పాటు చంద్రునిపై పరిశోధనలు జరిగి ఉండేవని ఆయన గుర్తు చేశారు. అయితే చంద్రయాన్-2 లో అమర్చి పంపించిన ఆర్బిటర్ ఇప్పటికీ క్షేమంగా పరిశోధనలు చేస్తోందని, ఏడేళ్ల పాటు ఆర్బిటర్ సేవలు అందుబాటులో ఉంటాయని మరోసారి చెప్పారు. ఈసారి చంద్రయాన్-3 ప్రాజెక్టు పనులు ఇతర రాకెట్లు, ఉపగ్రహాల ప్రయోగాలకు ఇబ్బంది లేకుండా సమాంతరంగా నిర్వహిస్తామని, 2020లో ఇస్రో 25 మిషన్లు రోదశీలోకి పంపించనుందన్నారు.

ముగ్గురు వ్యోమగాములతో గగన్‌యాన్

శ్రీహరికోట నుంచి ముగ్గురు వ్యోమగాములతో మానవ సహిత ఉపగ్రహం గగన్‌యాన్‌ను ప్రయోగిస్తున్నట్లు ఇస్రో చైర్మన్ శివన్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. 2022లోనే ఈ ప్రయోగం ఉంటుందని ఆయన



నూతన సంవత్సరం సందర్భంగా మాట్లాడుతున్న ఇస్రో చైర్మన్ కె శివన్

చెప్పారు. ముగ్గురు వ్యోమగాములు ఏడురోజుల పాటు అంతరిక్షంలో వెళ్లి తిరిగి భూమికి వస్తారని చెప్పారు. ఇందుకు గగనయాన్‌ను ఇండియన్ క్రూడ్ ఆర్బిటర్ స్పేస్ క్రాఫ్ట్‌గా పేర్కొన్నారు. క్రూమాడ్యూల్‌ని ఆర్బిటర్ మాడ్యూల్‌గా ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ కూడా చంద్రయాన్-3 ప్రాజెక్టు గురించి, గగన్‌యాన్ గురించి ఇటీవల ప్రకటించి ఉన్నారు. గత అనుభవాలే పాఠాలుగా చంద్రయాన్-3ని తక్కువ ఖర్చుతో రూపొందిస్తున్నట్లు కేంద్రమంత్రి ప్రకటించడం, ఇస్రో చైర్మన్ సైతం బుధవారం దీన్ని స్పష్టం చేయడం విశేషం. మొత్తంమీద ఈ రెండు భారీ ప్రాజెక్టుల కారణంగా రెండేళ్ల పాటు శ్రీహరికోట శాస్త్ర సాంకేతిక విజ్ఞానవేత్తల సందడితో కళకళలాడనుంది.



భారత్ శ్రీలంక మధ్య టి20 సిరీస్

5న గువాహాతిలో షురూ

హైదరాబాద్: భారత్‌తో టీ20 సిరీస్ ఖరారయింది. 16 నెలల తర్వాత జట్టులోకి మాథ్యూస్ వచ్చాడు. ఈనెల ఐదోతేదీ నుంచి భారత్ శ్రీలంక జట్లమధ్య టీ20 సిరీస్‌ప్రారంభం అవుతోంది. ఈ సిరీస్‌కోసం ఇప్పటికే బిసిసిఐ టీమిండియా జట్టునుప్రకటించగా తాజాగా శ్రీలంకబోర్డుకూడా 16మందితో కూడిన జట్టుని ప్రకటించింది. పేసర్ లలిత్‌మలింగ టీ20 జట్టు కెప్టెన్‌గా బాద్యతలుమోస్తున్నాడు. ఆల్‌రౌండర్ ఏంజిలోమాథ్యూస్ సుమారు 16నెలల విరామం తర్వాత మళ్లీ టీ20 జట్టులోకి వచ్చాడు. ముంబయి ఇండియన్‌స తరపున ఆడుతున్న లసిత్‌మలింగాకి భారత పిచ్‌లపై మంచి అవగాహన ఉంది. వీటికితోడు మాథ్యూస్‌కూడా జట్టులోకి వచ్చాడు. కుశాల్‌పెరీరా, కుశాల్‌మెండిస్,ఇసుర ఉదాన వంటి సీనియర్లు సభ్యులుగా రావడంతో జట్టుపటిష్టంగామారింది. ఇటీవలే పాకిస్థాన్‌తో జరిగినమూడు టీ20ల సిరీస్‌ని క్లీన్ స్వీప్‌చేసింది. ఇదేజోరునిటీమిండియాపైనా కొనసాగించాలని లంకజట్టుచూస్తోంది. ఇటీవలి టీ20 సిరీస్‌లో మంచి ఫామ్‌లో ఉన్న టీమిండియా వెస్టిండీస్‌తోమూడు టీ20 సిరీస్‌లను సొంతంచేసుకుంది. విరాట్‌కోహ్లి, కెఎల్‌రాహుల్, శ్రేయాస్ అయ్యర్, రిషబ్‌పంత్‌ఫామ్‌లో ఉండటంతోమంచి కలిసొచ్చే అంశంగా ఉంది. అయితే బౌలింగ్ బలహీనత ఆ సిరీస్‌లో కనిపించింది. ప్రధాన పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా పున రాగమనంతో ఆలోటు కనబడే అవకాశంలేదు. ఇక శ్రీలంకతో జనవరి ఐదున తొలి టీ20 జరుగుతుంది. గౌహితలో ప్రారంభం అవుతుంది రెండో టీ20 ఏడవతేదీ ఇండోర్ లోను, చివరి టీ20 మార్చి పదిన పూణెలోను జరుగుతుంది. అన్ని మ్యాచ్‌లు భారతకాలమానం ప్రకారం రాత్రి ఏడుగంటల నుంచి ప్రారంభం అవుతాయి. లంకజట్టు అతిత్వరలో భారత్ వస్తోంది. మరోవైపు భారత ఆటగాల్లుకూడా జట్టుతోకలుస్తున్నారు.

భారత్‌జట్టు: విరాట్‌కోహ్లి కెప్టెన్‌గాను, శిఖర్‌ధావన్, కెఎల్‌రాహుల్, శ్రేయాస్ అయ్యర్, వికెట్‌కీపర్‌గా రిషబ్‌పంత్, మనీశ్‌పాండే, సంజుశాంసన్; శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, యుజువేంద్రచాహల్, కుల్దీప్ యాదవ్, శార్దూల్‌ఠాకూర్, నవదీప సైనీ, జస్‌రపీత్‌బుమ్రా తదితరులున్నారు.



శ్రీలంకజట్టు: లసిత్‌మలింగ కెప్టెన్‌గా కుశాల్‌పెరీరా, ధనుశ్ గుణతిలక,అవిష్కాఫెర్నాండో, భనుక రాజపక్సె, ఒసాడ ఫెర్నాండో, దసున్‌శనక, ఏంజెల్లో మాథ్యూస్, నిరోషన్ డిక్వెల్లా కుశాల్‌మెండిస్, హసనరంగ, లక్ష్యన్‌సందకన్, ధనంజయ డిసెల్వా, లాహిరుకుమార, ఇసురు ఉదానలు సభ్యులుగా ఉంటారు.

స్వర్ణం నా స్వప్నం

దేశంకోసం సాధిస్తూనే ఉంటా!



చెస్ విశ్వవిజేత కోనేరి హంపి

హైదరాబాద్: భారత చెస్ క్రీడాకారణి ఆంధ్రప్రదేశ్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి విశ్వవిజేతగా ప్రకటన తర్వాత నేరుగా విజయవాడ చేరుకున్నారు. హంపి ప్రతిష్టాత్మక ప్రపంచ మహిళల ర్యాపిడ్‌చెస్ ఛాంపియన్‌షిప్‌లో విశ్వవిజేతగా అవతరించిన అంశం తెలిసిందే. దీంతో విశ్వవిజేతగా నిలిచిన తొలిభారతీయ చెస్‌క్రీడాకారిణిగా కొత్తచరిత్ర సృష్టించింది. అయితే తాజాగా ముగిసిన ప్రపంచ బ్లిట్జ్‌చెస్ ఛాంపియన్ షిప్‌లో మాత్రం నిరాశను కలిగించింది. విజయవాడలో హంపి మీడియాతోమాట్లాడుతూ చాలా గర్వంగా ఉందని, స్వర్ణం సాధించడం నా 15 ఏళ్ల కల అని అన్నారు. ప్రత్యర్థులతో ఎత్తుకుపై ఎత్తువేసి మేధస్సుకు పనిచేపానన్నారు. ఈ విజయం వెనక తల్లితండ్రులు,భర్త ఉన్నారని వెల్లడించింది. స్వర్ణం ఇస్తునన సమయంలో జాతీయ గీతం వినగానే చాలా సంతోషం వేసిందన్నారు. పాప పుట్టడంతో రెండేళ్లవరకూ ఆటకు దూరంగా ఉన్నా. తిరిగి ఆడినగేమ్‌లోప్రపంచ ఛాంపియన్‌గా నిలివడం సంతోషంగా ఉందని ఆరేళ్లవయసునుంచే చెస్‌ప్లేయర్‌గా రాణించానని చెప్పారు. రెండేళ్లక్రబేక్‌తర్వాత చెస్ ఆడటం కొంచెం కష్టమనిపించిందని, ఈసమయంలో గెలుపు ఓటములను చూసానన్నారు.మరిన్ని టోర్నమెంట్స్ ఆడి దేశం గర్వించేవిధంగాచేస్తానని హంపిచెప్పింది. గతవారం ముగిసినప్రపంచ బ్లిట్జ్ చెస్‌ఛాంపియన్ షిప్‌లో హంపి నిర్ణీత 17 రైండ్లలో 105పాయింట్లు సాధించి 12వ స్థానంలో ఉంది. మొత్తం 17 రైండ్ల ఈ బ్లిట్జ్‌కేటగిరీలో ఆదివారం తొమ్మిదిరౌండ్లు సోమవారం ఎనిమిదిరౌండ్లుజరిగాయి. హంపి 17 రౌండ్లతర్వాత 10.5పాయింట్లతోమరోపదిమందితోకలిసి సంయుక్తంగా ఆరోస్థానంలోనిలిచింది. మెరుగైన టైబ్రేక్‌స్కోరు ఆధారంగా ర్యాంక్‌ను ప్రకటిస్తే హంపికి 12వ స్థానం లభించింది. మహిళల ర్యాపిడ్‌చెస్‌ఛాంపియన్‌షిప్‌లో మొత్తం 12రౌండ్లుగా హంపి తొమ్మిదిపాయింట్లు ఖాతాలోవేసుకుని ఛాంపియన్‌గా అవతరించింది. 12రౌండ్ల తర్వాత హంపి లీటింగ్‌జీ అతాలిక్‌ఎకతెరీనా తొమ్మిది పాయింట్లతోస ంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచారు. మెరుగైన టైబ్రేక్‌స్కోరు ఆధారంగా ర్యాంక్‌నుప్రకటించగా హంపి లీటింగ్‌జి తొలిరెండుస్థానాల్లో నిలిచారు.చివరకు ఆర్మగెడాన్‌గేమ్‌లో హంపి గెలిచింది.

టెన్నిస్ బ్యాట్‌తో మళ్లీ సానియా!

హైదరాబాద్: భారత్ టెన్నిస్‌స్టార్‌గా కొనసాగిన హైదరాబాదీ స్టార్ సానియా మీర్జా మళ్లీ బరిలోకి దిగుతోంది. ఓ పండంటి బిడ్డకు తల్లయ్యాక కూడా తనలో టెన్నిస్ ఆడే సత్తా తగ్గలేదని చెపుతోంది. ఈ సీనియర్‌డబుల్స్ ప్లేయర్ క్రమపద్దతిలో కసరత్తులుచేసింది.ఐదుగంటలపాటు ట్రెయినింగ్‌లో శ్రమించింది. జనవరికిముందు లక్ష్యాన్ని పెట్టుకున్న సానియా నాలుగునెలలు క్రమం తప్పకుండా శిక్షణతీసుకుని ఏకంగా 26 కిలోల బరువు తగ్గింది. టెన్నిస్ ఫిట్‌నెస్‌కు సరిపడే స్టార్‌గా మారింది. 2017లోఒ చైనాతో ఓపెన్ ఆడుతున్న సమయంలోమోకాలు గాయంతో ఆటకు దూరం అయింది. ఆ తర్వాత గర్భం దాల్చడంతో పూర్తిగా రాకెట్‌ను వదిలేసింది. టెన్నిస్‌కు దూరమైన బాధతో ఈ రెండేళ్లు ఆమె టివిల్లో మ్యాచ్‌లను కూడా చూడలేకోయింది. ఆరుగ్రాండ్‌స్లామ్ టైటిల్స్ సాధించిన సానియా ఒకానొక దశలో ప్రపంచ నంబర్‌వన్ డబుల్స్ క్రీడాకారిణిగా నిలిచింది. ఈనెల 11 నుంచి జరిగే డబ్ల్యు టిఎ హోబర్ట్‌ఓపెన్ టోర్నమెంట్‌లో ఆమె పాల్గొంటున్నది. మహిళల డబుల్స్‌లో నదియా కిచెనక్(ఉక్రెయిన్)తో మిక్సడ్‌లో రాజీవ్‌రామ్ (అమెరికా)తో కలిసి ఆడనున్నది.



నటాషాతో హార్దిక్ బోల్డ్‌రిలేషన్!



హైదరాబాద్: టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్‌పాండ్యా గత కొంతకాంగా సెర్బియా మోడల్ నటాషా స్టాన్‌తో సన్నిహితంగా ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరి మధ్య సాన్నిహిత్యంపై తాజాగా హార్దిక్‌పాండ్యా స్పందించాడు. కొత్త సంవత్సరం పురస్కరించుకుని తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పాండ్యా ఒక పోస్టుపెట్టాడు. అందులో నటాసాతో తాను దిగిన ఫోటోను షేర్‌చేస్తూ నాఫైర్ వర్క్‌తో కొత్త ఏడాదిప్రారంభించడం అని వ్యాఖ్యచేసాడు. నటాషా గురించి హార్ధ్‌పాండ్యాచేసినమొదటి కామెంట్ ఇదికావడం విశేషం.నిజానికి గత కొంతకాంగా వీరిద్దరూ పీకల్లోతుప్రేమలోమునిగిపోయారని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. గతంలో చాలామంది అమ్మాయిలతోహార్దిక్‌పాండ్యా సంబంధాలు కొనసాగించాడు. అయితే నటాషాతో తన సంబంధాన్ని పాండ్యా సీరియస్‌గా తీసుకున్నాడని, పెళ్లివరకూ వెళ్లే అవకాశం ఉందని ఆతని మిత్రులు చెపుతున్నారు. నటాషాను ఇంటికి తీసుకెళ్లి కుటుంబసభ్యులకు పాండ్యా పరిచయం చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ముంబైలో నివాసం ఉంటున్న నటాషా తొలుత బాలివుడ్‌లోకి ఐటమ్‌గర్ల్‌గా అడుగుపెట్టింది.ఇటీవల సారుక్ ఖాన్, అనుష్క నటించిన జీరో అనేసినిమాలో ఓ కీలకపాత్రలోనటించింది. దీనితోపాటు డాన్స రియాల్టీటివిషో నచ్‌బలియేలో కూడా నటాషా పోటీ పడింది. ఈ షో నేపథ్యంలో అప్పట్లో నటాషాకు ఓట్లువేసి గెలిపించాలని పాండ్యా అభిమానులకు విజ్ఞప్తులుచేసిన సంగతి తెలిసిందే.

దిసీజ్ ధోనీ ఫ్యామిలీ లుక్!



హైదరాబాద్: టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోని కొత్తసంవత్సరాన్ని తన భార్య సాక్షిధోనితో కలిసి స్వాగతించాడు. ఈ విషయాన్ని ఆయన భార్య సాక్షి తన ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో పంచుకుంది. ఈ ఫోటోలో దోని సాక్షి ఇద్దరూ పార్టీవేర్ డ్రెస్‌లను ధరించారు. ఈ ఫోటోని ఇన్‌స్టాగ్రామ్‌లో సాక్షి పోస్టుచేస్తూ ఈ మనిషితో 2020 అంటూ లవ్ సింబల్‌ను పోస్టుచేసింది. కొత్త సంవత్సరాన్ని ఘనంగాజరుపుకునేందుకు ధోని కుటుంబసభ్యులతోకలిసి దుబాయికి వెళ్లిన సంగతి తెలిసిందే. దోని వెంట పాండ్యాకూడా ఉన్నాడు. ఈ ఉత్తమ వికెట్‌కీపర్‌గాదోని నిలిచిన సంగతి తెలిసిందే. ప్రస్తుత క్రికెట్‌లోకీపర్ ఎవరంటే ధోనినే చెపుతారు. తనను మించిన కీపర్‌లేడనేంతగాప్రభావంచూపాడు. ధోని 2009-2019లో భారత్ తరపున 196 వన్‌డేలు ఆడాడు. 242 మంది బ్యాట్స్‌మెన్‌ను పెవిలియన్‌కుచేర్చాడు. ఇందులో 170 క్యాచ్‌లు, 72 స్టంపింగ్‌లున్నాయి. ఇకమొత్తం కెరీర్‌లో 350 వన్‌డేల్లో 32 క్యాచ్‌లు 123 స్టంపింగ్‌లుచేసాడు. ధోనీ పునరాగమనం ఐపిఎల్‌పై ఆధారపడింది. టీ20 ప్రపంచకప్‌కు ధోనీ సేవలు అవసరమని జట్టుభావిస్తే అతడు టీమిండియాలో తప్పక ఉంటాడని భారతమాజీ కెప్టెన్ దిగ్గజం అనిల్‌కుంబ్లే అన్నాడు. ప్రపంచకప్ ఉన్ననేపథ్యంలో ఆల్‌రౌండర్ల కంటే వికెట్లుతీసే సత్తా ఉన్న బౌలర్లపై టీమిండియా దృష్టిపెట్టాలనిసూచించాడు. కుంబే మాట్లాడుతూ ఊపిఎల్‌లో ధోనీ ఎలా ఆడతాడోచూడాలి.మహీ పునరాగమనం ఐపిఎల్‌పై ఆధారపడి ఉందని టీ20 ప్రపంచకప్‌కు సమయం దగ్గరపడుతోందని కాబట్టి మహీ సేవలు అవసరమని జట్టుభావిస్తే టీమిండియాలో తప్పక ఉంటాడన్నారు. అయితే దీనికోసం మనం వేచి చూడాలన్నాడు. ప్రపంచ కప్ 2019 ముగిసినప్పటినుంచి ధోనీ విశ్రాంతితీసుకుంటున్న విషయం తెలిసిందే. న్యూజిలాండ్‌తో జరిగిన సెమిఫైనల్‌లో ధోనీ చివరిసారిగా ఆడాడు.

నాలో ఇంకా టెన్నిస్‌సత్తా ఉంది

మారియా షరపోవా

హైదరాబాద్: ప్రపంచమాజీ నంబర్‌వన్ మరియా షరపోవా తనలో ఇంకా టెన్నిస్ సత్తా ఉందని వెల్లడించింది. ఈనెల 6వ తేదీనుంచి బ్రిస్బేన్‌లో రిగే ఈ టోర్నీలో మాజీ విజేత అయిన షరపోవాకు వైల్డ్‌కార్ట్ ఎంట్రీ ఇచ్చారు. రష్యాస్టార్ 2015లో ఇక్కడే టైటిల్‌గెలిచింది. తిరిగి ఈ టోర్నీలో పాల్గొంటానని చెప్పిన 32 ఏళ్ల షరపోవా కెరీర్ తొలినాళ్లలో 30 దాటాకా కూడా ఆడతానని ఎప్పుడూ అనుకోలేదని వెల్లడించింది. నారాకెట్‌తో దూసుకెళ్లేసత్తా తనకుందని, ఇక్కడ ఎవరికైనా నేను బెస్ట్ రైవల్‌నేనని వెల్లడించింది. గత సీజన్‌క్లిష్టంగా గడిచిన తనకు ఇది కొత్త ఆరంభం అని వెల్లడించింది. ఆగస్టులో జరిగిన యుఎస్ ఓపెన్‌లో సెరెనాతో తొలిరౌండ్‌లోఓడిపోయాక షరపోవా మళ్లీబరిలోకి దిగలేదు. దీనితో డబ్ల్యు టిఎ ర్యాంకుల్లో ఆమె 133వ ర్యాంకుకు పడిపోయింద.ఇబ్రిస్బేన్ ఈవెంట్‌లో ఆమెతోపాటు నయోమి ఒసాకా, యాష్లే బార్టీ, ప్లిస్కోవా, ఎలీనా స్వితొలినా, క్విటోవా కికిబెర్టెన్స్ ఇతర టెన్నిస్ స్టార్‌లు కూడా పాల్గొంటుండటం విశేషం.



నాలుగురోజుల టెస్ట్‌మ్యాచ్‌లకు నేను వ్యతిరేకం

ఆసీస్ లియోన్‌నాథన్



హైదరాబాద్: టెస్ట్‌క్రికెట్‌కు ఆదరణపెంచేందుకు దేశవాళీ తరహాలోనే టెస్ట్‌మ్యాచ్‌లను నాలుగురోజులకు పరిమితంచేసే ఆలోచనలో ఐసిసి ఉందన్న వార్తలపై ఆస్ట్రేలియా ఆఫ్‌స్పిన్నర్ నాథన్ లియోన్ స్పందిస్తూ అలాంటివాటికి తాను వ్యతిరేకంఅన్నాడు. ప్రపంచంలోని అన్ని పెద్ద మ్యాచ్‌లను, కొన్ని బెస్ట్ మ్యాచ్‌లను చూస్తే అవి చివరిరోజువరకూ ఆడారని నాథన్ లియోన్ వెల్లడించాడు. క్రికెట్ ఆస్ట్రేలియా వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోమాట్లాడుతూ 2014లో అడిలైడ్‌వేదికగా ఇండియాతోజరిగిన టెస్ట్‌నే చూడండి ఐదోరోజు చివరి అరగంటవరకూ జరిగింది. ఇక అదే ఏడాదికేప్‌టౌన్ వేదికగా జరిగిన టెస్ట్‌లో మరోరెండు ఓవర్లు మిగిలి ఉన్న సమయంలో సఫారీ బ్యాట్స్‌మాన్ మోర్న్‌మార్కెల్‌ను రేయాన్ హ్యారిస్ బౌల్డ్ చేసాడు. ఇదికూడా ఐదోరోజు చివరి పదినిమిషాలవరకూ జరిగిందని గుర్తుచేసాడు. అయితే నాలుగురోజుల టెస్ట్‌మ్యాచ్‌లకు తాను ఎంతమాత్రం ఫ్యాన్ కాదన్నాడు. ఐదోరోజు ఎంతోకీలకమని ఇక్కడ చివరిరోజు మీరు ఎక్కువ డ్రాలుచేస్తారని విశ్వసిస్తున్నట్లు వెల్లడించాడు. వాతావరణం వీటిలో ఒకటని, గతంతో చూస్తే ఈరోజుల్లో వికెట్లు చాలా ఫ్లాట్‌గా ఉంటాయని ఫలితంగాజట్లు ఎక్కువసమయం బ్యాటింగ్‌చేయడానికి అనుకూలమని లియోన్‌చెప్పాడు. మరోవైపు ఒత్తిడిని పెంచుతుందని, పిచ్‌క్షీణించిస్పిన్నర్లకు అనుకూలంగా మారేందుకుగాను ఐదోరోజు అవసరమవుతుందంటారని ఇందుకు తాను పూర్తిగా వ్యతిరేకమన్నాడు. ఐసిసికూడా పరిగణనలోనికి తీసుకోలేదని భావిస్తున్నట్లు లియోన్ వెల్లడించాడు. ఐదోరోజుల టెస్టు అనేది ఒసవాల్. వివిధ మార్గాల్లో సవాళ్లు ఉంటాయి. శారీరకంగా, మానసికంగా అని నాథన్‌లియోన్ పేర్కొన్నాడు. సాంప్రదాయ క్రికెట్‌పై అంతర్జాతీయక్రికెట్‌కౌన్సిల్‌సంచలన నిర్ణయం తీసుకునేందుకు కసరత్తులుచేస్తోంది. టెస్టులను నాలుగురోజులకు పరిమితంచేసే ఆలోచనలో ఉంది. 2023-2031 షెడ్యూలునుంచి ఈ మార్పులు ఉంటాయని చెపుతున్నారు. దీనితో బిజీగా ఉండే అంతర్జాతీయ క్రికెట్‌షెడ్యూలులో ఆయా బోర్డులకు విరామం లభిస్తుందని అంచనా. ఇక ప్రపంచ స్థాయి ఈవెంట్స్‌నిర్వహణకు వీలువుతుందని ఐసిసి ఆలోచనగా ఉంది. 2023లో ముగుసుతన్న ప్రస్తుత పర్యటనలప్రణాళిక తర్వాత నాలుగురోజులమ్యాచ్‌లు అమలులోకి వస్తాయి. కాగా అంతర్జాతీయ క్రికెట్‌లో నాలుగురోజులటెస్టులు కొత్తేమీ కాదు. ఇప్పటికే ఇలాంటి మ్యాచ్‌లు ఇంగ్లాండ్‌ఐర్లాండ్ దక్షిణాఫ్రికా, జింబాబ్వేలమధ్యజరిగాయి.

బిగ్‌బాష్‌లీగ్‌లో రషీద్‌ఖాన్ హాల్‌చల్!



హైదరాబాద్: ఆస్ట్రేలియాలోజరుగుతున్న బిగ్‌బాష్ లీగ్(బిబిఎల్)లో బ్యాట్స్‌మెన్‌చెలరేగి ఆడుతున్నారు. లీగ్‌లో ఇప్పటికే ఆస్ట్రేలియా ఆటగాడు క్లెన్‌మాక్స్‌వెల్ విధ్వంసం సృష్టిస్తే ఇంగ్లండ్‌స్టార్‌బౌలర్‌క్రిస్‌జోర్డాన్ ఓ స్టన్నింగ్‌క్యాచ్‌తో హాట్‌టాపిక్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియా హార్డ్ హిట్టర్ క్రిస్‌లిన్ తనప్రతాపంచూపించాడు. తాజాగా ఆఫ్గనిస్థాన్ కెప్టెన్ రషీద్‌ఖాన్ బ్యాటింగ్‌లో మెరుపులు మెరిపించాడు. లీగ్‌లోభాగంగా ఆడిలైట్ స్ట్రైకర్స్ సిడ్నీ థండర్స్‌జట్లమధ్య మంగళవారం మ్యాచ్ జరిగింది. ఆడిలైడ్‌స్ట్రైకర్స్ జట్టుకి రషీద్‌ఖాన్ ఆడుతున్నాడు. మొదటగా బ్యాటింగ్‌చేసిన థండర్స్ 168 పరుగులుచేసి స్ట్రైకర్స్‌ముందు 169 పరుగులు లక్ష్యాన్ని ఉంచింది. లక్ష్యఛేదనలో స్ట్రైకర్స్ జట్టు విజయానికి చివరి 21 బంతుల్లో 46 పరుగులు అవసరం. ఈ దశలోక్రీజులోకి వచ్చిన రషీద్‌ఖాన్ సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. రషీద్ వీరవిహారంచేస్తూ కేవలం 18 బంతుల్లోనే 40 పరుగులు చేసాడు. వీటిలో నాలుగుఫోర్లు, మూడు సిక్స్‌లున్నాయి. ఫాస్ట్‌బౌలర్లు గ్రీన్,మోరీస్ బౌలింగ్‌లో స్వీప్ హుక్‌షాట్స్‌తో అలరించాడు. రషీద్ ఊపు చూస్తే మ్యాచ్‌ని సునాయాసంగా గెలిపించేలా కనిపించాడు. కానీ స్ట్రైకర్స్ విజయానికి చివరి రెండు బంతుల్లో ఐదుపరుగులుచేయాల్సిన దశలో రషీద్ అనూహ్యంగా రనౌట్ అయ్యాడు. రెండోపరుగుకోసం ప్రయత్నిస్తూ పెవిలియన్‌చేరాడు. చివరి బంతికి ఆగర్‌కూడారన్‌ఔట్ అయ్యాడు. దీనితోస్ట్రైకర్స్ ఓడిపోయింది. కేవలం మూడుపరుగుల తేడాతోనే స్ట్రైకర్స్‌ఓటమి పాలవడంతో రషీద్ నిరాశచెందాడు. అయితే రషీద్ విధ్వంసక ఇన్నింగ్స్ మాత్రం అభిమానుల్ని విపరీతంగా ఆకట్టుకుంది. ఈ సంచలన ఇన్నింగ్స్‌కు సంబంధించిన వీడియోను స్ట్రైకర్స్ తన అధికారిక ట్విట్టర్‌ఖాతాలోపోస్టు చేసింది.ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట్లో వైరల్ అయింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.